అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 15-10-2023 — సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 285 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00



అజేయం..అజరామరం!

- పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం
- రోహిత్, అయ్యర్ అర్ధ సెంచరీలు
- పాక్‌ను కుమ్మేసిన పేసర్లు, స్పిన్నర్లు
- ఐసీసీ 2023 ప్రపంచకప్

నవతెలంగాణ-అహ్మదాబాద్

ఐసీసీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా అజేయ రికార్డు పదిలం. వరల్డ్‌కప్‌లో భారత్, పాకిస్థాన్‌లు ఎనిమిదోసారి తలపడగా.. ఎనిమిదోసారీ టీమ్ ఇండియానే విజయం వరించింది. శనివారం అహ్మదాబాద్‌లో జరిగిన మహా పోరులో పొరుగు దేశం పాకిస్థాన్‌పై భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత పాకిస్థాన్ 191 పరుగులకు కుప్పకూలగా.. బుమ్రా, సిరాజ్, హార్దిక్, కుల్దీప్, జడేజాలు రెండేసి వికెట్లతో మెరిశారు. ఛేదనలో కెప్టెన్ రోహిత్ శర్మ (86, 63 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) పాకిస్థాన్‌పై భీకర ఫామ్ కొనసాగించగా.. శ్రేయస్ అయ్యర్ (53 నాటౌట్, 62 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. రోహిత్, అయ్యర్ మెరుపులతో 30.3 ఓవర్లలోనే లాంఛనం ముగించిన టీమ్ ఇండియా.. 2023 ప్రపంచకప్ గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయం నమోదు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకుంది.జస్‌ప్రీత్ బుమ్రా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

వివరాలు ఆటలులో..



ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు...

నేడు కాంగ్రెస్ తొలి జాబితా..

ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణంగా ఎంపిక : కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్

- రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లా కేసీఆర్ కుటుంబం
- విద్యార్థుల ఆత్మహత్యలు...ప్రభుత్వ హత్యలే : పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి




న్యూఢిల్లీ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 58 మందితో కూడిన అభ్యర్థుల మొదటి జాబితా ఆదివారం విడుదల చేయనున్నట్టు టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్ వెల్లడించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఇతర రాష్ట్రాలతో కలిపి తెలంగాణ మొదటి జాబితాను విడుదలచేస్తున్నట్టు చెప్పారు. మరో రెండు రోజుల్లో మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ నివాసంలో రాష్ట్ర నేతలు శనివారం భేటీ అయ్యారు. స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్ మురళీధరన్, రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, తెలంగాణలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటన, ప్రచార ఏర్పాట్లు ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ గెలుపు గుర్రాలు, పార్టీ విధేయతను ప్రధానంగా పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపికచేసినట్టు తెలిపారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కు అనుగుణంగా అన్ని మతాలు, కులాల వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. వామపక్ష పార్టీలతో పొత్తు చివరి దశలో ఉందనీ, దీనిపై కూడా ఆదివారం మరింత స్పష్టత వస్తుందని వెల్లడించారు.

వామపక్షాలతో పొత్తుపై మీడియాకు వెల్లడిస్తాం : రేవంత్

వామపక్ష పార్టీలతో పొత్తులపై పార్టీలో కొంత స్పష్టత వచ్చిందని రేవంత్ అన్నారు. ఆ నిర్ణయాలను సీపీఎం, సీపీఐ నేతలతో పంచుకున్నాక మీడియాకు వెల్లడిస్తామన్నారు. రాహుల్, ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన వివరాలను ఆదివారం మధ్యాహ్నం వెల్లడించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్స్ పరీక్షలు నిర్వహించలేకపోయారనీ, 12వ తరగతి పేపర్లను దిద్దలేకపోయారని విమర్శించారు. ఆనాడు గ్లోబరిన్ సంస్థ కారణంగా 30 మంది ఇంటర్ విద్యార్థులు బలితీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల రద్దు, ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, పరీక్షలు వాయిదా వేయడం తదితర కారణాలతో అభ్యర్థులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నారని ...13లో

ఆత్మహత్యలొద్దు

హక్కులు పోరాడి సాధించుకోవాల్సిందే



- నిరుద్యోగ సమస్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం
- మోడీ మౌనం...కేసీఆర్ కొర్రీలతో యువతరంలో నిరాశ
- విద్యార్థులు, ఉద్యోగార్థులపై పెరుగుతున్న ఒత్తిళ్లు
- ప్రవళిక ఆత్మహత్య హెచ్చరికే!

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ అశోక్‌నగర్‌లో హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య యువతరంలోని నైరాశ్యాన్నీ, జీవితంపై భయాన్ని చెప్పకనే చెప్తున్నది. తాము పడిన కష్టాలు తమ పిల్లలు పడొద్దనీ, వారి భవిష్యత్ తమకంటే మెరుగ్గా ఉండాలనే కాంక్షతో అప్పులు చేసి, సిటీల్లో పిల్లలకు శిక్షణ ఇప్పిస్తున్న తల్లిదండ్రుల కడుపుకోతలు చూస్తుంటే హృదయం ద్రవించకమానదు. ఈ ఏడాదిలో రాజస్థాన్‌లోని కోటాలో పోటీ పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే కారకులు ఎవరు? రాష్ట్రంలో గ్లోబరీనా తప్పిదంతో ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే బాధ్యత తీసుకున్నది ఎవరు? ఈ పరిస్థితులకు కారణాలు ఏంటనే దానిపై కదా చర్చ జరగాల్సింది. ఆ పాలకుల్ని కదా నిలదీయాల్సింది. యువతరం మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని కోల్పోతే ఓ తరం వెనుకబాటుకు గురవుతుంది. దీన్ని సరిదిద్దాల్సిందే. ఆత్మహత్యలు పరిష్కారం కాదనీ, పోరాడి ఉద్యోగాలు సాధించుకుందామని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు నిరుద్యోగులకు పిలుపునిస్తున్నాయి. ప్రవళికది ఆత్మహత్య కాదనీ, అది ప్రభుత్వ హత్యేనని స్పష్టం చేస్తున్నాయి.

నిరుద్యోగులకు శాపం... మోడీ మౌనం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తూనే ఉన్నది. అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. పదేండ్లు అధికారం చలాయించినా, ఉద్యోగాల భర్తీ ఊసే లేదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖల్లో కలిపి 9.64 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని స్వయంగా కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రకటించింది. మొత్తం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 39.77 లక్షలు కాగా, వాటిలో ఏటా వందల సంఖ్యలో రిటైర్‌మెంటు అవుతున్నవారు ఉన్నారు. ఆ స్థానాల్ని భర్తీ చేయట్లేదు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 8,82,191 ఉద్యోగాలను భర్తీ చేసింది. అంటే ఏడాదికి లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. ఇంకా 9.64 లక్షల ఉద్యోగాలు అలాగే ఖాళీగా ఉన్నాయి. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదిక 2021లో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ...13లో

ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే : ఎస్ఎఫ్ఐ

ప్రవళికది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు విమర్శించారు. నిరుద్యోగులపై హైదరాబాద్‌లో పోలీసులు లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ఆమె కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని కోరారు. నిరుద్యోగులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు.

సర్వేలు..రిపోర్టులతో గుబులు..

స్కెచ్‌ల మీద స్కెచ్‌లు...

నేడు బీ-ఫామ్‌లను అందజేయనున్న గులాబీ బాస్

- పార్టీ పరంగా, పథకాల పరంగా ఉరుకులు పరుగులు
- సారు వ్యూహం మేరకే 'పొన్నాల' సీన్
- మాజీ మంత్రి ఇంటికెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- మేనిఫెస్టోలో మరిన్ని తాయిలాలు
- రైతుబంధు, పింఛన్ల పెంపు
- అన్నదాతలకూ పెన్షన్, కౌలు రైతులకు ఆర్థిక సాయం
- నేడు అభ్యర్థులతో సీఎం కేసీఆర్ భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ పరంగా చేసిన సర్వేలు.. పార్టీ పరంగా ఉన్న అంచనాలు.. నిఘా వర్గాలు అందించిన నివేదికలు... వెరసి అధికార బీఆర్ఎస్‌లో గుబులు రేగుతోంది. పథకాలు, కార్యక్రమాల మీద ప్రజల్లో సానుకూలతే ఉన్నా, కర్నాటక ఎన్నికల ప్రభావానికి తోడు.. స్థానికంగా ఎమ్మెల్యేల మీదున్న వ్యతిరేకత ఎక్కడ తమ పుట్టి ముంచుతుందోనన్న ఆందోళన ఆ పార్టీ 'అధినాయకత్వాన్ని' ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీంతో ఇటు ప్రభుత్వ పరంగా, అటు పార్టీగా పరంగా ఆఘమేఘాల మీద పలు నిర్ణయాలు తీసుకోవటం, వాటిని తక్షణమే అమలు చేయటం మీద సీఎం కేసీఆర్ నూటికి రెండొందల శాతం దృష్టి కేంద్రీకరించారు. ఇందుకోసం ఆయన స్కెచ్‌ల మీద స్కెచ్ లేస్తూ.. వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఆయన వేసిన స్కెచ్ ఆధారంగానే కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ...13లో




పొన్నాలతో భేటి అయిన మంత్రి కేటీఆర్

4 రోజుల్లో 11 కేసులు

మధ్యప్రదేశ్‌లో పాత్రికేయునిపై మంత్రి అనుచరుల వేధింపులు



భోపాల్ : దేశవ్యాప్తంగా స్వతంత్ర మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులపై అక్రమ కేసులు, దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ ధోరణి బాగా కన్పిస్తోంది. మధ్యప్రదేశ్‌లో 'దైనిక్ ఖులాసా' అనే పోర్టల్‌లో క్రైమ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న జలామ్ సింగ్‌పై గత నెలలో 7-10 తేదీల మధ్య కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే పోలీసులు పదకొండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గ్వాలియర్ డివిజన్‌లోని గునా, శివపురి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఈ కేసులు నమోదు చేశారు. ఇంతకీ సింగ్ చేసిన నేరమేమిటంటే ఆయన గత నెల 7వ తేదీన ఎవరి పేరునూ ప్రస్తావించకుండా ఓ వీడియోను, మెసేజ్‌ని పోస్ట్ చేశారు. తరచూ పార్టీలు ...13లో



ఉపాధికి మంగళం..

"ఎన్ఆర్ఈజీఏ"ను నీరుగారుస్తున్న కేంద్రం

- తెలంగాణపై మరింత వివక్ష
- జాబ్‌కార్డుల జారీలో 8 శాతం తగ్గుదల
- ఏడాదిలో ఏడు లక్షల మంది కార్మికులు దూరం
- 17.3 లక్షల మంది కార్మికుల తొలగింపు
- 17.9 శాతం మేర తగ్గిన పనిదినాలు
- 2021-22తో పోలిస్తే 29.3 శాతం తగ్గుదల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నీరుగారుస్తున్నది. బడుగు, బలహీన వర్గాలకు ఇతోధికంగా దోహదపడుతున్న ఆ చట్టం నిర్వీర్యానికి కంకణం కట్టుకుని ముందుకు సాగుతున్నది. తెలంగాణ విషయంలో మరింత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. రెండేండ్లలో 30 శాతం మేర పనిదినాలు తగ్గడమే దానికి సాక్షీభూతంగా నిలుస్తున్నది. పొమ్మనకుండా పొగపెడుతూ కార్మికులను పనులకు దూరం చేస్తున్నది. ఏ సామాజిక తరగతుల్లో ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చాలని చట్టం తీసుకొచ్చారో ఆ లక్ష్యంగా క్రమంగా నీరుగారిపోతున్నది. కేంద్రం తీరు వల్ల ఎక్కువగా నష్టపోతున్నది ఎస్సీ, ఎస్టీ సామాజిక తరగతుల వారే కావడం ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వ గణాంకాలు, క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా లిబ్‌టెక్ ఇండియా సంస్థ రూపొందించిన రిపోర్టు చట్టం నిర్వీర్యం అవుతున్న తీరును ఎత్తిచూపింది.

తెలంగాణలో ఉపాధి హామీ చట్టం 32 జిల్లాల్లోని 540 మండలాల్లో అమలవుతున్నది. ఒక్కో కుటుంబానికి రాష్ట్రంలో సగటున 37.56 రోజుల పనిదినాలే దక్కుతున్నాయి. ఇది జాతీయ స్థాయి సగటు కంటే తక్కువ. జాతీయ స్థాయిలో సగటున 38.43 రోజుల పనిదొరుకుతున్నది. వంద రోజుల పని పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య దేశ వ్యాప్తంగా 6.79 లక్షల కుటుంబాలు కాగా, తెలంగాణలో ఆ సంఖ్య కేవలం 0.14 లక్షలు మాత్రమే ఉంది. జాతీయస్థాయిలో ఒక వ్యక్తికి సగటు వేతనం రోజుకు రూ.237.65 దక్కుతుండగా ...13లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,440	▲	1530
22 క్యారెట్లు	55,400	▲	1400
కిలో వెండి	77,000	▲	---



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 119
రిటైల్ (లైవ్)	రూ. 141
స్కిన్‌తో	రూ. 204
స్కిన్‌లెస్	రూ. 233

బిజినెస్

ఆరేళ్లలో రూ.16 వేల కోట్ల పెట్టుబడులు

- కంట్రోల్‌ఎస్ వెల్లడి

హైదరాబాద్ : టెక్నాలజీ సంస్థ కంట్రోల్‌ఎస్ భారీ విస్తరణ ప్రణాళికలు చేపట్టినట్లు పేర్కొంది. ఇందుకోసం వచ్చే ఆరేళ్లలో 2 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.16వేల కోట్ల) పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొంది. 2030 కల్లా తమ హైపర్‌స్కేల్ డాటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించింది. అదే విధంగా ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసుకోవడానికి, కార్బన్ న్యూట్రల్‌గా అవతరించడానికి ఈ పెట్టుబడులను వినియోగించుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో కంట్రోల్‌ఎస్‌కు 234 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 12 డాటా సెంటర్లున్నాయి. వచ్చే ఆరేళ్లలో 1000కిపైగా ఉద్యోగులను తీసుకోనున్నట్లు పేర్కొంది.

మ్యాక్స్ 'అన్‌బిలవబుల్' క్యాంపెయిన్

ముంబయి : ప్రముఖ ఫ్యాషన్ రిటైల్ బ్రాండ్ మ్యాక్స్ ప్రస్తుత పండుగ సీజన్ కోసం "అన్‌బిలీవబుల్" పేరుతో నూతన ప్రచారాన్ని ప్రారంభించినట్లు పేర్కొంది. గరిష్ట శైలీ, కనిష్ట ధరలతో వినియోగదారులను ఆకర్షిస్తున్నట్లు మ్యాక్స్ ఫ్యాషన్ ఇండియా ప్రతినిధి పల్లవి పాండే పేర్కొన్నారు.

బ్రిటన్‌తో తుది దశలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- వాణిజ్య శాఖ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ : బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశలో ఉన్నాయని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ వెల్లడించారు. ప్రస్తుతం 13వ రౌండ్ చర్చలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమైన 26 చాప్టర్లకు సంబంధించి ఇరు దేశాల మధ్య చర్చలు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా మిగిలిన అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య 20 బిలియన్ డాలర్ల పైగా ఉంది.

డిజైన్ డెమోక్రసీ ప్రదర్శన ప్రారంభం



హైదరాబాద్ : తొలి డిజైనింగ్ ప్లాట్‌ఫాం అయిన డిజైన్ డెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం డిజైనర్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. నగరంలోని ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో అక్టోబర్ 13 నుండి 15వ తేది వరకు జరగనున్న ఈ ప్రదర్శనను శుక్రవారం ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ లాంచనంగా ప్రారంభించారు. ఇక్కడ ఇంటీరియర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్లు, డిజైనర్లు, ఆర్కిటెక్ట్‌లు, ప్రాపర్టీ ఓనర్‌లతో కనెక్ట్ అయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బిగ్ సి దసరా ఆఫర్లు

నవతెలంగాణ - హైదరాబాద్



తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా స్టోర్లతో రిటైల్ మొబైల్ విక్రయాల్లో దూసుకుపోతున్న బిగ్ సి దసరా సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ సిఎండి యం.బాలు చౌదరి మాట్లాడుతూ, ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై రూ.10వేల వరకు క్యాష్ బ్యాక్‌తో పాటు రూ.4వేల విలువైన గ్యారెంటీ బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ ధమాకా ఆఫర్లలో ప్రతి స్మార్ట్ ఫోన్ , టివి, ల్యాప్ టాప్ కొనుగోలుపై స్మార్ట్ వాచ్ ఆఫర్, 5శాతం ఇన్‌స్టెంట్ డిస్కౌంట్ ఆఫర్, లాయల్టీ పాయింట్స్ ఆఫర్, వన్ ప్లస్ వన్ ఎక్స్‌టెండ్ వారెంటీ ఆఫర్, స్మార్ట్ టివి ఆఫర్‌లాంటి ఎన్నో ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. బజాజ్ ఫైనాన్స్ ద్వారా షాపింగ్ చేసేవారికి, ఎటిఎం కార్డు వినియోగించేవారికి ఎటువంటి వడ్డీ లేకుండా ఆకర్షణీయమైన ధరలు అందుబాటులో ఉన్నాయని సిఎండి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రెండు రోజుల పాటు కేంద్ర మంత్రుల ప్రచారం :బీజేపీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఆదివారం నుంచి రెండు రోజుల పాటు ముగ్గురు కేంద్ర మంత్రులు ప్రచారంలో పాల్గొంటారని బీజేపీ తెలిపింది. ఈ మేరకు శనివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. 15న కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో మత్స్యకారుల సమావేశంలో, 16న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హుజూరాబాద్ జమ్మికుంటలో, మహేశ్వరం బడంగ్‌పేట్‌లో జరిగే బహిరంగ సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించి కల్వకుర్తి బహిరంగ సభలో పాల్గొంటారు.

హిమాలయాలను వేడెక్కిస్తున్న ఏరోసోల్స్ !




న్యూఢిల్లీ : చల్లగా వుండాల్సిన హిమాలయాల్లో వాతావరణాన్ని వేడెక్కించడంలో ఏరోసోల్స్ (పొగ, పొగమంచు, దుమ్ము, ధూళి వంటివి) గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయని పరిశోధకులు పేర్కొంటున్నారు. అలాగే హిమనదాలు కరిగిపోవడాన్ని వేగవంతం చేయడంలో కూడా ఇవి ముఖ్య పాత్రే పోషిస్తున్నాయి. హిందూ కుష్-హిమాలయ-టిబెటన్ పీఠభూమి (హెచ్‌కెహెచ్‌టిపి) ప్రాంతంలో ఘనీభవించే పద్ధతుల్లో మార్పులకు కూడా ఇవి కారణమవుతున్నాయి.

మొత్తంగా ఈ ప్రాంతంలో దిగువ వాతావరణం పూర్తిగా వేడెక్కడానికి సగానికి పైగా ఏరోసోల్స్ కారణం కాగా, మిగిలిన భాగం కాలుష్య కారక వాయువుల వల్ల వేడెక్కుతోందని అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ, జర్మనీలోని లీప్జిగ్ యూనివర్శిటీకి చెందిన పరిశోధకుల బృందం సంయుక్తంగా జరిపిన అధ్యయనంలో వెల్లడైంది.

ఈ ప్రాంతంలో వాతావరణ మార్పుల వెనుక ప్రధానమైన అంశంగా ఏరోసోల్స్ వున్నాయని అధ్యయనం పేర్కొంది. ఇండో-గాంగ్‌టిక్ ప్లెయిన్ (ఐజిపి)- భారత దేశంలోని గంగానదీ పరీవాహక ప్రాంతాలు(భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లో పలు ప్రాంతాలు ఇందులోకే వస్తాయి. దక్షిణాసియా ప్రాంతంలో జనసాంద్రత కలిగి, పారిశ్రామికీకరణ చెందిన ప్రాంతాలు ఇందులో వున్నాయి) , హిమాలయ పర్వత సానువులు, టిబెట్ పీఠభూమి ప్రాంతాల్లో పలు చోట్ల ఏరోసోల్స్ ఘనీభవనలు, దానివల్ల పుట్టిన వేడిమిని గుర్తించినట్లు పరిశోధకులు తెలిపారు. "ఇవన్నీ, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అత్యంత సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు కలిగిన ప్రాంతాలు, అదే సమయంలో అత్యంత తీవ్రమైన ముప్పును కలిగించే జనాభా కలిగిన ప్రాంతాలు, వీటిపై అధ్యయనం కూడా చాలా తక్కువగా జరిగింది." అని వారు తమ అధ్యయన పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతమున్న వాతావరణ నమూనాలు ఏరోసోల్స్ కారక వేడిమిని, హెచ్‌కెహెచ్‌టిపి ప్రాంతంలో వార్మింగ్ పరిస్థితులను గణనీయంగా తక్కువ అంచనా వేస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏరోసోల్ లక్షణాలకు సంబంధించి మరింత వాస్తవిక ప్రాతినిధ్యం కోసం పరిశోధకులు పిలుపిచ్చారు. సైన్స్ ఆఫ్ ది టోటల్ ఎన్విరాన్‌మెంట్ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి.

సీఎంతో నేడు పొన్నాల భేటి..

- ఆయనకు సముచిత స్థానం కల్పిస్తాం : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బీఆర్‌ఎస్‌లో చేరనున్నారు. ఇందుకోసం ఆయన ఆదివారం సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సోమవారం జనగామలో నిర్వహించబోయే బహిరంగ సభలో అధికార పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కాంగ్రెస్‌కు పొన్నాల రాజీనామా చేసిన నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ వెళ్లారు. తమ పార్టీలోకి రావాలంటూ ఆయన పొన్నాలను ఆహ్వానించారు. అలా వస్తే సముచిత స్థానం కల్పిస్తామంటూ హామీనిచ్చారు. భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పొన్నాల లక్ష్మయ్యను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించామని తెలిపారు. బలహీనవర్గాలకు చెందిన అనేక మంది నాయకులకు కేసీఆర్ ఎంతో ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. 1960లోనే అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసి.. నాసా లాంటి అంతర్జాతీయ సంస్థల్లో ఇంజినీర్‌గా పనిచేసిన వ్యక్తి పొన్నాల అని కితాబిచ్చారు. పార్టీలో సీనియర్లుగా ఉండి, ఎంతో అనుభవం గడించిన నేతలకు సైతం పీసీసీ అధ్యక్షుడు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం శోచనీయమని అన్నారు. వయసులో పెద్దవారైన పొన్నాలను పట్టుకుని రేవంత్ తూలనాడటం సరికాదన్నారు. ఎన్నో పార్టీలు మారిన ఆయన... ఇప్పుడు నీతి సూక్తులు చెప్పటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మంత్రి కేటీఆర్ వెంట ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ నేత దాసోజు శ్రవణ్ తదితరులున్నారు.

ఐసిసిలో చేరిన ఆర్మేనియా

- పార్లమెంట్ నిర్ణయానికి అధ్యక్షుని ఆమోద ముద్ర

యెరెవన్ : అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో చేరాలన్న పార్లమెంట్ నిర్ణయాన్ని ఆర్మేనియా అధ్యక్షుడు వాగన్ కచతురయాన్ ఆమోదించారు. దీనివల్ల పాత మిత్రుడు రష్యాతో సంబంధాలు మరింత దెబ్బతింటాయి. ఐసిసిని ఏర్పాటు చేసిన రోమ్ ఒప్పందాన్ని ధృవీకరించడం ద్వారా ఐసిసిలో చేరడానికి గత వారం ఆర్మేనియా పార్లమెంట్ 60-22 తేడాతో ఓటు వేసింది. ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ దేశంలో అడుగు పెడితే అరెస్టు చేయడానికి కట్టుబడాల్సి వుంటుంది. ఉక్రెయిన్ చిన్నారులను బలవంతంగా తరలించి యుద్ధ నేరాలకు పాల్పడినందుకు ఐసిసి పుతిన్ అరెస్టుకు వారంటు జారీ చేసింది.

కాగా ఆర్మేనియా అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని శత్రు చర్యగా పుతిన్ అభివర్ణించారు. ఆర్మేనియా రాయబారిని రష్యా విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. అయితే తమ దేశంలోకి ప్రవేశిస్తే పుతిన్‌ను అరెస్టు చేయబోమని హామీ ఇవ్వడానికి ఆర్మేనియా ప్రయత్నించింది. అయితే రష్యాకు ఈ చర్యతో ఎలాంటి సంబంధం ఏమీ లేదని ఆర్మేనియా అధికారులు వాదిస్తున్నారు. తమ దేశంపై అజర్‌బైజాన్ దూకుడు నేపథ్యంలో ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు.

టీఎన్జీవో అధ్యక్షుడు రాజేందర్ వీఆర్‌ఎస్!

ప్రభుత్వానికి దరఖాస్తు

- సోమవారం ఆమోదించే అవకాశం
- త్వరలో బీఆర్‌ఎస్‌లోకి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) అసోసియేషన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్‌ఎస్) కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన దరఖాస్తు చేశారు. సోమవారం ఆయన దరఖాస్తును ప్రభుత్వం ఆమోదించే అవకాశమున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన రాజేందర్ సంగారెడ్డి వాస్తవ్యులు. ముదిరాజ్ సామాజిక వర్గంలో ఆయన జన్మించారు. ఉమ్మడి మెదక్ జిల్లా టీఎన్జీవో కార్యదర్శిగా, అధ్యక్షునిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు సేవలందించారు. ప్రస్తుతం ఆయన అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కృషి చేశారు. 11వ పీఆర్సీలో 43 శాతం, తెలంగాణ మొదటి పీఆర్సీలో 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడంలోనూ తన వంతు పాత్ర నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత నాణ్యమైన వైద్య చికిత్స అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కొత్త ఆరోగ్య పథకం తీసుకురావడంలోనూ తనదైన పాత్ర పోషించారు. అసెంబ్లీ స్థానాల్లో ముదిరాజ్‌లకు తక్కువ సీట్లు కేటాయించారన్న వాదన బలంగా వినిపిస్తున్నది. రాజేందర్ వీఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేయడం వెనుక ఇదే బలమైన కారణంగా ఉందని తెలుస్తున్నది. అయితే ఆయనకు సంగారెడ్డి ఎమ్మెల్యే టికెట్ లేదంటే ఎన్నికలయ్యాక ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టే అవకాశమున్నట్టు సమాచారం.

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే వీఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసినట్టు రాజేందర్ నవతెలంగాణకు చెప్పారు. వీఆర్‌ఎస్‌కు ప్రభుత్వం ఆమోదం తెలపగానే త్వరలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరబోతున్నట్టు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా, ఏ పదవి కట్టబెట్టినా నిర్వహిస్తానని అన్నారు.

ప్రవళిక మరణంపై పోలీసులు ఆధారాలు చూపాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ అశోక్‌నగర్‌లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ప్రవల్లిక ఆత్మహత్యపై పోలీసులు ఏ ప్రాతిపదికన ఆరోపణలు చేస్తున్నారో వెల్లడించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పోలీసులు తమ దగ్గర ఉన్న ఆధారాలు బయటపెట్టాలని కోరారు. పరీక్షలు వాయిదా పడటంతో మనస్తాపానికి గురై ఆమె ఆత్మహత్య చేసుకుందని కుటుంబసభ్యులు చెప్పారని గుర్తు చేశారు. శనివారంనాడిక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రవల్లికకు సంఘీభావంగా స్వచ్ఛందంగా యువత కదిలి వచ్చారనీ, ప్రభుత్వంపై ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఈ ఘటనను చూస్తే అర్థమవుతుందన్నారు. లక్షలాది మంది యువత జీవితాలతో ఆడుకుంటున్న టీఎస్‌పీఎస్సీని రద్దు చేయకుండా ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎం సీటులో కూర్చునే నైతిక హక్కు కోల్పోయారని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ కర్నాటక నుంచి డబ్బు తెచ్చి, ఇక్కడ ఖర్చు చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీ తొమ్మిదేండ్లలో కమీషన్ల రూపంలో వచ్చిన డబ్బును ఈ ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ప్రధాని మోడీ పాలనను ప్రపంచ దేశాలు మెచ్చుకుంటున్నాయని స్వీయకితాబు ఇచ్చుకున్నారు. పొన్నాల లక్ష్మయ్య పెనంలోంచి పొయ్యిలో పడుతున్నారనీ, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి ఖాయమని అన్నారు.

పంటల బీమా అమలు చేస్తాం

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలో రైతు రాజ్యం తెస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ కు తన కొడుకు కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేసే దానిపైన ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో ఏ రాష్ట్రంలోనూ కరెంటు కోతలు లేవని తెలిపారు.

గ్రూప్ 2 రద్దు చేయాలని రేవంత్ రెడ్డి కోరలేదా?

శవాల మీద పేలాలు ఏరుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య : కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



గ్రూప్ 2 రద్దు చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కోరలేదా? అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె శనివారం ట్వీట్ చేశారు.శవాల మీద పేలాలు ఏరుకోవడం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. రేవంత్ ఆవేదన బూటకం... కాంగ్రెస్ ఆందోళన నాటకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక ఆత్మహత్య పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రావద్దన్నారు. గ్రూప్ 2 వాయిదా వేయాలని రేవంత్ రెడ్డి, శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారని ఆమె గుర్తుచేసారు. కాంగ్రెస్ కుట్రలను బద్దలు కొట్టి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కేసీఆర్ దని ఆమె తెలిపారు. బతుకమ్మను కించపరచడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎద్దేవా చేశారు. తమకు బతుకమ్మ చేయడం తెలుసు. బాధలను పంచుకోవడం తెలుసని కవిత స్పష్టం చేశారు. ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే సానుభూతి వ్యక్తం చేయడం పోయి రాజకీయం చేయడం కాంగ్రెస్ విధానమా ? అని ఆమె ప్రశ్నించారు.

బతుకమ్మ పాట పాడిన ఎమ్మెల్సీ కవిత

ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఘనంగా జరుపుకొనే పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మన ఆడబిడ్డల ఆత్మీయ సంగమం, తెలంగాణ ఆత్మగౌరవ సంబరం బతుకమ్మ అన్నారు. ఈ నేపథ్యంలో భారత జాగృతి రూపొందించిన బతుకమ్మ పాటల ఆల్బమ్‌ను కవిత విడుదల చేశారు. మొత్తం 10 పాటలున్న ఈ ఆల్బమ్ యూట్యూబ్‌లో అందుబాటులో ఉంచారు. ఇందులో ఒక పాటకు ఎమ్మెల్సీ కవిత కోరస్ ఇవ్వడం విశేషం.



కూకట్‌పల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



జాన్వి కళాశాలలో బతుకమ్మ సంబరాలు

ప్రవళిక ఆత్మహత్య ఘటనపై 48 గంటల్లో నివేదిక సమర్పించాలి

- సీఎస్, డీజీపీలను కోరిన గవర్నర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రవళిక ఆత్మహత్య ఘటనపై 48 గంటల్లో నివేదిక సమర్పించాలని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు డీజీపీని కోరారు. ప్రవళిక మరణం పట్ల గవర్నర్ సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నమ్మకాన్ని కోల్పోవద్దనీ, ధైర్యాన్ని ప్రదర్శించాలని ఉద్యోగ ఆశావహులకు ఆమె సూచించారు.

ఇండియా కాన్ఫరెన్స్ 21వ ఎడిషన్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బోస్టన్‌లోని హార్వర్డ్ యూనివర్శిటీలో జరగబోయే ఇండియా కాన్ఫరెన్స్ 21వ ఎడిషన్‌లో పాల్గొని ప్రసంగించేందుకు రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఈ ఏడాది కాన్ఫరెన్స్ భారతదేశం ఎదుగుదల-వ్యాపారం, ఆర్థికం, సంస్కృతి అనే అంశాన్ని ఎంచుకుంది. ఇటీవల రాష్ట్ర వృద్ధిలో కేటీఆర్ ప్రభావం చూపిస్తున్న నాయకుడనీ, పెట్టుబడులకు గమ్యంగా రాష్ట్రాన్ని మార్చడంలో స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడింది. ఇండియా కాన్ఫరెన్స్ లో భారత సంతతికి చెందిన విదేశీయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, విధాన నిపుణులు పాల్గొననున్నారు.

నేటినుంచి ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం ఐసెట్ ప్రత్యేక కౌన్సెలింగ్ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సోమవారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. అదే రోజు నుంచి ఈనెల 17 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. ఈనెల 20న సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఎంబీఏలో 5,053 సీట్లు, ఎంసీఏలో 2,153 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు https://tsicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

- చైర్మెన్‌పై కేసులు పెట్టాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు
- సడక్‌బంద్‌లో నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-హయత్‌నగర్

టీఎస్‌పీఎస్సీని రద్దు చేసి, చైర్మెన్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి.నర్సింహారావు అన్నారు. శనివారం సడక్ బంద్ కార్యక్రమంలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్ నాయకులు విజయవాడ జాతీయ రహదారిపై హయత్‌నగర్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ఎదురుగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా డిజి నర్సింహారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేకపోవడం.. ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద రూ.మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ బోర్డు సక్రమంగా పరీక్షలు నిర్వహించకపోవడం వల్లే నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రవల్లిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బోర్డును పునరుద్ధరించి వెంటనే పరీక్షలు నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. ఈ క్రమంలో నాయకులను పోలీసులు అరెస్టు చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల యాదిరెడ్డి, కెవి.రంగారెడ్డి, సామిడి శేఖర్ రెడ్డి, ఆందోజు రవీంద్ర చారి, అజ్మీర్ హరిసింగ్ నాయక్, దిగోజు వేణుగోపాల్, కేతరాజు నర్సింహా, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జనసమితి పల్లె వినయ్ కుమార్ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ID కార్డుల నష్టం:-

ఇది సాధారణ ప్రజల దృష్టికి తీసుకురావాలి,

1) Ms. మాధవి గాలుల, (ICICI) బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన బిలికాలర్, ID కార్డ్ నంబర్. 2208410 కూడా 12 డిసెంబర్ 2022న తప్పిపోయినట్లు మరియు/లేదా పోగొట్టుకున్నట్లు కనుగొనబడింది మరియు ఎవరైనా, పేర్కొన్న ID కార్డ్‌లను కనుగొంటే, పేర్కొన్న ID కార్డ్‌లను మేనేజర్ M/s కాల్-మ్యాన్ సర్వీసెస్, సోమాజిగూడ, హైదరాబాద్‌కు తిరిగి ఇవ్వాలని అభ్యర్థించబడింది. కాబట్టి, (ICICI) బ్యాంక్ లిమిటెడ్ యొక్క కస్టమర్లందరికీ ఈ ID కార్డ్ నంబర్. 2208410, కలిగి ఉన్న అనధికార వ్యక్తులకు ఎలాంటి చెల్లింపులు చేయవద్దని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నాయి. దయచేసి పేర్కొన్న ID కార్డ్‌లను కలిగి ఉన్న వ్యక్తులకు ఎవరైనా చెల్లింపు చేస్తే అతని/ఆమె స్వంత ఖర్చులు, ప్రమాదం మరియు ప్రమాదంలో చెల్లించాలి మరియు Call-Man సేవలు ఎటువంటి చెల్లింపులకు కట్టుబడి ఉండవు మరియు/లేదా బాధ్యత వహించవు.

తేదీ: 31-12-2022 స్థలం: హైదరాబాద్ — అధికారిక సంతకము కోల్-మ్యాన్ సేవల కోసం

పాస్‌పోర్టు స్కామ్‌లో 24 మందిపై కేసు..

50 చోట్ల సీబీఐ తనిఖీలు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్, గ్యాంగ్‌టక్‌లో ఉన్న సుమారు 50 ప్రదేశాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. పాస్‌పోర్టు కేసులో ఆ తనిఖీలు జరుగుతున్నాయి. నకిలీ పత్రాలు చూపించి పాస్‌పోర్టులు జారీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో మొత్తం 24 మందిపై కేసు బుక్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో ఉన్న ఓ అధికారితో పాటు మరో మధ్యవర్తిని అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్‌లో మాత్రం 24 మంది పేర్లను చేర్చారు.

PUBLIC NOTICE

The name of the Firm DRK PHARMA AND INTERMEDIATES, Survey No.211, Second Floor, Adjust to Sri Ram Finance, Chanda Nagar, Serlingampally, Rangareddy-500050, Telangana. As been entered in the register of Firm as (No.1804 of 2018), We are decided to close Firm due to our personal reasons we don't have any issue between us and we are willing to close the Firm.

All Partners
1. VINTA RAMI REDDY
2. KRISHNADAS GOVINDAN
3. DUVVURU SRINIVASULU REDDY

కొల్లాపూర్ కోటలో చక్రం తిప్పేదెవరో..?

స్థానిక ఎమ్మెల్యే బీరం, మాజీ మంత్రి జూపల్లి మధ్యనే పోటీ

- టీడీపీ, బీజేపీ, బీఎస్పీ సైతం పోటీ
- వామపక్షాల ఓట్లు కీలకం:సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కొల్లాపూర్ కోటలో తిరిగి చక్రం తిప్పేదెవరో అంటూ తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీరు అందించే కొల్లాపూర్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఈ ప్రాంతం ఆంధ్రా సరిహద్దు కావడంతో పాటు కృష్ణా నది సమీపంలో ఉంది. ఇక్కడ అధికార, ప్రతిపక్షాలు గురిపెట్టి విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకు కదులుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, ప్రజాపార్టీ రంగంలో ఉండి గెలుపుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఇన్ని పార్టీల పోటీలో ఓట్లు చీలి ఎవరిని విజయం వరిస్తుందోనన్న ఆసక్తి నెలకొంది. కొల్లాపూర్ ప్రాంతాన్ని దశాబ్దాల పాటు సురబి వంశీయులు పరిపాలిస్తూ వచ్చారు. 41 ఏండ్లు వెలమల పరిపాలన కొనసాగింది. 1952లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పడింది. 7 మండలాలు, 133 గ్రామపంచాయతీలుండగా.. మొత్తం 2,29,399 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1,16,975 మంది, మహిళలు 1,12,420 మంది ఉన్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 1952 నుంచి 2018 వరకు ఉప ఎన్నికలు కలుపుకొని 16 సార్లు ఎన్ని కలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తొమ్మిది సార్లు గెలుపొందింది. 1952లో జరిగిన మొదటి ఎన్నికల్లో అనంత రాం చంద్రారెడ్డి సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలు పొందారు. 1967లో నరసింహా రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలు పొందారు. అనంతరం 1999, 2004, 2009, 2012, 2014లో జరిగిన ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు 19 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగారు. కాగా కొల్లాపూర్ నుంచి మూడు దశాబ్దాల పాటు ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 2018లో కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. మూడు నెలలు తిరగకుండానే బీరం బీఆర్ఎస్‌లో చేరిపోయారు. అధికార బీఆర్ఎస్ పార్టీలో తనకు ప్రాధాన్యత లేదన్న కారణంతో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కుండువా కప్పుకున్నారు. అయితే మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్న రంగినేని అభిలాష్‌రావు.. జూపల్లి విధానం నచ్చకపోవడంతో తిరిగి సొంతగూడు బీఆర్ఎస్‌లోకి చేరిపోయారు. ఇతని స్థానంలో మరో ఎన్ఆర్ఐ కొత్త కళ్యాణ్‌రావు.. జూపల్లి పక్షాన చేరారు. మరో నాయకుడు నక్క వేణుగోపాల్ సైతం కృష్ణారావుకు మద్దతు ఇస్తున్నారు. అలాగే, స్కాలర్ స్కూల్ యజమాని రాముయాదవ్ జూపల్లికి మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. ఇలా ఎంతో మంది మద్దతు కూడగొట్టుకుంటున్న జూపల్లి.. ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు సాధించి అధికార పార్టీకి జలక్ ఇవ్వాలన్న తలంపుతో ఉన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్న దీమాలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేయలేదనే విమర్శ ఉంది. కాగా, ఇతనికి కాంగ్రెస్ మాజీ నాయకులు రంగినేని అభిలాష్‌రావు మద్దతు ఉంది. సింగిల్ విండో చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సైతం బీరంకు అండగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కాగా, బీజేపీ నుంచి ఎల్లేని సుధాకర్‌రావు పోటీ పడుతున్నారు. ఇతనికి గతం కంటే ఓట్లు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీడీపీ నుంచి పగడాల శ్రీనివాసులు, బీఎస్పీ నుంచి శేఖరయ్య, ప్రజాపార్టీ నుంచి బింగి సోమన్న బరిలో నిలవనున్నారు.

ఇక కాంగ్రెస్‌లో నాయకులు జగదీశ్వర్‌రావుకు అధిష్టానం టికెట్ నిరాకరించడంతో ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతనికి ఎంపీపీ సోమేశ్వరరావు, గౌరారం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదారాణిలు మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి.



కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం

వామపక్ష ఓట్లు కీలకం

కొల్లాపూర్ నియోజకవర్గం మొదటి నుంచి అభ్యుదయ వాదులకు బాసటగా ఉంది. ఇక్కడ సీపీఐ(ఎం)కు మంచి పట్టు ఉంది. గెలుపోటములకు సీపీఐ(ఎం) కీలకం కానున్నది. అనేక ఉద్యమాలు చేసిన పార్టీగా ప్రజలకు అభిమానముంది.

వామపక్ష ఓట్లు కీలకం

కొల్లాపూర్ నియోజకవర్గం మొదటి నుంచి అభ్యుదయ వాదులకు బాసటగా ఉంది. ఇక్కడ సీపీఐ(ఎం)కు మంచి పట్టు ఉంది. గెలుపోటములకు సీపీఐ(ఎం) కీలకం కానున్నది. అనేక ఉద్యమాలు చేసిన పార్టీగా ప్రజలకు అభిమానముంది.



బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో విషాదం

- చెరువులో పారిశుధ్య కార్మికులు మృతి
- గల్లంతైన ముగ్గురిలో ఒక మృతదేహం లభ్యం
- జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో ఘటన

నవతెలంగాణ-జగదేవపూర్

బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో భాగంగా చెత్తను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు పారిశుధ్య కార్మికులు చెరువులో జారిపడ్డారు. గజ ఈతగాళ్ల గాలింపు చేపట్టగా ఒకరి మృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాబు(25), గిరిపల్లి భారతి(40), ఏళ్లం యాదమ్మ(43) ముగ్గురూ పారిశుధ్య కార్మికులు. శనివారం పటేల్‌చెరువు వద్ద పిచ్చి మొక్కలను తొలగిస్తుండగా.. ప్రమాదవశాత్తు ఘాట్ మెట్లపై నుంచి జారి చెరువులో పడి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ భాను ప్రకాష్‌రావు పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ల సాయంతో ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మిగతా ఇద్దరి కోసం గాలింపు చర్యలు సాగుతున్నాయి. ఆటపాటలతో సంతోషంగా సాగాల్సిన పండుగ పూట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

బీసీలకు సముచిత స్థానాలివ్వాలి

- జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాలో మార్పులు చేసి బీసీలకు సముచిత స్థానాలు కేటాయించాలనీ లేని పక్షంలో బీఆర్ఎస్ జాతకాన్ని మార్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ' బీసీ మేనిఫెస్టో 2023ను విడుదల చేశారు. సాధారణ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు. 60శాతం జనాభాకు బడ్జెట్‌లో మూడు శాతం నిధులు కేటాయించటమేంటని ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున బీసీలకు 28 టికెట్లు ఇచ్చారనీ, ఆ తరువాత 2018లో 26, ఈ సారి 23 మందికే టికెట్లు ఇచ్చారనీ,.. ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 10శాతంగా ఉన్న అగ్రకులాలకు 61 స్థానాలు, 60శాతం ఉన్న బీసీలకు 23 టికెట్లే కేటాయించడమేమిటని ప్రశ్నించారు. సమావేశంలో కుందారపు గణేశ్‌చారి, దుర్గయ్యగౌడ్, గోపి, శ్రీనివాస్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో హవాలా దందా

- నిందితుడి అరెస్ట్
- రూ.18లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ నగరంలో హవాలా దందాను టాస్క్‌ఫోర్సు పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రూ.18లక్షలతోపాటు ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం టాస్క్‌ఫోర్సు డీసీపీ పి.రాధా కిషన్‌రావు మీడియాకు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన సవాయి శర్మ కొన్నేండ్ల కిందట ట్రాన్స్‌పోర్టు వ్యాపారం కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. రామ్‌కోటిలో నివాసముంటున్న అతనికి వ్యాపారంలో నష్టాలు రావడంతో హవాలా రూపంలో డబ్బులు సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన హవాలా ఏజెంట్ మనీష్‌ను సంప్రదించాడు. అతని సహాయంతో రూ.0.5 నుంచి 0.8 కమీషన్‌పై హవాలా దందా కొనసాగిస్తున్నాడు. మెసేజ్‌లు, వాట్సాప్ సమాచారంతో పాటు ఆన్‌లైన్ ద్వారా దందా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు శర్మను అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం బేగంబజార్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్, ఎస్ఐలు ఎస్.సాయికిరణ్, సిహెచ్ నవీన్ కుమార్ ఉన్నారు.

నిర్బంధం దురదష్టకరం

- అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి : ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అఖిలపక్షం ఇచ్చిన సడక్ బంద్‌పై నిర్బంధం విధించడం దురదృష్టకరమని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఖండించారు. అరెస్టు చేసిన అఖిలపక్ష, విద్యార్థి, యువజన నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం సడక్ బంద్ నేపథ్యంలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను హైదరాబాద్ లోని తార్నాకలో గృహ నిర్బంధం విధించారు. ఈ నేపథ్యంలో ఉదయం ఆరు గంటల నుంచే పోలీసులు అఖిలపక్ష నేతలు కోదండరామ్ ఇంటికి చేరుకోగా అక్కడే పోలీసులు ఆపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, టీజేఎస్, బీయస్పీ, సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, సీపీఐ ఎంప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీల సడక్ బంద్‌కు పిలుపునిచ్చాయని గుర్తుచేశారు. అసమర్థ సీఎం కేసీఆర్ వల్లే రాష్ట్రంలో ఈ పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. ఉద్యోగ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని టీయస్పీయస్సీని ఎందుకు రద్దు చేయడంలేదో, దోషులను ఎందుకు నిగ్గు తేల్చడం లేదో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిల పక్ష నేతలు గోవర్ధన్, అరుణ, చలపతి రావు,సర్దార్ వినోద్ కుమార్, సలీం పాషా, నర్సయ్య శ్రీధర్, ఆశప్ప, మోహన్ రెడ్డి, తుల్ల రెడ్డి, అరుస్ కుమార్, అంజనేయులు, రవి కంత్, శ్రీనివాస్, నరహరి, అంజి గౌడ్, రమణ పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్..!

- రాజీనామా యోచనలో సింగిరెడ్డి దంపతులు!

నవతెలంగాణ-కాప్రా

హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగలనున్నట్టు తెలుస్తోంది. ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్టు సమాచారం. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సోమశేఖర్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో సోమశేఖర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. అయితే టికెట్ రాదని తెలియడంతో మనస్తాపానికి గురైన ఆయన, సింగిరెడ్డి భార్య.. కార్పొరేటర్ శిరీష రాజీనామా చేస్తున్నట్టు తెలిసింది.

దూసుకొచ్చిన ప్రమాదం

- డీసీఎం ఢీకొనడంతో నలుగురు మృతి
- బస్సులో నుంచి దిగుతుండగా ఘటన
- ఒక ముప్పు తప్పినా.. వెంటాడిన ప్రమాదం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పండుగకు సంతోషంగా ఇండ్లకు బయలుదేరిన వారిని ప్రమాదం వెంటాడింది. ఒక ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డామని ఊపిరి పీల్చుకునేలోగానే మరో ప్రమాదం దూసుకొచ్చింది. బస్సులో నుంచి దిగుతున్న వారిపై నుంచి డీసీఎం వేగంగా వెళ్లడంతో నలుగురు మృతిచెందారు. వాహనం వేగానికి శరీర భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. మృతులంతా యూపీకి చెందిన వారుగా పోలీసులు తెలిపారు. ఈ ఘోర ప్రమాదం నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంద్రయాన్‌పల్లిలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు, ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 44పై శుక్రవారం రాత్రి వరి కోత యంత్రం రోడ్డుపై ఆగిపోగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇదే సమయంలో యూపీ వైపు వెళ్తున్న బస్సు, ఓ లారీ ఢీకొన్నాయి. కానీ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. దాంతో బస్సులో ఉన్న వారంతా ఒక్కొక్కరుగా కిందకు దిగుతున్నారు. అదే సమయంలో వెనుకాల నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వారిపై నుంచి దూసుకెళ్లింది. రెప్పపాటులో జరిగిన దారుణ ఘటనతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు ఆస్పత్రిలో చనిపోయారు. మృతులు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్‌కు చెందిన ప్రదీప్(20), జీతు (32), దుర్గేష్ ప్రసాద్(19), జ్ఞానేష్(22)గా గుర్తించారు. వీరంతా హైదరాబాద్‌లో పనులు చేస్తుండే వారు. పండుగ సమయం కావడం.. సెలవులు ఉండటంతో నలుగురు కలిసి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదంలో ప్రాణం కోల్పోయారు. ముందుగా బస్సు-లారీ ఢీకొన్నప్పుడు బస్సులో ఉన్నవారికి ఎలాంటి గాయాలూ కాలకపోవడంతో ప్రమాదం తప్పిందని భావించిన కొద్దిసేపట్లోనే మరో ప్రమాదం దూసుకొచ్చిందని అక్కడున్న వారు కన్నీంటి పర్యంతమయ్యారు. రాత్రి సమయంలో పోలీసులు, ఇందల్‌వాయి టోల్‌ప్లాజా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

బీ ఫార్మసీ విద్యార్థి ఆత్మహత్య

- రైలు కింద పడి

నవతెలంగాణ-రామారెడ్డి

మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడి, కుటుంబానికి అండగా ఉంటాడని భావించిన తల్లి దండ్రుల ఆశలను అడియాశలు చేశాడు కొడుకు.. ఏ సమస్య వచ్చిందో కానీ బీఫార్మసీ చదువుతున్న విద్యార్థి రైలు కింద దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా గోకుల్‌తండాలో విషాదం నింపింది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గోకుల్ తాండాకు చెందిన బాదావత్ లక్ష్మి- మోహన్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్ళగా, రెండో కొడుకు బాదావత్ అనిల్(18) ఖమ్మంలో బీఫార్మసీ చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వస్తున్నానని, రంగంపేట్ రావాలని తండ్రికి ఫోన్‌లో సమాచారం అందించాడు. తండ్రి రంగంపేటకు వెళ్లేసరికి, అనిల్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలంలో చెల్లాచెదురైన కొడుకు శరీర భాగాలను చూసి తల్లిదండ్రులు, కుటుంబీకులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. కాగా అనిల్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

టీఎస్‌పీఎస్‌సీపై చర్యలు తీసుకోవాలి

- రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సడక్ బంద్
- ఖమ్మం, భువనగిరిలో నేతల అరెస్ట్



నవతెలంగాణ -విలేకరులు


టీఎస్‌పీఎస్‌సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సడక్ బంద్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వాకం వల్ల గ్రూప్ పరీక్షలు రద్దు కావడంతో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని నాయకులు తెలిపారు. వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలకు కారణమవుతోందన్నారు. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుపై అఖిల పక్ష పార్టీల నేతలు బైటాయించి వాహన రాకపోకలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బాగం హేమంతరావు, ప్రజాపంథా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఉన్నారు. తిరుమలాయపాలెంలో ఖమ్మం - వరంగల్ హైవేపై సీపీఐ(ఎం), కాంగ్రెస్ నాయకులు బైటాయించి నిరసన తెలిపారు.

టీఎస్‌పీఎస్‌సీ ప్రస్తుత బోర్డు చైర్మెన్ సహా సభ్యులను తొలగించాలని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో హైటెక్ బస్టాండ్ ఎదురుగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై (సడక్ బంద్) రాస్తారోకో నిర్వహించారు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో సడక్ బంద్ నిర్వహించారు. ఈ క్రమంలో ముందునే పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులను సీపీఐ, సీపీఐ ఎంఎల్, కాంగ్రెస్ పార్టీలో తీవ్రంగా ఖండించాయి. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ తదితరులను అరెస్టు చేశారు.

కులగణనకు బీజేపీ వ్యతిరేకం

పరిపాలనా ఇబ్బందుల పేర

- నిరుపేదలకు అన్యాయం
- 'ఇండియా' కూటమీ సమర్థన : ఎస్వీకె వెబినార్‌లో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో కులగణన చేయడానికి కేంద్రంలోని బీజేపీ సర్కారు వ్యతిరేకిస్తున్నదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు విమర్శించారు. తద్వారా నిరుపేదల సమస్యల పరిష్కారాన్ని అడ్డుకుంటున్నదని వ్యాఖ్యానించారు. ఇందుకు పరిపాలనా పరమైన ఇబ్బందులు, అడ్డంకులను సాకుగా చూపిస్తున్నదని నిరసించారు. కులగణనను 'ఇండియా' కూటమిలోని పార్టీలన్ని సమర్థించాయని తెలిపారు. వచ్చే జనాభా లెక్కల సందర్భంగా కులగణన సైతం జరగాలని డిమాండ్ చేశారు. ఇందుకు రాష్ట్రాలకు బదులు కేంద్రమే చొరవ తీసుకోవాలని సూచించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన 'కులగణన-ఆవశ్యకత' వెబినార్‌లో రాఘవులు మాట్లాడారు. దీనికి ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయకుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ కులగణన చేయడం ద్వారా సామాజిక రుగ్మతలను గుర్తించి సరిచేయడానికి వీలవుతుందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కులగణనను వ్యతిరేకిస్తున్నాయనీ, ఇందుకు వాళ్లు చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవన్నారు. కులగణన చేయలేమని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొందనీ, అందుకు పరిపాలనపరమైన సమస్యలు వస్తాయని అందులో పేర్కొందని వివరించారు. సాధారణ జనాభా లెక్కల సందర్భంగా అనేక తప్పులు వచ్చాయనీ, మొత్తంగా కులగణన చేస్తే ఇంకా ఎక్కువ సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. 125 కోట్ల జనాభా లెక్కలు సేకరించినప్పుడు, 1.25 కోట్ల తప్పులు వచ్చాయనీ కేంద్రం చెబు తున్నదన్నారు. సంబంధిత వ్యవస్థలు, వ్యక్తులతో సంప్రదింపులు, చర్చల ద్వారా ఆతప్పులను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ తప్పుల పేర అసలు కులగణనే చేయలేమని చెప్పడం సమాజం పట్ల నిర్వహించాల్సిన బాధ్యత నుంచి తప్పుకోవడమేనని తప్పుబట్టారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తప్పులను తగ్గించే అనేక అవకాశాలు ఉండగా, వాటిని వినియోగించు కోకుండా కులగణన సాధ్యం కాదని చెప్పడం సామాజిక తరగతుల పట్ల వివక్ష చూపడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేదలకు సంబం ధించిన విషయాలు, నిజాలను కప్పిపుచ్చడమేనని చెప్పారు. పెట్టుబడిదారి విధానంలో వెట్టివిధానం బలపడు తుందన్నారు. కులాలకు సంబంధించి కచ్చితమైన సంఖ్య ఉంటే రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుచేయడానికి వీలవుతుందన్నారు. సామాజికన్యాయం ఊహాజనితం కాకుండా, ఆచరణసాధ్యం కావాలని తెలిపారు. కులగణన ద్వారా ఉత్పన్నమయ్యే పరిస్థితులను సమస్యలుగా భావించడం సరికాదన్నారు. కుల గణనతో ముందు కొచ్చే అంశాలను నిజాలు, వాస్త వాలుగా భావించి వాటిని అధిగమించే ప్రయత్నం చేయాలని సూచించారు. రాజకీయాలు, ఓట్ల అవసరాల కోసం నేడు నిర్ణయాలు జరుగుతున్నాయని చెప్పారు. అయితే అవి ఆచరణలో ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. కోర్టులు సైతం గణాంకాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాయనీ, ఆమేరకే తీర్పులు ఇస్తాయని చెప్పారు. రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ విధించడం సరికాదనీ, దాన్ని ఎత్తేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ ప్రాతి పదికగా రిజర్వేషన్లు అమలుచేయాలని కోరారు. సామాజిక న్యాయాన్ని పటిష్టంగా అమలు చేయాలంటే కులగణన చాలా అవసరమన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు తేవాల్సిన అవసరమూ ఉందన్నారు. కులగణన ఒక్కటే సమాజంలోని పరిస్థితులను సాంతం మార్చేయ లేదని వివరించారు. బీహార్‌లో కులగణన జరిగిందన్నారు.

అమరులకు నివాళులర్పించిన టీజేఎస్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెత్తరమాస సందర్భంగా తెలంగాణ అమరవీరులకు టీజేఎస్ నాయకులు నివాళులర్పించారు. ప్రతీ సంవత్సరం పెత్తరమాస రోజున తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిని స్మరించుకుంటూ గన్‌పార్క్ మృతవీరుల స్థూపం వద్ద బియ్యమిచ్చే సాంప్రదాయాన్ని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే సడక్ బంద్ నేపథ్యంలో ఆయన గృహ నిర్బంధం చేయడంతో ఇంటివద్దనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా ఆత్మహత్యలు ఆగకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రవళిక ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణం

- గ్రూప్స్ పరీక్షలు రాయలేదు : డీసీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రవళిక ఇప్పటి వరకు గ్రూప్-2తోపాటు ఏ పోటీ పరీక్ష రాయలేదని, ఆమె ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి వరంగల్ జిల్లా దుగ్గొండి గ్రామానికి చెందిన మర్రి ప్రవల్లిక హైదరాబాద్‌లోని ఓ హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం మీడియా సమావేశంలో డీసీపీ వెల్లడించారు. గ్రూప్-2 పరీక్ష రాసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ప్రవల్లిక 15 రోజుల కిందటే హాస్టల్‌లో చేరిందన్నారు. కానీ, ఇప్పటి వరకూ గ్రూప్-2 సహా ఎటువంటి పోటీ పరీక్షలు రాయలేదని చెప్పారు. ఆమె ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని తేలిందన్నారు. ఆమె ఆత్మహత్య చేసుకున్న రూమ్‌లో సూసైడ్ నోట్ దొరికిందని తెలిపారు. ఆమె ఫోన్, సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. శివరామ్ రాథోడ్ అనే యువకునితో ఆమె చాటింగ్ జరిపినట్టు ఆధారాలు లభించాయని తెలిపారు. శివరామ్, ప్రవల్లిక ఇద్దరూ నగరంలోని ఓ హోటల్‌కు వెళ్లినట్టు సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలిసిందన్నారు. ప్రవల్లిక ప్రేమ వ్యవహారం ఆమె తల్లిదండ్రులకు కూడా తెలుసునని చెప్పారు. శివరామ్ రాథోడ్‌కు మరో యువతితో ఎంగేజ్‌మెంట్ అయిందన్నారు. సూసైడ్ నోట్‌ను పరీక్షించేందుకు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని, నివేదిక ఆధారంగా శివరామ్ రాథోడ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక విచారణలో భాగంగా అనుమానాస్పదగా మృతి కేసుగా నమోదు చేశామన్నారు. అన్ని కోణాల్లో విచారిస్తున్నామన్నారు. ప్రవల్లిక ఆత్మహత్యపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేయొద్దని డీసీపీ కోరారు. సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ ఏ.యాదగిరి తదితరులు ఉన్నారు. ప్రవల్లిక మృతదేహాన్ని శనివారం ఉదయమే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి తరలించారు. అక్కడ అంత్యక్రియలు పూర్తి చేశారు.

అమ్మా ప్రవళిక...

నువ్వు కన్న కలల కోసం : రేవంత్‌రెడ్డి ట్వీట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ఎన్నో అగ్ని పరీక్షలు ఎదుర్కొని ఇంత దూరం వచ్చిన దానివి. మరికొంత ఆత్మస్థైర్యాన్ని కూడదీసుకోలేకపోయావా? నువ్వు కన్న కలల కోసం మరికొన్నాళ్ల వేచి ఉండలేకపోయావా? నిన్ను కన్నవారి కండ్లలో ఆనందం చూడాలన్న సంగతిని మరిచిపోయావా? ఎంతోమందికి దారి చూపాలనుకున్నదానివి. ఇలా అర్ధంతరంగా నీ ప్రయాణం ముగిస్తావా?' అంటూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. 'యువతీ, యువకుల్లారా! ఆత్మహత్యలు వద్దు. మీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు. మన భవిష్యత్తుతో చెలగాటం ఆడిన ఈ నక్కలు ఎక్కడ నక్కినా గుంజుకొచ్చి దోషులుగా నిలబెడదాం. వీళ్ళ నక్క జిత్తులను నడి రోడ్డులో నిలబెట్టి తరిమికొడదాం' అంటూ భరోసాఇచ్చారు.

నిరుద్యోగులారా బతికి సాదిద్దాం ఎంపీ కోమటిరెడ్డి విజ్ఞప్తి

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 'అందరికీ ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులారా.. బతికి సాధిద్దాం...ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు' అని విజ్ఞప్తి చేశారు. తల్లి తండ్రులకు కడుపుశోకం మిగల్చొద్దని ఒక ప్రకటనలో కోరారు. గ్రూప్ 2 వాయిదాతో వరంగల్‌కు చెందిన ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రవళికది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య

నిరుద్యోగ యువతి ప్రవళికది ఆత్మహత్య కాదు...ప్రభుత్వ హత్యేనని టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. పరీక్షల తేదీలను నిర్ణయిస్తూ పదేపదే వాయిదాలు వేస్తూ పెట్టిన పరీక్షలకు పేపర్ లీకులు చేస్తూ రద్దు చేస్తూ...ఇలాగా అన్ని విషయాల్లో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

- టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నిస్సహాయతతోనే ప్రవళిక ఆత్మహత్య రేణుక చౌదరి ఆవేదన

ఉద్యోగ నోటిఫికేషన్లు రాకపోవడంతోనే ప్రవళిక నిస్సహాయతకు గురై ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. ఖబర్దార్ కేసీఆర్ జాగ్రత్త అని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. బంగారు తెలంగాణ అంటూ పిల్లల బతుకులు నాశనం చేస్తున్నారని సీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీపీఎస్సీపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.



బీజేపీ అనుచరగణం చేస్తున్న విద్వేష ప్రసంగాలకు, దేశద్రోహ ప్రకటనలకు ఎక్కడా కేసులు ఫైల్‌కావు. చంపి తలలు తెమ్మన్నవాడు నిర్భయంగా తిరుగుతుంటాడు. ప్రజాస్వామ్యం కోసం మాట్లాడితే మాత్రం దేశద్రోహులై పోతారు. ఇప్పుడు దేశంలో జర్నలిజం, నిజాయితీతో కూడిన జర్నలిజం దేశద్రోహమై పోయింది. జర్నలిస్టులకు, ఉగ్రవాదులకు మధ్య తేడాను బీజేపీ ప్రభుత్వం చెరిపివేసింది. ఐదు నెలలుగా మణిపూర్‌లో హత్యలు, విధ్వంసాలకు పాల్పడుతున్నవారిని కట్టడి చేయలేకపోయిన ప్రభుత్వం, ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన పత్రికలను, పాత్రికేయులను, రచయితలను జైళ్లలోకి తోసేస్తున్నది. ఇవన్నీ పరిశీలిస్తున్నప్పుడు మళ్లీ ఎమర్జెన్సీ చీకటిరోజులు గుర్తుకొస్తున్నాయి.

భయం!

సంపాదకీయం

భయం మనిషిని బరితెగించేందుకు పురికొల్పుతుంది. ఇప్పుడు భయం అది, కారానికి పట్టుకుంది. ఇది మరింత భయంకరమైనది. ఏమైనా చేస్తుంది. విలువ లను విధ్వంసమొనరుస్తుంది. వ్యవస్థలను కూల్చేస్తుంది. ఆనాడు అధికారం తన చేతుల నుంచి పోతుందనే భయమే అత్యవసర పరిస్థితికి కారణమైంది. ఇది అప్రకటిత ఎమర్జెన్సీ. ఇప్పుడు కూడా అధికారానికి, అధికార భయం పట్టుకుంది. అందుకే అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తోంది. కుర్చీ కూలుతోందన్న భయం క్రూరచర్యలకు పూనుకుంటోంది. కేంద్ర మాజీ అధికారి చెప్పినట్టు మార్షల్‌లా అమలులో వున్నట్లు దేశం పరిస్థితులు కనపడుతున్నాయి. 'అభద్రతలో వున్న రాజకీయ నాయకుడు మాత్రమే విధ్వంసాలకు ఎగదోస్తాడు' అని అన్న రిటైర్డ్ న్యాయమూర్తి అశోక్ గంగూలీ మాటలు అక్షర సత్యాలు. మోడీ విధ్వంసం చేస్తున్నది వ్యవస్థలను, విలువలను, రాజ్యాంగాన్ని. ఒక అప్రజాస్వామిక ఆలోచన, నియం తృత్వ ఆలోచన రాజ్యం చేస్తున్నపుడు ప్రజాస్వామిక ఆలోచనాపరులందరూ జైళ్లలోనే వుంటారు. ఇప్పుడు జరుగుతున్నది అదే. ఏదో ఒక పేరుతో ప్రజా స్వామ్యగొంతును నొక్కేసే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ప్రశ్నించే మీడి యాపై అక్రమ కేసులు బనాయిస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు ప్రసిద్ధ రచయిత్రి అరుంధతీరాయ్ గొంతునూ నొక్కేందుకు అక్రమ కేసును ప్రయోగిస్తున్నది.

వీళ్లకు ఎంత భయమేస్తున్నదనేది, వారి చర్యలతో బయట పడుతున్నది. సత్యవాక్కుల నీడను కూడా చూసి భయపడేంత భయం పట్టుకుంది వీళ్లకు. ఎప్పుడో 2010లో అరుంధతిరాయ్ చేసిన ప్రసంగాన్ని దేశద్రోహ ప్రసంగంగా నేడు నిర్ధారణ చేస్తున్నారు. అంతేకాదు, ఆమె 1998 నుండి రాస్తున్న 'ద ఎండ్ ఆఫ్ ఇమాజినేషన్' వ్యాసాలపై ఆరోపణలతో కేసు పెట్టారు. ఆమెతో పాటు మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్‌ల పైన భారత శిక్షాస్మృతి 153ఏ, 153బి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి సాక్ష్యాలు న్నాయని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అభిప్రాయపడ్డారు. వీళ్లిద్దరూ దేశద్రోహం నేరం కంటే తీవ్రంగా ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. మరో విచిత్రమేమంటే వీరి తో పాటుగా మరణించిన సయ్యద్ అలీషా జిలానీ, అబ్దుల్ రహమన్ జిలానీలపై పదమూడేళ్ల క్రితం సుశీల్ పండిట్ చేసిన ఫిర్యాదు ననుసరించి ఈ నిర్ణయం చేయటం గమనించదగ్గ విషయం. న్యూస్‌క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర కాయస్త, హెచ్.ఆర్. డైరెక్టర్, చక్రవర్తిలను అరెస్టు చేసినప్పుడు చేపట్టిన నిరసన కార్యక్రమంలో అరుంధతీరాయ్ పాల్గొన్నారు. ఇది జరిగిన వారంలోనే ఆమెపై కేసు నమోదు చేశారు. ఏ ఒక్క గొంతూ స్వేచ్ఛకోసం ప్రజాస్వామ్యం కోసం ఎత్తకుండా జాగ్రత్త పడటమంటే అర్థం ఇదే. దేశంలోని సామాజిక అస మానతల మీద, దోపిడీ దుర్మార్గాలపైన, మతోన్మాదాలపైన కొన్ని దశాబ్దాలుగా వైవిధ్యమైన రచనలు చేస్తున్న అరుంధతీరాయ్‌పై దేశద్రోహం, ఉపా కేసులు నమోదు చేయడటం దుర్మార్గమైన విషయం.

న్యూస్‌క్లిక్‌పైన కూడా ఏరకమైన సాక్ష్యాలు, రుజువులు లేకుండానే కేసులు పెట్టారు. తీవ్రవాద చర్యలు లేకుండానే తీవ్రవాద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇప్పటివరకు కోర్టుకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్టు ఆధారాలు చూపలేదు. మరి ఆధారాలు చూపేందుకు అబద్ధపు, అసత్యపు రుజువుల కోసం ప్రయత్నాలు జరుగుతుండొచ్చు. కేసు పూర్వాపరాలు ఎలా వున్నా, ప్రశ్నించేవారిని, ప్రశ్నలు సంధించే పత్రికలని సహించబోమని ప్రభుత్వం చెబుతోంది. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమానికి అద్దం పట్టడమే న్యూస్‌క్లిక్ చేసిన అపరాదం! అది దేశ ద్రోహమై పోయింది. ఇక చైనాతో సంబంధాలు, డబ్బు లావాదేవీలు ఉన్నాయని మరో తప్పుడు అభియోగం. ఇదే కేసులో సీపీఐ(ఎం)కార్యాలయంపై దాడులు, కార్యదర్శి కార్యాలయం సోదాలు వారి విద్వేషపూరిత రాజకీయాలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

బీజేపీ అనుచరగణం చేస్తున్న విద్వేష ప్రసంగాలకు, దేశద్రోహ ప్రకటనలకు ఎక్కడా కేసులు ఫైల్‌కావు. చంపి తలలు తెమ్మన్నవాడు నిర్భయంగా తిరుగుతుంటాడు. ప్రజాస్వామ్యం కోసం మాట్లాడితే మాత్రం దేశద్రోహులై పోతారు. ఇప్పుడు దేశంలో జర్నలిజం, నిజాయితీతో కూడిన జర్నలిజం దేశద్రోహమై పోయింది. జర్నలిస్టులకు, ఉగ్రవాదులకు మధ్య తేడాను బీజేపీ ప్రభుత్వం చెరిపి వేసింది. ఐదు నెలలుగా మణిపూర్‌లో హత్యలు, విధ్వంసాలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయలేకపోయిన ప్రభుత్వం, ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన పత్రికలను, పాత్రికేయులను, రచయితలను జైళ్లలోకి తోసేస్తున్నది. ఇవన్నీ పరిశీలిస్తున్నప్పుడు మళ్లీ ఎమర్జెన్సీ చీకటిరోజులు గుర్తుకొస్తున్నాయి. అంతకంటే దారుణంగా ప్రభుత్వచర్యలు కనిపిస్తున్నాయి. ఓటమి భయం పెరుగుతున్న కొద్దీ మరిన్ని దాడులు పెరగవచ్చు. జర్నలిస్టులు, రచయితలకు ఇప్పుడు ప్రజల అవగాహన, చైతన్యవంతులుగా ఉండటమే పెద్ద రక్షణ కవచం.

ఐదు రాష్ట్రాల ఎన్నికలు...అనేక సవాళ్లు


తెలకపల్లి రవి

దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల తేదీలు వెలువడ్డాయి. నవంబరు ఏడున మొదలై డిసెంబర్ మూడున ఫలి తాల ప్రకటనతో ముగిసేదాకా ఎన్నికలు ఇచ్చే సంకే తాల కోసం దేశమంతా ఎదురుచూస్తున్నది. తర్వాత కొద్ది వారాల్లోనే పార్లమెంటు ఎన్నికలు కూడా జరగాల్సి వుండటం అందుకు ప్రధాన కారణం. శాసనసభల లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అచ్చం ఒకే విధంగా వుండ కపోయినా ఓటర్ల సరళి, పార్టీల పోకడలు అర్థం కావడానికి తప్పక ఉపయోగపడ తాయి. అందులోనూ ఈ అయిదు రాష్ట్రాల్లో కీలకమైన మూడు హిందీ రాష్ట్రాలు, దక్షిణా దిన తెలంగాణ వున్నందున మిశ్రమ చిత్రా న్ని ఆవిష్కరించే ప్రత్యేక అవకాశం కలుగు తున్నది. కాంగ్రెస్, బీజేపీలే మూడు చోట్ల, బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒక చోట తలపడుతు న్నాయి గనక 'ఇండియా' వేదిక ప్రభావం కూడా తెలిసే సందర్భం. మధ్య ప్రదేశ్, రాజ స్థాన్ రెండు చోట్ల ముఖ్యమంత్రి స్థాయి నేత లనే బీజేపీ పక్కన పెట్టడం, పార్లమెంటు సభ్యులను ఎమ్మెల్యేలుగా పెద్దఎత్తున మోహరించడం, తెలంగాణ లో గట్టెక్కడం కోసం ఆంధ్రప్రదేశ్ పరిణామాలు వాడు కోవాలని టీడీపీ నాయకుడు లోకేశ్‌ను పిలిపించడం వంటివి కేంద్ర పాలకుల అభద్రతను మొదటే స్పష్టం చేస్తున్నాయి. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే వేదికలోని వామపక్షాలకు ఇతర భాగస్వాములకు తాము ప్రధానం గా వున్నచోట సీట్ల సర్దుబాటు చేయడం, అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం సవాళ్లుగా వున్నా యి. బీజేపీ మతతత్వ రాజకీయాలను మోడీ సర్కారు ఏకపక్ష పోకడలను రాష్ట్రాలపై దాడిని నిరోధించడం తక్షణ కర్తవ్యమన్న మెళకువ పెరుగుతున్నది. అయితే ఈ ఎన్నికల నేపథ్యంలోనే న్యూస్‌క్లిక్‌పై దాడి, అరుం ధతీ రాయ్ వంటి ప్రముఖ రచయిత్రిపై కొత్తగా కేసు లు, అంతర్జాతీయంగా ఇజ్రాయిల్ దురాక్రమణలను ఖండించకపోగా వంత పాడటం, సనాతన వివాదానికి ఆజ్యంపోయడం, అయోధ్య రామాలయానికి రాజకీయ పదును పెంచడం కనిపిస్తూనే వున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే నాలుగు ప్రాంతీయ పార్టీలతోనూ బీజేపీ డబుల్ గేమ్ ట్రిబుల్‌గేమ్ దక్షిణాది క్రీడగా మారింది.

మూడు హిందీ రాష్ట్రాలు

బీజేపీ, కాంగ్రెస్‌లు తలపడే రాష్ట్రాలు రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్. గతంలో ఇవి మూడూ కాంగ్రెస్సే గెలిచింది. ఒక్క మధ్యప్రదేశ్‌లో మాత్రం ఫిరా యింపులతో బీజేపీ సీనియర్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ మళ్లీ అధికారం చేపట్టినా రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ ఆపగలిగారు. చత్తీస్‌గఢ్‌లో భూపేష్ బెహగల్ కొనసాగారు. రాజస్థాన్‌లో మాత్రమే తమకు కాస్త అవ కాశముందని బీజేపీ నేతలు చెబుతూ వచ్చారు. అయి తే మాజీ ముఖ్యమంత్రి రాజవంశీకురాలు వసుంధరా రాజేను ముందుకు తేలేదు. పరిస్థితి మారిందనే అభి ప్రాయం ఏర్పడింది. ఇక్కడ గత ముప్పైఏండ్లలోనూ అధికారంలో పార్టీని తిరిగి ఎన్నుకున్నది లేదు. సచిన్ పైలెట్ తిరుగుబాటును ఆఖరి నిమిషంలో ఆపగలిగినా అసమ్మతి అలాగే వుంది. పేపర్‌లీక్‌లు, అవినీతి ఆరో పణలు, శాంతిభద్రతల సమస్యలు రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. అన్నిటినీ మించి మతపరమైన ఉద్రిక్త తలు వాటిలో ఆరెస్సెస్ బీజేపీ పాత్ర ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. 2002 జూన్‌లో ఒక టైలర్ తలనరకడం, 2008 పేలుళ్ల కేసులో నిందితులు విడుదల కావడం కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయంగా బీజేపీ ఆరోపణలు చేస్తున్నది. పండుగలు, ఉత్సవాలు అంటే చాలు మత ఉద్రిక్తలు పెరుగుతున్నాయి. 1993 బాబ్రీ విధ్వంసం తర్వాత ఎన్నికల్లో బీజేపీ (భైరాన్‌సింగ్ షెకావత్) తిరిగి ఎన్నికైన రాష్ట్రం ఇది. మోడీనే ప్రధానంగా ముందు పెట్టి అధికారంలోకి రావాలని బీజేపీ పథకాలు రచిస్తు న్నది. లోతట్టు ప్రాంతాల్లో చొచ్చుకుపోతున్నట్టు ఆరెస్సెస్ చెప్పుకుంటున్నది. రాజ్యవర్ధన్ సింగ్‌రాథోర్, దివ్యకుమారి, బాబా బాలక్‌నాథ్ వంటి అనేకమంది ఎంపీలను బీజేపీ నిలబెట్టింది. అయితే తమ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని కాంగ్రెస్ భరోసాగా వుంది. తాను గెలిస్తే కులగణన చేపడతానని గెహ్లాట్ ప్రకటిం చడం కూడా అనుకూల అంశంగా భావిస్తున్నారు. ఏ కాస్త తేడా వచ్చినా సచిన్ పైలెట్ తప్పక సమస్య సృష్టించడం తథ్యమే.

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ మరింత కీలకమే గాక సమస్యాత్మకమైంది కూడా. గతసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జ్యోతి రాదిత్య సింధియా ఫిరాయింపు కారణం గా 2020లో అధికారం కోల్పోయింది. ఇప్పుడు బాగా అనుకూలంగా వుందని భావిస్తున్నా సంపూర్ణ మెజార్టీ రాకపోతే కష్టమనే ఆ భయాలు వెన్నాడుతూనే వున్నాయి. మూడుసార్లు మాజీ ముఖ్య మంత్రి దిగ్విజయ్‌సింగ్, తాజా మాజీ కమల్‌నాథ్ పార్టీ వ్యూహాలకు నాయకత్వం వహిస్తు న్నారు. కమల్‌నాథ్ బీజేపీ హిందూత్వ ఎత్తులను కూడా వదలిపెట్టకుండా హనుమాన్‌భక్తి వంటి పాచికలు కూడా ప్రయోగిస్తున్నారు. ఇక రాజవంశీకుడైన జ్యోతి రాదిత్య మొదటిసారి శాసనసభకు పోటీ చేస్తుంటే కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ ప్రవేశం ఆశ్చర్య కరంగా మారింది. మధ్యలో కొద్ది మాసాలు మినహా పద్దెనిమిదేండ్ల నుంచి చౌహాన్ అధికారంలో వున్నారు గనక ప్రభుత్వ వ్యతిరేకత బాగా వుంది. గతంలో మోడీకి ప్రత్యామ్నాయంగా పరివార్ వర్గాలు మాట్లాడిన చౌహాన్ పేరు ఇప్పుడు ఆఖరి జాబితాలో గాని చూపిం చుకోలేకపోయారు. ముగ్గురు కేంద్ర మంత్రులు, ఏడుగురు ఎంపీలను కూడా బీజేపీ రంగంలోకి దిం పింది. చౌహాన్ తమ తదుపరి సీఎం అని బీజేపీ చెప్ప డం లేదుగాని ఆయన మాత్రం తాను ఫీనిక్స్‌పక్షిలా పైకి లేస్తానని ప్రకటిస్తున్నారు. మరోవైపు ఆయన ప్రభుత్వం 50శాతం కమీషన్ సర్కార్ అని కమల్‌నాథ్ దెప్పిపొడుస్తున్నారు. పట్వారీల నియామకం, మహా కాల్ లోక్‌నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ వంటివి కుంభకోణాలు వున్నాయి. గతంలోని వ్యాపాం ఆరో పణలు వెంటాడుతూనే వున్నాయి. 70శాతం పైగా ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ రాష్ట్రంలో వర్షాభావం, గిట్టుబాటు ధరలు, దిగుబడి తగ్గుదల పెద్ద సవాళ్లుగానే వున్నాయి. రాష్ట్రంలో 47 గిరిజన స్థానాలున్నాయి. అంటే 20శాతం. 2018లో వీటిలో 31 కాంగ్రెస్‌నే గెలిపించాయి. తిరిగి అక్కడ పుంజుకో వాలని బీజేపీ తంటాలు పడుతున్నా ఈ మధ్య ఆది వాసిపై బీజేపీ నాయకుడు మూత్ర విసర్జన చేసిన ఘటన తీవ్ర నిరసనకు కారణమైంది. మధ్యప్రదేశ్, రాజ స్థాన్‌లలో కొత్తతరం నాయకులను సృష్టించు కోవడం కోసం ఇదంతా జరుగుతున్నదని ఆ పార్టీ చెబుతోంది. రాష్ట్రాల్లో బలమైన నాయకుల పట్టు తగ్గించి మోడీ నేరుగా నడిపించడమనే వ్యూహం కూడా ఇందులో వుంది.

చత్తీస్‌గఢ్

చత్తీస్‌గఢ్‌లో గతసారి ఎన్నికైన భూపేంద్రసింగ్ బహేల్ ప్రభుత్వం ఐదేండ్లు కొనసాగింది. బహేల్‌కు రైతుపక్షపాతి అనే పేరున్నా సమస్యలు కూడా చాలా వున్నాయి. మూడుసార్లు ఎన్నికైన రమణ్‌సింగ్‌ను ఓడించారనే పేరున్నా కాంగ్రెస్‌లో అంతర్గత సవాళ్లు తక్కువ కాదు. టిఎస్ సింగ్‌దేవ్ పార్టీలో మరో నాయ కుడుగా ముందుకొస్తున్నారు. హిందూత్వ తరహాను ఏదో మేరకు భూపేంద్ర వ్యూహాత్మకంగా అమలు చేసా రనే విమర్శ కూడా వుంది. ఆయన ఒబిసి కావడం, చత్తీస్‌గఢ్ ఆత్మగౌరవ నినాదం కలసి వస్తాయని కాంగ్రెస్ ఆశిస్తున్నది. ఎమ్మెల్యేలపై వ్యతిరేకత కూడా ప్రభావం చూపిస్తుంది. బీజేపీకి రమణ్‌సింగ్ ఏకైక ఆధారం కాగా హిందూత్వ మాత్రమే ప్రచారాయు ధంగా వుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అయితే చత్తీస్ గఢ్‌లో మౌలిక సదుపాయాలు ఇన్‌ఫ్రా నిర్మాణం సాధ్య మనేది ఆ పార్టీ కీలక నినాదం. సర్వీస్ కమిషన్ అక్ర మాలపై ఆరోపణలు హైకోర్టు దాకా వెళ్లడం, లిక్కర్ స్కాం వంటి వాటిని బీజేపీ ప్రధానంగా ప్రచారంలో పెట్టింది. వరికి గిట్టుబాటు ధర విషయంలో వాగ్దాన భంగం, దక్షిణ బస్తర్ ఉత్తరాన సుర్గూజా ప్రాంతం బొగ్గుగనుల ప్రాంతం వంటి చోట్ల పర్యావరణం, గిరిజన సంక్షేమం, తీవ్రవాదం రాష్ట్రంలో కీలకాంశా లుగా వున్నాయి.

మిజోరం

మిజోరం జోరాంతంగ మిజో నేషనల్ ఫ్రంట్‌కు చెందిన వారు. పదిహేనేళ్ల విరామం తర్వాత 2018లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. మాజీ ఉగ్రవాద నాయకుడు లాల్‌తంగా సన్నిహితుడైన జోరాం తంగకు మిజోజాతీయత గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటారు. మయన్మార్, బంగ్లాదేశ్‌ల నుంచి ఇటీవల మణిపూర్ నుంచి వచ్చిన శరణార్థుల సమస్యలను పరిష్కరించడం ఆయన విజయాలుగా చెప్పుకుంటారు. తనపైన వున్న అవినీతి కేసుల నుంచి స్థానిక కోర్టులలో బయిటపడ గలిగారు. ఈ అంశమే ఆయుధంగా దెబ్బతీయాలని ప్రతిపక్ష జోరం పీపుల్స్ మూమెంట్(జెడ్‌పిఎం) నాయ



> **ఏపీ, తెలంగాణల విభజన సమస్యలను పరిష్కరించక పోగా జటిలం చేసి ప్రయోజనం పొందాలనుకోడం బీజేపీ రాజకీయ కుటిలత్వం. బీజేపీ మత రాజకీయాలకు బొమ్మ బొరుసుగా మజ్లిస్ కూడా అక్కడ తన ప్రభావం చూపిస్తుంది గనక మరింత అప్రమత్తత అవసరం. తన సంక్షేమ పథకాలు, తెలంగాణ సెంటిమెంట్ గట్టెక్కిస్తుందని బీఆర్ఎస్ భావిస్తుండగా కర్నాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని కాంగ్రెసు నమ్మకంగా వుంది. సర్వేలు ఏం చెప్పినా తెలంగాణ ఎన్నికల పోరాటం తీవ్రంగానే వుంటుంది. దక్షిణ భారతంలో బీజేపీ, దాని అనుకూల శక్తులు కాలూనకుండా అడ్డుకోవడం కీలకమవుతుంది.**

కుడు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన మాజీ ఐపిఎస్ లాల్‌దుమోహ భావిస్తున్నారు. లాల్ తన్వాలా నాయ కత్వంలో కాంగ్రెస్ 1984 నుంచి 2013 వరకు వరస గా విజయాలు సాధించింది, మాజీ ఆర్థికమంత్రి లాల్ సవాలా ప్రస్తుతం కాంగ్రెస్‌కు నాయకత్వం వహిస్తున్నారు.


తెలంగాణ

తెలంగాణ ఎన్నికల్లో తామే వస్తామని బీజేపీ మొదట చాలా హడావుడి చేసిన బీజేపీ మునుగోడు దెబ్బ తర్వాత తోకముడిచింది. అప్పుడు దానిపై తీవ్ర విమర్శలు చేసిన బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ తర్వాత కాలంలో ఆ తీవ్రత తగ్గించడం, బీజేపీ 'ఇండియా'కి సమదూరమని ప్రకటించడం రాజకీయ సందేహాలకు కారణమైంది. ఆయన కుమార్తె ఎంఎల్‌సి కవితపై ఢిల్లీ లిక్కర్ కేసులో నవంబర్ వరకూ ఊరట లభించింది. ఇప్పటికీ కేటీఆర్, హరీశ్‌రావు వంటివారు బీజేపీపై నిప్పులు కక్కుతున్నా ఆ సందేహాలు తొలగి పోవడం కష్టమే. ఈ మధ్యనే మోడీ సభల్లో కేసీఆర్ ఒక దశలో ఎన్‌డిఎలోకి వస్తానని అనుమతి కోరితే తాను తిరస్కరించానని చెప్పారు. దాన్ని ఖండిస్తూ వారి నాయకుడు ఎంపీ లక్ష్మణ్ తమ దగ్గరకు వచ్చినట్టు కేటీఆర్ చెప్పారు. మొత్తానికి తెరవెనక రాజకీయాలు చాలా నడిచినట్టు మాత్రం ప్రజలకు అర్థమైంది. ఏది ఏమైనా కాంగ్రెస్ రాకూడదని కోరుకుంటున్న బీజేపీ నేతలు మతపరమైన ప్రసంగాలు చేస్తూ ఉద్రిక్తత పెంచుతున్నారు. కొన్ని సర్వేల్లో కాంగ్రెస్‌కు అను కూలంగా వస్తున్నా పోటీ తీవ్రంగానే వుండ బోతున్నది. వామపక్షాలతో సీట్ల సర్దుబాటు చర్చల సంకేతాలు పంపిన కేసీఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితా ప్రక టించి అది ముగిసిపోయిందని చెప్పడం విమర్శ లకు గురైంది. ప్రస్తుతం కాంగ్రెస్ వామపక్షాల మధ్య కొన్ని చర్చలు జరిగినా సీట్ల విషయం ఖరారుకాలేదు. కాంగ్రె స్‌కు సహజసిద్ధమైన అంతర్గత కలహాలు, సామాజిక వర్గాల అలకలు కొనసాగుతున్నాయి. తెలుగు వారుగా తెలంగాణ పరిస్థితి ఇంకోసారి మరింత వివరంగా మాట్లాడుకోవాల్సి వుంటుంది. అయితే ఇటీవల ఏపీ రాజకీయాల ప్రభావం తెలంగాణపై అధికంగా కని పిస్తున్నది. ఇక్కడి నాలుగు ప్రాంతీయ పార్టీలనూ గుప్పి ట్లో పెట్టుకున్న బీజేపీ చంద్రబాబు అరెస్టును అవ కాశంగా తీసుకుని టీడీపీని తన వలయంలో చేర్చుకు న్నది. ఏపీలో చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో మరీ ముఖ్యంగా ఐటి కారిడార్‌లో నిరసనలు అనుమతించ బోమని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నెమ్మదిగా ఇది కులం కోణం తీసుకున్నట్టు కనిపిస్తోంది. ఆ సామాజిక వర్గం ఓట్లు అండదండలు కాంగ్రెస్‌కే వుంటాయని కథనాలు రావడంతో బీఆర్ఎస్ కూడా వ్యూహం మార్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ మంత్రులు కూడా బాబుకు అనుకూలంగా ప్రకటనలు చేశారు.

తెలంగాణలో రాజకీయ ఆర్థిక సమస్యలు చాలా వున్నా కొన్నిశక్తులు ఉద్దేశపూర్వకంగా కుల మత విభజ నలే వ్యూహాలుగా ముందుకు తెస్తున్నాయి. హిందూత్వ రాజకీయానికి దూషణలు, దుర్భాషలు జోడించి రెచ్చి పోయిన బండి సంజయ్ స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని చేశాక కొత్త ఎత్తుగడలు మొదలెట్టారు. చంద్రబాబు అరెస్టుపై లోకేష్‌ను హెూం మంత్రి అమిత్‌షాతో కూర్చోబెట్టి ఇరువైపులా పురంధ రేశ్వరి కిషన్‌రెడ్డి వుండటం అందులో భాగమే. ఎన్డీయే లో చేరాలని ఉబలాటపడిన టీడీపీని రానివ్వని బీజేపీ ఇప్పుడు తన అవసరానికి ఇన్ని విన్యాసాలు చేస్తోంది.

సీపీఐ(ఎం) ఇప్పటికే స్పష్టం చేసినట్లు టీడీపీ కోరుకుంటే బీజేపీతో చేరవచ్చు గానీ మతతత్వం, ఏపీకి చేసిన అన్యాయం, రాష్ట్రాల హక్కులపై దాడి వంటి విషయాలను విస్మరించి కేంద్ర బీజేపీని తీర్పరిగా చేయడం పొరబాటవుతుంది. ఏపీలో తమ అవసరా లను బట్టి తెలంగాణలో బీజేపీకి మద్దతు ఆఫర్ చేయడం జనసేన, టీడీపీల వ్యూహంగా వుంది. ఏపీ, తెలంగాణల విభజన సమస్యలను పరిష్కరించకపోగా జటిలం చేసి ప్రయోజనం పొందాలనుకోడం బీజేపీ రాజకీయ కుటిలత్వం. బీజేపీ మతరాజకీయాలకు బొమ్మ బొరుసుగా మజ్లిస్ కూడా అక్కడ తన ప్రభావం చూపిస్తుంది గనక మరింత అప్రమత్తత అవసరం. తన సంక్షేమ పథకాలు, తెలంగాణ సెంటి మెంట్ గట్టెక్కి స్తుందని బీఆర్ఎస్ భావిస్తుండగా కర్నాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని కాంగ్రెసు నమ్మకంగా వుంది. సర్వే లు ఏం చెప్పినా తెలంగాణ ఎన్నికల పోరాటం తీవ్రం గానే వుంటుంది. దక్షిణ భారతంలో బీజేపీ, దాని అను కూల శక్తులు కాలూనకుండా అడ్డుకోవడం కీలకమవుతుంది. ■

సర్వేలు



"ఏమిటి రామయ్యా ఇంటి ముందు కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్నావు" అంటూ వచ్చాడు రాజయ్య.

"ఆ ఏముందీ ! సర్వే చేయటానికి ఎవరూ రాలే దేమిటా? అని ఆలోచిస్తున్నాను" అన్నాడు రామయ్య.

"ఏమిటి మీ పొలం సర్వే చేయిస్తున్నావా? నాకు చెబితే నేనూ చేయించేవాడిని కదా ! అన్నాడు రాజయ్య

"నా పొలం సర్వే చేయించటం లేదు. ఎన్నికల సర్వేలు చేస్తున్నారు కదా! మన వద్దకు వచ్చి ఏదో అడు గుతారు కదా ఆ సర్వే" అన్నాడు రామయ్య.

"అలాంటి సర్వేలు ఇప్పుడెవరు చేస్తు న్నారు? అంతా వాట్సాప్, ఫేస్‌బుక్‌లోనే జరిగిపోతుంది. అంతే!" అన్నాడు రాజయ్య.

"మరి నాకు ఫేస్‌బుక్ లేదు కదా ! వాట్సప్ కూడా నేను వాడను. మరి నాలాంటి వాళ్ళ పరిస్థితి ఏమిటి?" అన్నాడు రామయ్య.

"నీకు ఎవరైనా ఫోన్లు చేసి, ఎవరికి ఓటు వేస్తావ్ అని అడిగారా?" అన్నాడు రాజయ్య

"ఏదో రెండు మూడు ఫోన్లు వచ్చాయి!" అన్నాడు రామయ్య.

"అందులో ఏమేమి అడిగారు?" అన్నాడు రాజయ్య.

"ఈసారి ఫలానా పార్టీకి, ఫలానా కాండిడేట్‌కి ఓటు వేస్తావా? అంటూ ఒక్కొక్కరు ఫోన్‌లో ఒక్కో పార్టీ గురించి అడిగారు!" అన్నాడు రామయ్య.

"దానికి నువ్వేమన్నావు?" అన్నాడు రాజయ్య,

ఆ పార్టీకే ఓటెందుకు వేయాలి అని అడిగాను!" అన్నాడు రామయ్య.

"దానికి వాళ్ళేమన్నారు?"అన్నాడు రాజయ్య.

"మనం 80 శాతమన్నా! మన మోదీ టీ20 సభలు జరిపారన్నా అందుకే ఓటు వెయ్యాలన్నా. అని ఒకరు, మన తెలంగాణ కనీవినీ ఎరుగని అభివృద్ధి సాధించింది. కనుక పులిలాంటి కేసీఆర్‌కి ఓటు వేయా లని మరొకరు, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ఇంకొ కరు అడిగారు" అన్నాడు రామయ్య.

'ఇదంతా సర్వేలో భాగమే కదా!" అన్నాడు రాజయ్య

"మొత్తం విను రాజన్నా ! మన 80 శాతం పై గ్యాస్ బండ ధర పెరి గిందని, ఏడాదికి రెండు కోట్లు ఉద్యో గాలు ఇస్తామని అన్నారు కదా! ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు, అందులో మన 80 శాతం హిందువులకి ఎన్ని ఇచ్చారు అని అడిగాను.! కాని వాటికి సర్వే చేస్తున్న వారు సమాధానం చెప్పలేదు.!" అన్నాడు రామయ్య.

"మరి ఇంకో సర్వేకు ఏమి చెప్పావు!" అన్నాడు రాజయ్య నవ్వుతూ.

'దళితులకు మూడెకరాల భూమి ఇస్తా మంటరి కదా! ఎంత మందికి పంచారు? ఆశాలు, అంగన్‌వాడీలు, గ్రామ సేవకులు మాకు జీతాలు పెంచండి మహాప్రభో అంటూ రోడ్ల మీద ధర్నాలు చేస్తున్నారు! తెలంగాణా వస్తే ధర్నాలే ఉండవంటిరి ! మరి ధర్నా లేని ఊరు గాని, ధర్నా జరగని రోజుగాని లేదు కదా. ఇదేనా కనీవినీ ఎరుగని అభివృద్ధి!" అని అడిగాను దానికి సమాధానం చెప్పలేదు! అన్నాడు రామయ్య

ఈసారి రాజయ్య గట్టిగా నవ్వాడు.

"ఎందుకు నవ్వుతావు"! అన్నాడు రామయ్య.

"నేనడిగింది తమషాగా అన్పించిందా?" అన్నాడు రామయ్య.

"ఇందులో తమాషా ఏమీ లేదు! అయితే సర్వేలో ఎవరు గెలుస్తారో తెలుసుకునేందుకు ప్రశ్నలు వేస్తారు! కావి నీవే ప్రశ్నలు వేశావు ! అందుకే నవ్వు వచ్చింది!" అన్నాడు రాజయ్య.

"ఎవరు గెలుస్తారో తెలుసుకునేందుకు సర్వే చేశారు, నిజమే. కాని ఎవరైనా గెలవాలన్నా, ఓడాలన్నా నా ఓటు ముఖ్యం కదా!" అన్నాడు రామయ్య..

"నీ ఓటు ముఖ్యమైనందు వల్లనే నిన్ను సర్వే చేస్తున్నారు!" అన్నాడు రాజయ్య.

"అదీ అసలు సంగతి! నా ఓటు ముఖ్యమైనపుడు, నన్ను సర్వే చేసినపుడు, నా ప్రశ్నలకి సమాధానం చెప్పాలి. కాని, నన్నే ప్రశ్నలు అడిగితే ఎట్లా?" అన్నాడు రామయ్య.

రాజయ్యకు ఏమీ అర్థం కాలేదు!

"ఇందులో గడ్బడ్ ఏమీ లేదు! ఎన్నికల్లో నా ఓటు కావాలని అనుకుంటే, ఎన్నికల కన్నా ముందు అంటే ఐదేండ్లు నా కోసం ఈ పార్టీలు ఏం చేశాయని వారు



> **"ఇది తప్పొప్పుల సమస్య కాదు! ఓటర్ల కష్ట సుఖాల సర్వేలు, వాటి ఫలితాల గురించి పాలక పార్టీలు పట్టించుకోవు. కానీ తాము అధికారంలోకి రావటానికి మాత్రం సర్వేల మీద సర్వేలు చేయించుకుంటున్నాయి. అధికారం మీద ఉన్న శ్రద్ధ ఓటర్ల మీద లేదంటాను! నువ్వేమంటావు!" అన్నాడు రామయ్య.**

చెప్పుకుంటే చాలదు. వారు ఏం చేశారు! ఆ చేసినదాని వల్ల నాకు జరిగిన ప్రయోజనం ఏమిటీ? ఒక ఓటరుగా నేను సంతృప్తి చెందానా...లేదా? అన్న విషయాలు సర్వేలో అడగాలి కాని, ఫలానా పార్టీకి ఓటు వేస్తావా? ఫలానా క్యాండేటుకు ఓటేస్తావా? ఫలానా మతానికి, ఫలానా కులానికి ఓటేస్తావా? అని సర్వే చేస్తే ఎట్లా?" అడిగాడు రామయ్య.

నిజమేనన్నట్లు రాజయ్య తల ఊపాడు.

"సర్వే ఎన్నికల ముందు చేయటం కాదు! ప్రతి ఏడాది చేయాలి. ఆ సర్వేలో నీకు ఉపాధి ఉందా? ఉంటే కూలి ఇస్తున్నారా? పెరిగిన ధరలకు తగినట్లు కూలి పెంచుతున్నారా? రైతులకు గిట్టుబాటు ధర అందుతుందా? నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకు తున్నవా? దొరికితే ఉద్యోగభద్రత ఉందా? కార్మికులకు, ఉద్యోగులకు హక్కులు అమలు అవుతున్నాయా? అమ లుచేయని యజమానులపై చర్యలు ఉన్నాయా? మహి ళలకు భద్రత ఉందా? ఇలాంటివి సర్వే చెయ్యాలి!" అన్నాడు రామయ్య.

"ఇలాంటి సర్వేలు కొన్ని సంస్థలు చేసి ఫలితాలు ప్రకటిస్తుంటాయి కదా!" అన్నాడు రాజయ్య.

"కాని ఆ సర్వేలను ఎవ్వరూ పట్టించుకోరు. కొందరు కష్టజీవుల పక్షపాతులైన మేధావులు మాత్రం ఆ లెక్కల గురించి మొత్తుకుంటారు! కాని ప్రభుత్వాలు ఏనాడైనా పట్టించుకున్నాయా? గతంలో ఎన్నికలపై సర్వేలు కొన్ని సంస్థలు జరిపేవి! ఇప్పుడు పార్టీలే డబ్బు లిచ్చి సర్వే చేయించుకుంటున్నాయి!" అన్నాడు రామయ్య

"అందులో తప్పేముంది?" అడిగాడు రాజయ్య.

"ఇది తప్పొప్పుల సమస్య కాదు! ఓటర్ల కష్ట సుఖాల సర్వేలు, వాటి ఫలితాల గురించి పాలక పార్టీలు పట్టించుకోవు. కానీ తాము అధికారంలోకి రావటానికి మాత్రం సర్వేల మీద సర్వేలు చేయించుకుంటున్నాయి. అధికారం మీద ఉన్న శ్రద్ధ ఓటర్ల మీద లేదంటాను! నువ్వేమంటావు!" అన్నాడు రామయ్య

" 100శాతం కరెక్ట్" అన్నాడు రాజయ్య.

- ఉషాకిరణ్ ■

చెప్పేవాడు.. వినేవాడు..

'చెప్పేవాడికి వినేవాడు లోకువ' అంటారు పెద్దలు. తెలంగాణ ఉద్యమ సమయంలో, వైఎస్సార్ సీఎంగా ఉండగా గులాబీ బాస్ చెప్పిన మాటలు గుర్తు చేసుకుంటే ఈ నానుడి గుర్తుకు రాక మానదు. అప్పట్లో వైఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ రెండోసారి (2009లో) అధికారంలోకి వచ్చింది. దీంతో అప్పటి ప్రధాన ప్రతిపక్షం సైకిల్ పార్టీతో పాటు కారు పార్టీలో దిగ్గజాలుగా ఉన్న సీనియర్లు, ట్రబుల్ షూటర్లుగా ఉన్న వారు సైతం వైఎస్‌తో భేటీ అయ్యారు. సెకండ్ టైమ్ విక్టరీ సాధించిన రాజశేఖరుడిని పూలదండలతోనూ, పొగడ్తలతోనూ ముంచెత్తారు. ఆయనతో సుదీర్ఘ మంతనాలు జరిపారు. ఆ క్రమంలో వారందరూ, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ పార్టీ నుంచి పలువురు 'అభయ హస్తం' అందుకునేందుకు రెడీ అయ్యారు. ఒక మంచి ముహూర్తం కోసం వేచి చూస్తున్నారు. ఈ విషయం కారు సారుకు తెలిసింది. అంతే ఒంటికాలి మీద శివాలెత్తిన ఆయన... 'ఏం రాజశేఖరరెడ్డీ.. మా పార్టీ అంటే ఏమనుకుంటున్నవ్..? ఫిరాయింపుల్ని ప్రోత్సహిస్తావ్..? నువ్వు ఇట్ల జేస్తే తెలంగాణ, ఇక్కడి ప్రజలు ఊరుకుంటరనుకున్నవా..? చీరి చింతకడ్తరు జనాలు.. జాగ్రత్త. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి నువ్వు జేయాల్సిన పని ఇదేనా..? ఖబర్దార్...' అంటూ ఆనాటి సీఎం మీద అగ్గిమీద గుగ్గిలమయ్యారు. కాలం గిర్రున తిరిగింది. దాదాపు పద్నాలుగేండ్లు గడిచిపోయాయి. ఈ కాలంలో తెలంగాణ వచ్చింది. గులాబీ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం పదేండ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన జంప్ జిలానీలు, ఫిరాయింపులను చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు. 2014 నుంచి 2018 వరకూ, ఆ తర్వాత ఇప్పటి వరకూ కాంగ్రెస్, టీడీపీ, ఇతర పార్టీల నుంచి 'గులాబీ తీర్థం' పుచ్చుకుంటున్న వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అయితే ఇక్కడ సగటు ఓటరు మెదళ్లలో మెదిలేది ఒకే ఒక్క ప్రశ్న...'ఆనాడు రాజశేఖరరెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహించారు, మన సారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శభాష్.. బాగానే ఉంది. కానీ ఈనాడు అదే తెలంగాణలో ఫిరాయింపులు, వలసలను ప్రోత్సహిస్తున్నదెవరు..? తద్వారా ప్రతిపక్షాలను బలహీనపరుస్తున్నదెవరు...? మనం ఇప్పుడు ఎవరి మీద కోపం వెళ్లగక్కాలే...?' జర మీరైనా సమాధానం చెప్పి పుణ్యం కట్టుకోండి...

- బి.వి.యన్.పద్మరాజు

ఏందయ్య ఇది..?

'ఏందయ్యా.. ఇది... నేనేడ జూశ్లే...' నెల్లూరు యాసలో ఫేమస్ అయిన ఈ డైలాగ్ ఇప్పుడు వైరలవుతోంది. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య.. కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌ను చేరుతున్న క్రమంలో ప్రతి ఒక్కరూ ఇదే డైలాగ్‌ను కొడుతున్నారు. దశాబ్దాల తరబడి కాంగ్రెస్‌లో ఉండి, ఓ వెలుగు వెలిగిన ఆయన ఎమ్మెల్యే, మంత్రి పదవులను కూడా అనుభవించారు. ఆఖరికి పీసీసీ అధ్యక్ష పీఠాన్ని కూడా అధిరోహించారు. ఇప్పుడు 'ముసలితనానికి దసరా పండుగ' అన్నట్టు అధికార పార్టీ పంచన చేరటాన్ని కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు సాధారణ జనాలు సైతం జీర్ణించుకోలేక పోతున్నారు. 'బీసీలకు హస్తం పార్టీలో అన్యాయం జరిగింది...' అంటూ ఆయనెత్తుకున్న రాగాన్ని కూడా ఎవరూ వినిపించుకోవటం లేదు. అంటే మీకు టిక్కెట్ ఇస్తే.. బీసీలకు న్యాయం జరిగినట్టు, ఇవ్వకపోతే వారికి అన్యాయం జరిగినట్టా..? అంటూ నెటిజన్లు పొన్నాల మీద సెటైర్లు విసురుతున్నారు. మరి ఈ ప్రశ్నలకు మాజీ మంత్రి ఏం సమాధానం చెబుతారో..?

-కేఎన్ హరి

పవరా? మజాకా?

'పవర్'లో ఎంత పవర్ ఉందో ఏమోగానీ అది లేకుండా క్షణం కూడా ఉండలేకపోతున్నారు. పవర్ కోసం ఎంత దూరమైనా వలసపోతున్నారు. ఎక్కడైతే పదవి సునాయసంగా దొరుకుతుందో అన్ని వదిలి అక్కడికి సిగ్గు లేకుండా పోతున్నారు. 'ఎవరేమనుకుంటే నాకేంటి సిగ్గు' అన్నట్టు...ఎన్నికల వేళ ఎక్కడ చూసిన ఇలాంటి దృశ్యాలు సాక్షాత్కరిస్తున్నాయి. ఇన్నాళ్లు సొంత పార్టీ ఇచ్చిన గుర్తింపు గౌరవం, పదవులు సైతం బలాదూర్ అంటున్నారు. ఓ పార్టీలో టికెట్ దక్కకపోతే ఇక జీవితమే లేదన్నట్టు ఊగిపోతున్నారు. ఫలానా పార్టీ టికెట్ ఇవ్వలేదా? వెంటనే మరోపార్టీలోకి వెళ్లి కండువా కప్పుకుని యమదర్జాగా తిరుగుతున్నారు. నిన్న గులాబీ కండువా? నేడు కషాయం కండువా? ఎల్లుండి మూడు రంగుల కండువా? రంగు ఏదైనా పవరే ముఖ్యం. కాంగ్రెస్‌లో ఉండి బీఆర్ఎస్‌పై విమర్శలు, బీజేపీలోకి పోయి బీఆర్ఎస్‌పై విమర్శలు. మళ్లి వాటిని సమర్థించుకోవడానికి కూడా సిగ్గు పడటం లేదు. ఇలాంటి నేతలను చూసి కప్పలు సైతం సిగ్గు పడుతున్నాయి. ఇక్కడి నుంచి అక్కడికి, అక్కడి నుంచి ఇక్కడి ఎగురడం వాటి సహజ గుణం. ఈ నాయకులు మమ్మల్ని మించిపోయారు అని నవ్వుకుంటున్నాయి. పదవి, పవర్ వచ్చేదాక కూడా ఓపిక పట్టడం లేదు. రాజకీయ విలువలు లేవు. సిద్ధాంతాలు అంతకన్నా కనపడవు. ప్రజా సమస్యలు పట్టవు. పార్టీ మారితే ప్రజలు ఏమనుకుంటారోనన్న సోయి కూడా లేదు. ఆ పార్టీలోకి పోతే నాకేం వస్తుంది. నా కుటుంబానికేం వస్తుంది. అనేదే తప్ప... వేరే ధ్యాసే లేదు. అందుకే రాత్రికి రాత్రి కండువాలు మార్చు కుంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది ఇంకేన్నీ చిత్రాలు చూడాల్సి వస్తుందో?

- గుడిగ రఘు

బాబు బ్యారక్‌లో టవర్ ఏసీ

● అధికారులను ఆదేశించిన ఏసీబీ కోర్టు



రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితుల రీత్యా టవర్ ఏసీ ఏర్పాటు చేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. చంద్రబాబు ఆరోగ్యంపై విజయవాడ ఏసీబీ కోర్టులో శనివారం సాయంత్రం హౌస్ మోషన్ పిటిషన్‌ను ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేశారు. సిద్ధార్థలూత్రా, జి. సుబ్బారావు ఆన్‌లైన్‌లో వాదనలు వినిపించారు. ఆయన ఛాతీ, చేతులు, మెడ, గడ్డం, వీపు తదితర శరీర భాగాల్లో దద్దుర్లు, స్కిన్ అలర్జీ ఉన్నట్లు గుర్తించి. చల్లని వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ జీజీహెచ్ వైద్యులు ఇచ్చిన నివేదికను వారు న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి వైద్యుల సూచనకు అనుగుణంగా చంద్రబాబు బ్యారక్‌లో చల్లదనం ఉండేలా టవర్‌ఏసిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జైలులో చంద్రబాబుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. జైలులో ఏసి పెట్టేందుకు నిబంధనలు ఒప్పుకోవని, కోర్టు ఆదేశిస్తే చూస్తామని జైళ్లశాఖ డిఐజి రవికిరణ్ చెప్పిన విషయం తెలిసిందే.

జైలు వద్ద ఉత్కంఠ

శనివారం ఉదయం నుండి జైలు వద్ద ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. చంద్రబాబు ఆరోగ్యంపై మీడియాలో వార్తలు రావడం, వైద్యులు ఇచ్చిన నివేదిక వెల్లడి కావడం, ఈ విషయాన్ని బాబు తరపు లాయర్లు కోర్టు దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించడం తదితర అంశాల్లో జైలు అధికారుల్లో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు శనివారం ములాఖత్‌కు వచ్చిన బాబు కుటుంబ సభ్యులు జైలు అధికారుల తీరు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. జైళ్లశాఖ డిఐజి రవికిరణ్‌తో లోకేష్ వాగ్వివాదానికి దిగినట్లు సమాచారం, చంద్రబాబు అస్వస్థత రీత్యా ప్రత్యేక సదుపాయాలు అవసరమని వైద్యులు సూచించినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించినట్లు తెలిసింది. . తన తల్లి నారా భువనేశ్వరి, టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి చంద్రబాబుతో లోకేష్ సోమవారం ములాఖత్ అయ్యారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకూ ములాఖత్ జరిగింది. ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడకుండా లోకేష్, భువనేశ్వరి వెళ్లిపోయారు. కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికలపై చంద్రబాబుతో చర్చించినట్టు తెలిపారు.

పరిశీలించిన వైద్యబృందం

ఈ పరిణామాల నేపథ్యంలో జైలు అధికారుల విజ్ఞప్తితో డాక్టర్ శివకుమార్ నేతృత్వంలో ఐదుగురు వైద్యుల బృందం చంద్రబాబుకు శనివారం మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం జైలు కాన్ఫరెన్స్ హాలులో జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శివకుమార్ వివరాలను వెల్లడించారు. చంద్రబాబుకు సుగర్, బిపి, ఊపిరితిత్తులు, టెంపరేచర్ తదితర పరీక్షలన్నీ నార్మల్‌గా ఉన్నట్టు తెలిపారు. కేవలం చర్మ సంబంధిత సమస్య మాత్రమే ఉందని చెప్పారు. ఆయన తీసుకుంటున్న ఆహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 67 కేజీల బరువు ఉన్నారని చెప్పారు. ఎండవేడిమి కారణంగా డీహైడ్రేషన్ సహజమని, చెమట ఎక్కువగా పట్టడడంతో రాషెస్ వస్తుంటాయని తెలిపారు. చల్లని వాతావరణం అవసరమని జైలు అధికారులకు సూచించామని తెలిపారు

అదానిఎయిర్‌పోర్టులపై కేంద్రం దర్యాప్తు
కంటితుడుపు చర్య : కాంగ్రెస్



న్యూఢిల్లీ : అదాని గ్రూపునకు చెందిన రెండు ఎయిర్‌పోర్టుల ఆర్థిక లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (ఎంఐఎఎల్), నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (ఎన్‌ఎంఐఎఎల్) యొక్క ఆర్థిక లావాదేవీలను, ఇతర ముఖ్యమైన పత్రాలను అందచేయాలని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అదాని గ్రూపు సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని ఆ గ్రూపునకు చెందిన అదాని ఎంటర్ ప్రైజెస్ స్వయంగా ధృవీకరించింది. ఈ మేరకు దేశంలోని పలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు ఆ సంస్థ రాసిన లేఖ శనివారం వెలుగులోకి వచ్చింది. 2017-18 నుండి 2021-22 ఆర్థిర సంవత్సరాల వరకు ఉన్న పూర్తిస్థాయి సమాచారాన్ని అందచేయాలని కేంద్ర ప్రభుత్వం కోరినట్లు ఈ లేఖలో అదాని సంస్థ తెలియచేసింది. కార్పొరేట్ మంత్రిత్వశాఖ. హైదరాబాద్ విభాగం నుండి తమకు ఆదేశాలు అందినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా కలకలం రేపిన హిండెన్‌బర్గ్ నివేదికలో అదాని గ్రూపు అక్రమాలను వివరంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. అనంతర పరిణామాల్లో భాగంగానే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను చేపట్టిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, కాంగ్రెస్ పార్టీ దీనిని కంటి తుడుపు చర్యగా కొట్టిపారేసింది. ఈ మేరకు ఆ పార్టీ నేత జైరామ్ రమేష్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. తన కార్పొరేట్ ముఖాన్ని కాపాడుకునేందుకే మంత్రిత్వశాఖను రంగంలోకి దించిందని, పి.ఆర్ మాయాజాలాన్ని మోడీ ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి అదాని అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఏం జరిగింది...?

ట్యాక్స్ హెవెన్‌ల ద్వారా భారీ మొత్తంలో పన్నులను ఎగవేశారని, అక్రమ పద్ధతులలో షేర్ విలువను భారీగా పెంచుకున్నారని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. యుపిఎ ప్రభుత్వ హయంలోనే అదాని అక్రమాలపై సెబి దర్యాప్తు ప్రారంభించిందని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ దర్యాప్తు ప్రక్రియ ఆగిపోయిందని కూడా హిండెన్‌బర్గ్ పేర్కొనడం అప్పట్లో కలకలం రేపింది. ఈ ఆరోపణలపై విచారణకు మే నెలలో సుప్రీంకోర్టు ఒక ప్యానెల్‌ను కూడా నియమించింది. ఈ నేపథ్యంలో గత వారంలో ప్రచురించిన ఒక కథనంలో అదాని గ్రూపుపై తమ దర్యాప్తును మధ్యలోనే ఎందుకు ఆపివేయాల్సివచ్చిందో వివరిస్తూ ఒక సమగ్ర నివేదికను సెబి అత్యున్నత న్యాయస్థానానికి సమర్పించనుందని రాయ్‌టర్స్ పేర్కొంది. ఫైనాన్షియల్ టైమ్స్ గురువారం ప్రచురించిన ఒక కథనంలో బొగ్గు దిగుమతుల్లో అదాని గ్రూపు చేసిన అక్రమాలను, భారతీయ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు అత్యధిక ధరలకు అంటకట్టిన తీరును వివరించింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) ఒక నివేదికలో అదాని కుటుంబ భాగస్వాములు ఆఫ్‌షోర్ ఫండ్లను వినియోగించి స్టాక్ మార్కెట్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారని పేర్కొన్నట్లు సమాచారం. వరసగా చోటుచేసు కుంటున్న ఈ పరిణామలు, త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాజా విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించి ఉంటుందన్న అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది.

మిజోరంలో కౌంటింగ్ తేదీ మార్చండి :

● అన్ని పార్టీల డిమాండ్



ఇంఫాల్ : క్రిస్టియన్ కమ్యూనిటీ ప్రాబల్యం ఉన్న మిజోరాంలో ఓట్ల లెక్కింపు తేదీని మార్చాలన్న డిమాండ్ మొదలైంది. బీజేపీ, కాంగ్రెస్, అధికార ఎంఎన్‌ఎఫ్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌కు అంగీకరించాయి. డిసెంబర్ 3న అంటే ఆదివారం ఓట్ల లెక్కింపు ఉంటుందని పార్టీలు చెబుతున్నాయి. ఆదివారం క్రైస్తవులకు పవిత్రమైన రోజు కాబట్టి కౌంటింగ్ తేదీని మార్చాలని కోరుతున్నాయి.. ఈ డిమాండ్‌పై అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి లేఖ కూడా రాశాయి. మిజో ప్రజలు ఆదివారాల్లో ప్రార్థనల్లో పూర్తిగా అంకితమవుతారని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో అన్ని రాజకీయ పార్టీలు, ఎన్జీవోల అధ్యక్షుల సంతకాలు కూడా ఉన్నాయి. మిజోరంలో ఆదివారం ఎలాంటి అధికారిక కార్యక్రమం నిర్వహించడం లేదని కూడా లేఖలో ప్రస్తావించారు. లేఖ పంపిన పార్టీల్లో అధికార ఎంఎన్‌ఎఫ్, బీజేపీ, కాంగ్రెస్, జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్, పీపుల్స్ కాన్ఫరెన్స్ ఉన్నాయి. ఈమేరకు ఎన్నికల సంఘానికి లేఖ పంపారు. రాష్ట్రంలోని ప్రముఖ చర్చిల సమూహం మిజోరాం కోహ్రాన్ హ్రూటుట్ కమిటీ (ఎంకేహెచ్‌సీ) కూడా కౌంటింగ్ తేదీని మార్చాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు లేఖ పంపింది.

40 మంది సభ్యులున్న మిజోరాం అసెంబ్లీకి నవంబర్ 7న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపును డిసెంబర్ 3న ఖరారు చేశారు. ఆదివారం క్రైస్తవులకు పవిత్రమైన రోజు అని, ఆ రోజు అన్ని పట్టణాలు, గ్రామాల్లో మతపరమైన కార్యక్రమాలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రాసిన లేఖలో ఎంకేహెచ్‌సీ పేర్కొంది.



మహ్మద్ సలీమ్‌కు చెక్కు అందచేస్తున్న రవీంద్రకుమార్ నాథ్

జీవిత పర్యంతం దాచుకున్న సొమ్ము మొత్తం పార్టీకే

● శతాధిక వయోధికుని సమున్నత ఆదర్శం

కొలకతా : జీవితకాలంలో తాను పొదుపు చేసుకున్న మొత్తం సొమ్మును ఒక శతాధిక వయోధకుడు మార్క్సిస్టు పార్టీకి అందజేసి సమున్నతమైన ఆదర్శనీయతను చాటారు. ఆయన పేరు కామ్రేడ్ రవీంద్ర కుమార్ నాథ్. వయస్సు అక్షరాలా నూటారెండేళ్లు. ఇంతటి సంపూర్ణవంతమైన జీవిత చరమాంకంలోనూ ఆయన శ్లాఘనీయమైన కృషి చేశారు. జీవిత పర్యంతం తాను దాచుకున్న సొమ్మును సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీకి అందజేసి మార్క్సిస్టు పార్టీ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు మహ్మద్ సలీంకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సృజన్ భట్టాచార్య, తదితర నాయకుల సమక్షంలో రవీంద్ర అందజేశారు. ఇలాంటి ఆదర్శప్రాయమైన ప్రోత్సహకాలు పార్టీని మరింత బలోపేతం చేస్తాయని ఈ సందర్భంగా సలీం పేర్కొన్నారు. రవీంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పాముకాటు మరణాలపై చర్యలేవి ?

● కేంద్రాన్ని ప్రశ్నించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

భువనేశ్వర్ : పాము కాటుతో సంభవిస్తున్న మరణాలపై, వాటిని నివారించేందుకు తీసుకుంటున్న చర్యలపై సవివరమైన నివేదికను అందచేయాల్సిందిగా జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) కేంద్ర, ఒడిషా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఏటా 58 వేలకు పైగా పాము కాటు మరణాలు నమోదవుతున్నాయని, వారిలో చాలామంది బాధితులకు సరైన నష్టపరిహారం కూడా అందడం లేదని పేర్కొంటూ మానవ హక్కుల లాయర్ రాధాకాంత్ త్రిపాఠి ఎన్‌హెచ్‌ఆర్‌సిని ఆదేశించారు. కోచింగ్ తరగతుల్లో నిద్ర పోతుండగా, పాము కాటుతో మృతి చెందిన విషయాన్ని త్రిపాఠి కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. కియోంజార్, కటక్ జిల్లాల్లో ఈ మరణాలు సంభవించాయి. ఒడిషాలో అన్ని విపత్తులకు సంబంధించిన మరణాల్లో పాము కాటు మరణాలు 40 శాతానికి పైగా వున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాము విషానికి విరుగుడు మందులు వుండకపోవడం ఇందుకు ప్రధాన కారణమన్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదైన పాము కాటు మరణాల్లో సగానికి సగం మరణాలు భారత్‌లోనే సంభవిస్తున్నాయన్నారు.

పరస్పర ఆధారిత ప్రపంచంలో ఏ అంశాన్నీ వేరుగా చూడలేం

● జి20 స్పీకర్ల సదస్సు ముగింపులో ఓం బిర్లా



న్యూఢిల్లీ : పరస్పర ఆధారిత ప్రపంచంలో ఏ సమస్యను, అంశాన్నీ వేరు చేసి చూడలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఇక్కడ జరుగుతున్న జి20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సులో ఆయన శనివారం మాట్లాడారు. పశ్చిమాసియా ఘర్షణలు, ఇతర భౌగోళిక, రాజకీయ అంశాలను నేతలు ఈ సదస్సులో చర్చించారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు శనివారంతో ముగిశాయి. చర్చల కోసం నిర్దేశించిన ఎజెండాను వీడి అనేక మంది సభ్యులు ప్రస్తుతం తలెత్తిన అంతర్జాతీయ పరిణామాలను చర్చించారు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న పలు సవాళ్ళను, ఆర్థికపరమైన అంశాలను వారు సుదీర్ఘంగా చర్చించారు. 'చాలామంది పశ్చిమాసియా ఘర్షణల గురించే మాట్లాడారు. కాగా కొంతమంది బహుళ వాదాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని, సరఫరా మార్గాలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను వారు చర్చించారు' అని ఓం బిర్లా తన ముగింపు ప్రకటనలో పేర్కొన్నారు. 'ఈ ప్రస్తావనలన్నింటినీ అత్యంత జాగ్రత్తగా పరిశీలించాను. నేడు పరస్పరాధారిత ప్రపంచంలో, మనం ఏ ఒక్క అంశాన్ని విడిగా, దేనికదే చూడలేం.' అని బిర్లా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ శాంతిని పెంపొందించేలా పార్లమెంటరీ దౌత్య పంథాను అనుసరించడం గురించి సదస్సులో ఆమోదించిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నట్లు స్పీకర్ తెలిపారు. సంఘర్షణలు, వివాదాల శాంతియుత పరిష్కారానికి తోడ్పాటునందించాలన్నారు. ఈ సంయుక్త ప్రకటన ఆమోదంతో జి-20 పార్లమెంటరీ స్పీకర్ల ప్రక్రియ మరింత బలోపేతమైందని బిర్లా పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, హరిత ఇంధనం, మహిళల నేతృత్వంలో అభివృద్ధి, డిజిటల్ ప్రభుత్వ మౌలిక సదుపాయాలపై మీ విలువైన ఆలోచనలు, సమాచారం మానవ సంక్షేమానికి హామీ కల్పించే జి-20 యంత్రాంగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడగలవని ఆశిస్తున్నట్లు చెప్పారు.



అనిల్ రావిపూడి

బాలకృష్ణ రూపంలో నాకు సరైన ఆయుధం దొరికింది

బాలకృష్ణ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌లో తెరకెక్కిన చిత్రం 'భగవంత్ కేసరి'. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించగా, శ్రీలీల కీలక పాత్ర పోషించారు. దసరా కానుకగా ఈనెల 19న విడుదల ఈ సినిమా కానున్న నేపథ్యంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి మీడియాతో ముచ్చటించారు.

■ ఇది నా మార్క్‌కి భిన్నంగా ఉండే సినిమా. నా గత సినిమాల్లో ఎమోషనల్ డ్రామా సీన్స్ కూడా చేశాను. అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ అవి నెక్స్ట్ లెవల్‌కి చేయలేదనే ఫీలింగ్ ఉంది. కంప్లీట్ హానెస్ట్ ఇంటెన్స్ డ్రామాతో ఓ సినిమా చేయాల నిపించింది. దానికి బాలకృష్ణ రూపంలో నాకు సరైన ఆయుధం దొరికింది. మంచి స్టార్ కాస్టింగ్, ప్రొడక్షన్ వాల్యూస్, కథ అన్నీ అద్భుతంగా కుదిరాయి. ఇది చాలా ఏళ్ళ గుర్తుండిపోయే సినిమా అవుతుంది.

■ ఈ సినిమాలో చాలా గోల్స్ ఉన్నాయి. అమ్మాయిని ఆర్మీకి పంపడంతో పాటు అమ్మాయిని స్ట్రాంగ్ ఎలా చేయాలనే క్యారెక్టరైజేషన్ ఉంటుంది. అమ్మాయికి జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల వలన ఎలా వీక్ అయ్యింది? ఎలా స్ట్రాంగ్ చేయాలి? దాని బ్యాక్‌డ్రాప్ గోల్ ఆర్మీని తీసుకున్నాం. 'అమ్మాయిని ఒక సింహంలా పెంచాలి' అనే అండర్ లైన్ బ్యూటీఫుల్ కంటెంట్ ఉంది. ఇప్పుడు అమ్మాయిలు ఆర్మీలో చేరుతున్నారు. భవిష్యత్‌లో వార్‌లోనూ భాగమౌతారు. ఎవరూ టచ్ చేయని పాయింట్, కొంచెం స్ఫూర్తిని ఇచ్చేలా కూడా ఉంటుంది.

■ తెలంగాణ యాసలో ఒక ముక్కుసూటి తనం ఉంటుంది. అది బాలకృష్ణ వ్యక్తిత్వానికి దగ్గరగా ఉంటుంది. ఇందులో చాలా డైలాగ్స్ ఆయన నేచర్‌కి దగ్గరగా ఉంటాయి. డైలాగ్స్ థియేటర్స్‌లో పేలుతాయి.

■ ఇందులో విలన్‌ది చాలా పెద్ద రోల్. బాలకృష్ణకి ఎదురుగా నిలబడే పాత్ర అర్జున్ రాం పాల్‌ది. ఆయన సెట్‌లో ప్రతి డైలాగ్‌ని నేర్చుకున్నారు. అలాగే స్వయంగా డబ్బింగూ చెప్పారు.

■ ఈ సినిమాలో బాలకృష్ణ వెపన్‌ని క్యారీ చేయరు. అక్కడున్న పరిస్థితులు, లోకేషన్ నుంచి ఒక వెపన్‌ని తీసుకుంటారు. అది చాలా కొత్తగా ఆసక్తిగా ఉంటుంది. ప్రతి సీన్‌లో ఆయన ఒక వెపన్ అందుకుంటాడు. అది ఎలా అందుకుం టారనేది చాలా ఆసక్తికరం. ఇందులో ప్రతి సీక్వెన్స్‌కి ఒక వెపన్ ఉంటుంది. అది కూడా చాలా నేచురల్‌గా ఉంటుంది.

■ మా నిర్మాతలు హరీష్ పెద్ది, సాహూ ఎక్కడా రాజీపడలేదు. ఇందులో బాలకృష్ణ, శ్రీలీల మధ్య ఎమోషన్ ఇంటెన్స్ డ్రామా ప్రేక్షకులకు చాలా కాలం గుర్తుండిపోతుంది. శ్రీలీలకి ఇది ఒక ప్రత్యేకమైన చిత్రం అవుతుంది. అలాగే కాజల్‌ది చాలా కీలకమైన పాత్ర. రెగ్యులర్ హీరోయిన్ తరహా కాదు, కథకు కనెక్టై ఉంటుంది. ఈ సినిమాని ప్రేక్షకులు రిసీవ్ చేసుకునే దాని బట్టి పార్ట్ 2 గురించి ఆలోచిస్తాం. ఓ దర్శకుడిగా అన్ని రకాల జోనర్ సినిమాలు చేయాలని ఉంది. ప్రేక్షకాదరణ బట్టి వాటిని చేస్తా.

నవచిత్రం

భిన్న సైకలాజికల్ థ్రిల్లర్



మెహరీన్, విక్రాంత్

విక్రాంత్, మెహరీన్ పిర్జాదా, రుక్సార్ థిల్లాన్ హీరో హీరోయిన్స్‌గా డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం 'స్పార్క్ లైఫ్'. ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ నవంబర్ 17న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం మేకర్స్ ఈ చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా హీరో విక్రాంత్ మాట్లాడుతూ, 'ఈ మూవీ నా మూడేళ్ల కల. ట్రైలర్ అందరికీ నచ్చి ఉంటుందని భావిస్తున్నాను. మూవీ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ఇదొక మల్టీ జోనర్ మూవీ. యూనివర్సల్ అప్పీల్ ఉండటంతో దీన్ని పాన్ ఇండియా రేంజ్‌లో మల్టీపుల్ లాంగ్వేజెస్‌లో రిలీజ్ చేస్తున్నాం. హేషం అబ్దుల్ వహాబ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇప్పటికే రెండు పాటలు రిలీజ్ అయ్యాయి. ఇంకా మూడు సాంగ్స్ రావాల్సి ఉన్నాయి' అని అన్నారు.

గురు సోమసుందరం ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిషోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్, చమ్మక్ చంద్ర, అన్నపూర్ణమ్మ, రాజా రవీంద్ర తదితరులు ఇతర పాత్రల్ని పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది.



పొలిమేర 2 హిట్ ఖాయం

'మా ఊరి పొలిమేర'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'మా వూరి పొలిమేర 2'. శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న ఈ చిత్రానికి డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి, బాలాదిత్య సాహితి దాసరి, రవి వర్మ చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో నటించారు.

ఈ చిత్రం నవంబరు 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని చూసి బాగా ఇంప్రెస్ అయిన పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ చిత్ర హక్కులను ఫ్యాన్సీ రేటుతో కొనుగోలు చేసి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దర్శకుడు హరీష్ శంకర్, హీరో కార్తికేయ, నిర్మాత బన్నీవాస్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

హరీష్ శంకర్ మాట్లాడుతూ, 'ఓటీటీలో పొలిమేర 1 బాగుందని చాలా మంది చెప్పారు. చూడగానే నాకు కూడా బాగా నచ్చింది. కంటెంట్ చాలా బలంగా ఉంది. పొలిమేర 2 కూడా అదే తరహాలో బాగుంటుందని అనుకుంటున్నాను' అని అన్నారు. 'ఇది చాలా చిన్న కథ. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది. సత్యం రాజేష్ కెరీర్‌కు బాగా ప్లస్ అవుతుంది. 'పొలిమేర 3' కూడా ఉంటుంది' అని బన్నీవాసు చెప్పారు.

హీరో కార్తికేయ మాట్లాడుతూ,'ఇలాంటి సినిమాలు బిగ్ స్క్రీన్ పై చూస్తే చాలా మంచి అనుభూతికి లోనవుతారు. తప్పకుండా సినిమా మంచి సక్సెస్ అవుతుందని కోరుకుంటున్నాను' అని అన్నారు.

వంశీ నందిపాటి మాట్లాడుతూ, 'నాకు అండగా ఉంటూ, ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే బన్నీవాసు కారణం. సినిమాను తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను' అని తెలిపారు.

మెప్పించే రాజకీయ వ్యంగ్య చిత్రం

వైనాట్ స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న చిత్రం 'మార్టిన్ లూథర్ కింగ్'. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంపూర్ణేష్ బాబు, వి.కె.నరేష్, శరణ్య ప్రదీప్ తదితరులు నటించారు. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్ర టీజర్ గాంధీ జయంతి రోజున విడుదలై, అద్భుతమైన స్పందనను పొందింది.

తెలుగు సినిమాలలో ఇదో కొత్త అనుభూతిని ఇస్తోంది. అలాగే ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబు నటుడిగా ఆకర్షణీయమైన ఓ కొత్త పాత్రలో అలరించనున్నారు. ఈనెల 9 నుండి చిత్ర బృందం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పర్యటనను ప్రారంభించారు.

విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, వరంగల్ వంటి నగరాల్లో ముందస్తు ప్రీమియర్ షోలను ప్రదర్శించారు. ఈ ప్రీమియర్‌లకు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది.

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్ ఈనెల 18న విడుదల కానుంది. అలాగే ఆ వారాంతంలో విడుదలవుతున్న భారీ చిత్రాలతో పాటుగా ఈనెల 19 నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 400 థియేటర్లలో ట్రైలర్ ప్రదర్శితం కానుంది.

'మార్టిన్ లూథర్ కింగ్' ఒక స్థానిక చెప్పులు కుట్టే వ్యక్తి కథ. అతను నివసించే గ్రామంలో ఎన్నికలు వస్తాయి. ఇద్దరు ప్రత్యర్థులు ఎలాగైనా గెలవాలని పోటీ పడతారు. అయితే ఆ ఎన్నికలలో అతని ఓటు, గెలుపుని నిర్ణయించే ఓటు కావడంతో ఒక్క రాత్రిలో అతని జీవితం మలుపు తిరుగుతుంది. అయితే దీన్ని రాజకీయ వ్యంగ్య చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

నిర్మాత దిల్ రాజు నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పంపిణీ భాగస్వామిగా వ్యవహరిస్తుండగా, ఏపీ ఇంటర్నేషనల్ ఓవర్సీస్ పంపిణీ భాగస్వామిగా ఉంటుంది.



సంపూర్ణేష్ బాబు

నేటి ట్రెండ్‌కి తగ్గ సినిమా



రాజేంద్ర ప్రసాద్, గౌతమి ప్రధాన పాత్రల్లో దర్శకుడు రాజ్ మదిరాజు రూపొందించిన చిత్రం 'కృష్ణారామా'. అద్వితీయ మూవీస్ బ్యానర్ పై వెంకట కిరణ్, కుమార్ కళ్లకూరి, హేమ మాధురి నిర్మించారు. ఈ సినిమా 'ఈటీవీ విన్'లో ఈనెల 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ,'ఇది చాలా ప్రత్యేకమైన చిత్రం. రాజ్ కథ చెప్పినపుడు చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. ఇప్పటి జనరేష్‌కి తగిన కథ ఇది. సోషల్ మీడియా నేపథ్యంలో ఒక రిటైర్డ్ ఓల్డ్ పెయిర్ కోణంలో సాగే అద్భుతమైన కథ ఇది' అని తెలిపారు.

'ఇది చాలా యూనిక్, స్పెషల్ ప్రాజెక్ట్. ఇలాంటి చక్కని కథని రాసిన దర్శకుడు రాజ్‌కి ధన్యవాదాలు. చాలా మోడ్రన్ సబ్జెక్ట్ ఇది. నా ఫస్ట్ హీరో రాజేంద్ర ప్రసాద్‌తో ఈ సినిమా చేయటం ఆనందంగా ఉంది. ఈ తరం ప్రేక్షకుల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తుంది. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి' అని గౌతమి చెప్పారు.

దర్శకుడు రాజ్ మదిరాజు మాట్లాడుతూ,'కృష్ణారామా నాకు ఒక రోలర్ కోస్టర్ రైడ్. ఇది నా నాలుగో సినిమా. 'రిషి' తర్వాత మనసుపెట్టి రాసిన కథ ఇది. ఈటీవీ సంస్థకు ధన్యవాదాలు. రాజేంద్రప్రసాద్, గౌతమి వంటి హేమాహేమీలు ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. అందరికీ కనెక్ట్ అయ్యే రీతిలో ఉండే ట్రెండ్‌కి తగ్గ సినిమా ఇది. ఈ నెల 22 నుంచి 'ఈటీవీ విన్'లో ఇది ప్రసారం కానుంది' అని అన్నారు.

చిన్న, మధ్య తరహా సంస్థలకు బీమా

- ప్రారంభించిన కేరళ ప్రభుత్వం

తిరువనంతపురం : సూక్ష్మ చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈలు) కోసం కేరళ ప్రభుత్వం సమగ్ర బీమా పథకాన్ని ప్రారంభించింది. దీనివల్ల ఒడిదుడుకుల నుండి ఆ సంస్థలకు రక్షణ లభించడంతో పాటు పోటీ వ్యాపార వ్యవస్థలో వాటిలో విశ్వాసం పెరుగుతుంది. పథకం అమలు కోసం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖ నాలుగు ప్రభుత్వ రంగ బీమా కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ పథకం కింద వార్షిక ప్రీమియంలో యాభై శాతాన్ని ఎంఎస్ఎంఈలకు రీయంబర్స్ చేస్తారు. పథకం వెబ్‌సైట్‌ను రాష్ట్ర పరిశ్రమల మంత్రి పి.రాజీవ్ ప్రారంభించారు.

చిన్న, మధ్య తరహా సంస్థలు తమ వ్యాపారంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఆ సంస్థలకు వాటి నుండి ఆర్థికపరమైన రక్షణ కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వెబ్‌సైట్ ప్రారంభించిన సందర్భంగా రాజీవ్ తెలిపారు. బీమా సౌకర్యం వల్ల ఆయా సంస్థలు పురోభివృద్ధి సాధించేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతుందని, తమ ఉత్పత్తులు, సేవల మార్కెట్‌ను విస్తరించుకునేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. 'కేరళలో మూడు లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. అయితే వీటిలో 15 వేల సంస్థలకు మాత్రమే బీమా సదుపాయం ఉంది. ఎంఎస్ఎంఈల డిమాండ్లను నెరవేర్చి, వివిధ పథకాలతో వాటికి అవసరమైన మద్దతు కల్పించడం ద్వారా ఆ సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది' అని రాజన్ వివరించారు.

ఆ కేసులకు 'సుప్రీం' తీర్పు వర్తించదు

- యూఏపీఏ కింద అరెస్టులపై ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ : చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ) కేసుల విషయంలో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అరెస్టు విషయంలో రాతపూర్వకంగా కారణాలు వెల్లడించాలన్న సుప్రీంకోర్టు తీర్పు ఈ కేసుల విషయంలో వర్తించదని స్పష్టం చేసింది. వివాదాస్పద చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద తమ పోలీసు రిమాండ్‌ను సవాలు చేస్తూ న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థ, మానవ వనరుల విభాగం అధిపతి అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణ సందర్భంగా జస్టిస్ తుషార్ రావు గేదెల ఈ వ్యాఖ్యలు చేశారు. వారి అభ్యర్థనలో ఎటువంటి అర్హత లేదని పేర్కొంటూ కోర్టు వారి పిటిషన్లను తిరస్కరించింది. న్యూస్‌క్లిక్‌కు సంబంధించిన పలువురు జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడి చేసిన తర్వాత అక్టోబర్ 3న పుర్కాయస్థ, చక్రవర్తిలను అరెస్టు చేశారు. సిటీ కోర్టు వారిని మొదట ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీకి, ఆ తర్వాత 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. పంకజ్ బన్సాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరుల కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 4న తీర్పునిచ్చిన విషయం విదితమే. జర్నలిస్టుల అరెస్టు నేపథ్యంలో ఇప్పటికే మోడీ సర్కారు తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. వివాదాస్పద యూఏపీఏ ను సైతం మోడీ సర్కారు దుర్వినియోగపరుస్తున్నదన్న ఆరోపణలు సైతం వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు పై విధంగా స్పందించటం గమనార్హం.

అది చట్ట విరుద్ధం

- జరగబోయే అసెంబ్లీ సమావేశాలపై పంజాబ్ గవర్నర్
- ఈనెల 20, 21 తేదీల్లో అసెంబ్లీ నిర్వహణకు ఇప్పటికే ఆప్ సర్కారు పిలుపు



చండీగఢ్ : పంజాబ్‌లోని ఆప్ సర్కారు పిలుపునిచ్చిన అసెంబ్లీ సమావేశాలు చట్టవిరుద్ధమని ఆ రాష్ట్ర గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ అన్నారు. సట్లెజ్ యమునా లింక్ కాలువ నిర్మాణంపై చర్చించేందుకు భగవంత్ మాన్ ప్రభుత్వం ఈనెల 20, 21 తేదీల్లో సెషన్‌కు ఏర్పాటు చేసినట్టు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ స్పందన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ సమావేశాల పిలుపు విషయంలో ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వాగ్వాదం జరగడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఈ ఏడాది జూన్ 19న పిలిచిన సమావేశాన్ని చట్ట ఉల్లంఘనగా గవర్నర్ అభివర్ణించారు. ఆ ప్రత్యేక సమావేశ సమయంలో అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులను గవర్నర్ ఆమోదించలేదని సమాచారం.

మార్చి 22తో ముగిసిన బడ్జెట్ సమావేశాలను పొడిగించే ప్రయత్నమే ప్రభుత్వ నిర్ణయం అని గవర్నర్ కార్యాలయం పేర్కొన్నది. "అలా ఏదైనా పొడిగించిన సెషన్ చట్టవిరుద్ధం. అలాంటి సెషన్‌లలో నిర్వహించబడే ఏదైనా చట్టవిరుద్ధం, శూన్యమైనది" అని లేఖలో వివరించింది. గవర్నర్ కార్యాలయం ప్రతికూల స్పందనతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్య ఎలా ఉండబోతుందన్నది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్రం మాత్రం గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగపరుస్తూ ఇలా రాష్ట్రాల అధికారాల్లో జోక్యం చేసుకుంటున్నదని రాజకీయ విశ్లేషకులు ఆరోపించారు. ఇందుకు తమిళనాడు, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్నాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ఘటనలను వారు ఉదహరించారు.

18 వరకు ఇజ్రాయెల్‌కు ఎయిరిండియా విమాన సర్వీసుల రద్దు

ఇజ్రాయెల్ : హమాస్ మిలిటెంట్ గ్రూపుపై యుద్ధం ప్రకటించిన ఇజ్రాయెల్ ప్రస్తుతం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. గాజాలో తిష్టవేసిన హమాస్ మిలిటెంట్లను ఏరిపారేసేందుకు 3 లక్షల మంది సైనికులతో ఇజ్రాయెల్ భూతల యుద్ధానికి సిద్ధమైంది. అటు, ఇజ్రాయెల్ పై హమాస్ తీవ్రవాదుల రాకెట్ దాడులు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. గత కొన్నిరోజులుగా దాడులు, ప్రతిదాడులతో ఇజ్రాయెల్ లో పరిస్థితులు కల్లోలభరితంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ కు విమానాలు నడపరాదని భారత్ కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా ఇదివరకు ప్రకటించింది. అక్టోబరు 7న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ లో మారణహోమం సృష్టించగా, తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని రోజుల పాటు ఇజ్రాయెల్ కు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నామని ఎయిరిండియా ఇటీవలే వెల్లడించింది. అయితే, ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య మళ్లీ రగిలిన చిచ్చు ఇప్పట్లో చల్లారే సూచనలు కనిపించకపోవడంతో విమాన సర్వీసుల రద్దును మరి కొన్ని రోజులు పొడిగిస్తున్నట్టు ఎయిరిండియా తెలిపింది. ఢిల్లీ, టెల్ అవీవ్ మధ్య విమాన సర్వీసులను అక్టోబరు 18 వరకు రద్దు చేస్తున్నామని తాజా ప్రకటనలో వెల్లడించింది. ఇజ్రాయెల్ లో చిక్కుకున్న భారతీయులను తీసుకువచ్చేందుకు అవసరమైన మేరకు చార్టర్డ్ విమానాలను మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేసింది.





పాలస్తీనాకు సంఘీభావం

- ఇజ్రాయిల్ దాడులను ఖండించిన నేతలు
- జంతర్ మంతర్ వద్ద ఏఐపిఎస్ఓ ఆందోళన

న్యూఢిల్లీ : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న క్రూరమైన దాడులకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ (ఏఐపీఎస్ఓ) ఢిల్లీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జంతర్ మందర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. సామూహిక మారణహోమ ముప్పును ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు సంఘీభావంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆందోళన ప్రకటించింది. కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ప్రభుత్వోద్యోగులు అందరూ పాల్గొన్నారు. ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నాయకులు నిలోత్పల్ బసు, ఆర్ అరుణ్ కుమార్, జి. దేవరాజన్, ఎంపి పి. సంతోష్ కుమార్, ఏఐకేఎస్ కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను, లాయర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పివి సురేంద్రనాథ్, ప్రొఫెసర్ శాశ్వతి మజుందార్, న్యాయవాది సుభాష్ చంద్రన్, వివేక్ శర్మ, ఐద్వా నాయకులు మైమూనా మొల్లా, సాయి ప్రసాద్ మాట్లాడారు.

ఇజ్రాయెల్ పక్షాన యుద్ధరంగంలోకి
యూఎస్ విమాన వాహక నౌక



అమెరికా: అమెరికా యుద్ధ వాహన నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ గురించి తాజాగా పలు వాస్తవాలు వెలుగుచూశాయి. హమాస్ దాడి అనంతరం ఇజ్రాయెల్‌కు సహాయం చేయడానికి వీలు అమెరికా యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ అనే అతి పెద్ద వాహన నౌకను రంగంలోకి దించింది. హమాస్ ఉగ్రవాదులపై నిఘా వేయడంతోపాటు గాజాపై దాడులు చేసేలా తూర్పు మధ్యధరా సముద్రంలో మోహరించారు. ఇజ్రాయెల్ పక్షాన గాజాపై గర్జనకు యుద్ధరంగంలోకి దిగి యూఎస్ అతిపెద్ద విమాన వాహక నౌక అత్యంత అధునాతనమైనది. ఈ యూఎస్ యుద్ధ నౌకకు ప్రపంచంలోని ఏ సైనిక బలగాన్నైనా అంతమొందించే సామర్థ్యం ఉంది. అతి పెద్ద యుద్ధనౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ అతి పెద్ద యుద్ధ నౌక 337 మీటర్ల పొడవు, 78 మీటర్ల వెడల్పు, 76 మీటర్ల ఎత్తు ఉన్న ఈ యూఎస్ నౌక ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే అత్యంత ఎత్తులో ఉంటుంది. ఈ నౌక బరువకు 1,00,000 టన్నులుంటుంది. హౌరా వంతెన నిర్మాణం కోసం ఉపయోగించిన ఉక్కు బరువుకు దాదాపు నాలుగు రెట్లు అదనంగా ఈ నౌక బరువు ఉంటుంది. గంభీరంగా కనిపిస్తున్న ఈ యూఎస్ యుద్ధ వాహన నౌక శత్రు సేనలను మట్టుబెడుతోంది. భారతదేశంలోని ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌయక 262 మీటర్ల పొడవు,45 వేల టన్నుల బరువు ఉంటుంది. ప్రపంచంలోనే అతి పెద్ద యూఎస్ నౌక అత్యంత భయంకరమైనది. యూఎస్ యుద్ధ వాహక నౌక 90 విమానాలను, 4,500 మంది కంటే ఎక్కువ మంది సిబ్బందిని తీసుకువెళుతోంది. ఈ నౌక ఎఫ్-35, ఎఫ్ఏ-18 సూపర్ హార్నెట్, ఈ-2డి అడ్వాన్స్‌డ్ హాకీ, ఈఏ-18 జి గ్రోలర్ ఎలక్ట్రానిక్ అటాక్ ఎయిర్ క్రాఫ్ట్, ఎంహెచ్ -60 ఆర్ ఎస్ హెలికాప్టర్లతో సహా 90 విమానాలకు మద్దతు ఇస్తోంది.

ఈ నౌకలో ఓడను నడిపేవారు, ఎయిర్ వింగ్ విభాగం కమాండర్లు ఉంటారు. ఐఎన్ఎస్ విక్రాంత్ 36 విమానాలను నడుపుతోంది. అంటే ఐఎన్ఎస్ విక్రాంత్ కంటే రెట్టింపు సంఖ్యలో విమానాలను నడిపేందుకు యూఎస్ యుద్ధ నౌక ఉపకరించనుంది. అత్యంత చురుకుగా ఉండే ఈ యూఎస్ నౌక గంటకు 56 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో నడుస్తోంది. యూఎస్ పాత నౌకల కంటే ఎక్కవు విద్యుత్ సామర్థ్యాన్ని అందిస్తోంది. ఏ1బి న్యూక్లియర్ రియాక్టర్ల ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. నౌకలోని రియాక్టర్ల జీవిత కాలం 25 సంవత్సరాలు. ప్రమాదకర ఆయుధాలు మోసుకెళ్లే నౌక ఈ యూఎస్ యుద్ధ నౌక ప్రమాదకర ఆయుధాలను మోసుకెళుతోంది. ఆన్ బోర్డ్ రక్షణ వ్యవస్థతో క్యారియర్ స్ట్రైక్ గ్రూపు డిఫెన్సివ్ కవరుతో ప్రయాణిస్తోంది. 2017లో సేవలందించిన ఈ విమాన వాహక నౌకకు యూఎస్ మాజీ ప్రెసిడెంట్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ పేరు పెట్టారు. యుద్ధరంగంలో అతి వీర భయంకరంగా పోరాడే ఈ యుద్ధ నౌక ప్రస్తుతం ఇజ్రాయెల్ పక్షాన గాజాపై గర్జిస్తోంది.

ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా ఉంటుంది : జో బైడెన్

వాషింగ్టన్ (అమెరికా) : " అల్‌ఖైదా ముష్కరుల్లాగే ప్రవర్తిస్తున్నారు... ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా ఉంటుంది" అని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ దాడిలో 1000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారనీ, ఇందులో 27 మంది అమెరికన్లు ఉన్నారు. వీళ్ల (హమాస్ గ్రూప్‌ను ఉద్దేశిస్తూ) చాలా దుర్మార్గులు అని, అల్‌ఖైదా ముష్కరుల్లాగే ప్రవర్తిస్తున్నారనీ... తాను ముందు నుంచీ చెబుతున్నట్లుగా ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా ఉంటుందని జో బైడెన్ అన్నారు. స్పష్టం చేశారు.

ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదు అని అన్నారు. హమాస్ దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని అని బైడెన్ వ్యాఖ్యానించారు. హమాస్ దాడులతో పాలస్తీనా పౌరులకు ఎలాంటి సంబంధం లేదన్న వాస్తవాన్ని కూడా గుర్తించాలని బైడెన్ చెప్పారు.

ఈ యుద్ధం ఫలితంగా పాలస్తీనీయులు కూడా తీవ్ర కల్లోల పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక హమాస్ దాడుల తరువాత కొంతమంది అమెరికా పౌరులకు కన్పించకుండా పోయిన ఘటనపైనా బైడెన్ స్పందించారు. వారి ఆచూకీ గుర్తించి, క్షేమంగా తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని బైడెన్ తెలిపారు.

ఇజ్రాయెల్ ఆదేశాలు అత్యంత ప్రమాదకరం: ఐరాస

న్యూయర్క్ : గ్రౌండ్ ఆపరేషన్‌కు సన్నద్ధమవుతున్న ఇజ్రాయెల్ బలగాలు.. నిన్న ఉత్తర గాజాలోని పాలస్తీనీయులకు హెచ్చరికలు చేశాయి. 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లాలని ఆదేశించాయి. దీంతో ప్రాణభయంతో అనేక మంది వలసబాట పట్టారు. కార్లు, ట్రక్కుల్లో.. గాడిదలు లాగే బండ్లలో.. దుప్పట్లు, ఇతర సామాన్లు సర్దుకొని చాలామంది బిక్కుబిక్కుమంటూ గాజా సిటీని వీడుతూ కనిపించారు. దీంతో ఇజ్రాయెల్ ఆదేశాలను ఐక్యరాజ్యసమితి (UNO) తీవ్రంగా ఖండించింది. ఉత్తర గాజాలో ప్రజల సంఖ్య దాదాపు 11 లక్షలు.

వారందరూ 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయడం అసాధ్యమని, ఇజ్రాయెల్ అల్టిమేటం అత్యంత ప్రమాదకరమని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు.

హమాస్ కీలక కమాండర్ మృతి : ఐడిఎఫ్ ప్రకటన

ఇజ్రాయెల్ : ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ కీలక కమాండర్ ఒకరు మరణించినట్లు ఐడిఎఫ్ చెప్పినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పత్రిక వెల్లడించింది. అయితే దీన్ని హమాస్ ధ్రువీకరించలేదు.

ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు నెలకొన్న నేపథ్యంలో ... నిన్న (శుక్రవారం) ఇజ్రాయెల్ బలగాలు గాజా భూభాగంలో ప్రవేశించాయి. గాజాలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా హమాస్ ఏరియల్ ఆపరేషన్లు నిర్వహించే విభాగం హెడ్‌క్వార్టర్స్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో దాడి చేసింది. ఈ ఘటనలో హమాస్ ఏరియల్ ఫోర్స్ హెడ్ అబు మురద్ మతి చెందారని ఐడిఎఫ్ చెప్పినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పత్రిక కథనంలో వెల్లడించింది. శుక్రవారం రాత్రంతా హమాస్ కమాండో దళాలకు చెందిన పలు ప్రాంతాలపై ఇజ్రాయెల్ పదుల సంఖ్యలో వైమానిక దాడులు జరిపినట్లు ఆ కథనం పేర్కొంది. అయితే, అతడి మతిని హమాస్ ఇంకా ధ్రువీకరించలేదు.

హమాస్ మూల్యం చెల్లించుకోవడం మొదలైంది..

- ఇది కేవలం ఆరంభం మాత్రమే : నెతన్యాహు.

టెల్ అవీవ్ : " హమాస్ మూల్యం చెల్లించుకోవడం మొదలైంది.. ఇది కేవలం ఆరంభం మాత్రమే " అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు నెలకొన్న నేపథ్యంలో ... నిన్న (శుక్రవారం) ఇజ్రాయెల్ బలగాలు గాజా భూభాగంలో ప్రవేశించాయి. ఈ సందర్భంగా ప్రధాని నెతన్యాహు శుక్రవారం రాత్రి దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. హమాస్ నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ఇజ్రాయెల్ సైన్యం గాజాలో అడుగుపెట్టింది. గ్రౌండ్ ఆపరేషన్‌కు ముందు సోదాలు నిర్వహించింది. ఇజ్రాయెల్ భూభాగంలో చొరబడేందుకు బయలుదేరిన యాంటీ ట్యాంగ్ గైడెడ్ మిసైల్ స్క్వాడ్‌ను అడ్డుకున్నాయి. బందీలను ఉంచిన ప్రాంతాల ఆనవాళ్ల కోసం అన్వేషిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇదిలా ఉండగా ... మరోవైపు హమాస్ చెరలో 120 మంది బందీలుగా ఉన్నట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.

నెతన్యాహు ప్రసంగం...

గాజా భూభాగంలో ఇజ్రాయెల్ బలగాలు తనిఖీలు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించిన కొద్ది గంటలకే నెతన్యాహు చేసిన ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది. " మన శత్రువులు వారు చేసిన పనికి మూల్యం చెల్లించుకోవడం మొదలుపెట్టారు. ఏం జరుగుతుందో ఇప్పుడే నేను చెప్పలేను. కానీ ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎన్నడూ లేనంత బలంగా ఈ యుద్ధాన్ని మేం ముగిస్తాం. శత్రువులు మాపై పాల్పడిన అరాచకాలను మేం ఎన్నటికీ మర్చిపోలేం. వారిని ఎప్పటికీ క్షమించలేం. హమాస్‌ను సమూలంగా నాశనం చేస్తాం " అని నెతన్యాహు వ్యాఖ్యానించారు.

క్షేమంగా స్వదేశానికి చేరిన మరో 235 మంది భారతీయులు



న్యూ ఢిల్లీ : హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో ... ఇజ్రాయిల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చే 'ఆపరేషన్ అజయ్' రెండో విడతలో భాగంగా 235 మంది భారతీయులతో కూడిన విమానం శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంది.

శుక్రవారం తెల్లవారుజామున టెల్ అవీవ్ నుంచి బయలుదేరిన తొలి బ్యాచ్ ప్రత్యేక విమానం ద్వారా 212 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. ఈరోజు తెల్లవారుజామున స్వదేశానికి చేరుకున్న రెండో బ్యాచ్ 235 మంది భారతీయులకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న భీకర పోరు నుంచి తమను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి కతజ్ఞతలు తెలిపారు. ఇజ్రాయెల్‌లో 18 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. 'ఆపరేషన్ అజయ్'లో భాగంగా రెండు విడతలు పూర్తయ్యాయి. మిగిలిన వారిని విడతలవారీగా తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

మూకుమ్మడి జాతి ప్రక్షాళన ముప్పు పొంచి వుంది

- ఐక్యరాజ్య సమితి నిపుణురాలి హెచ్చరిక
- తక్షణమే కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

న్యూయార్క్ : మూకుమ్మడి జాతి ప్రక్షాళన ముప్పును పాలస్తీనియన్లు ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల నిపుణురాలు హెచ్చరించారు. తక్షణమే కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించాల్సిందిగా అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. 'ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో, ఇజ్రాయిల్‌లో పరిస్థితులు ఆందోళనకరంగా వున్నాయి.' అని ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల్లో మానవ హక్కుల పరిస్థితులను అధ్యయనం చేసే ఐక్యరాజ్య సమితి ప్రత్యేక రాయబారి ఫ్రాన్సెసా అల్బనీస్ వ్యాఖ్యానించారు. 1948 నక్బా, 1967 నక్సా సంఘటనలు అంతకన్నా తీవ్రమైన స్థాయిలో పునరావృతమయ్యే ముప్పు కనిపిస్తోందని అన్నారు. ఇవి మరోసారి చోటు చేసుకోకుండా నివారించేందుకు అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలని కోరారు. 1947-49 మధ్య కాలంలో ఏడున్నర లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు తమ ఇళ్ళనుండి, భూభాగాల నుండి వెళ్లగొట్టబడిన నక్బా సంఘటన పునరావృతమవుతోందని ఇజ్రాయిల్ అధికారులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఆ సమయంలోనే 1948లో ఇజ్రాయిల్ ఏర్పడింది. నక్సా సమయంలో మూడున్నర లక్షల మందికిపైగా పాలస్తీనియన్లు నిర్వాసితులయ్యారు. 1967లో వెస్ట్ బ్యాంక్, గాజాలను ఇజ్రాయిల్ ఆక్రమించడానికి ఈ సంఘటన దారి తీసింది.

ఇజ్రాయిల్ ఇప్పటికే యుద్ధం ముసుగులో పాలస్తీనియన్ల జాతి ప్రక్షాళన చేపట్టిందని ఆమె విమర్శించారు. పైగా ఆత్మ రక్షణ పేరుతో తాము చేస్తున్న దాన్ని సమర్ధించుకుంటోందన్నారు.

పూర్తిగా కాల్పుల విరమణ జరగకుండా మానవతా కారిడార్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని దోహా ఇనిస్టిట్యూట్‌కి చెందిన విశ్లేషకుడు తమీర్ కార్‌మంట్ వ్యాఖ్యానించారు.

జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

రాజకీయ పార్టీలకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణలో జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ పార్టీతో సహా అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు జర్నలిస్టుల సమస్యలను మ్యానిఫెస్టోల్లో చేర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దాదాపు పదేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు అనేక సార్లు హామీలిచ్చి ఆశలు రేకెత్తించారనీ, చివరికి ఎన్నికల షెడ్యూల్ వచ్చేదాకా కూడా జర్నలిస్టులను పట్టించుకోలేదన్నారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణలో జర్నలిస్టులకు అవమానమే మిగిలిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం, పెన్షన్ స్కీమ్, హెల్త్ కార్డుల ఇవ్వా లని కోరారు. అన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించడం, సంక్షేమ నిధిని మరో రూ. 100 కోట్లకు పెంచడం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, చిన్న, మధ్య తరహా పత్రికలను ఆదుకోవడం తదితర డిమాండ్లను అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలని కోరుతూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

భద్రత కల్పించలేం
ప్రోటోకాల్ పాటించలేం

- రామ మందిరం ప్రారంభంపై వీఐపీలకు అయోధ్య ఆలయ ట్రస్టు అప్పీల్
- ప్రధాని మోడీ హాజరుపై పలు ఊహాగానాలు

న్యూఢిల్లీ: అయోధ్యలో చేపడుతున్న రామ మందిర నిర్మాణం వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభం కానున్నదని సమాచారం. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఈ మందిరాన్ని ప్రారంభం చేస్తారని తెలుస్తున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, పలువురు వీఐపీలు సైతం హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టు వీఐపీలకు కీలక అభ్యర్థన చేసింది. భద్రత కల్పించలేమనీ, ప్రోటోకాల్ పాటించలేమని స్పష్టం చేసింది. ఆలయ ట్రస్టు చేసిన ఈ అప్పీల్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నది. ముఖ్యంగా, ప్రధాని హోదాలో మోడీ హాజరుపై పలు ఊహాగానాలను వెలువరుస్తున్నాయి.

యూపీలోని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. ఆ రోజు ప్రధాని మోడీ అక్కడ(అయోధ్య రామ మందిరం) ప్రారంభ ప్రార్థనలు చేసే అవకాశం ఉన్నది. "జనవరి 22న కొత్త రామాలయంలో ప్రధాని మొదటి ప్రార్థన చేయాలని రెండు రోజుల క్రితం జరిగిన సమావేశంలో నిర్ణయించారు. పీఎంఓ (ప్రధానమంత్రి కార్యాలయం) దానికి అంగీకరించింది. అయితే ముఖ్య అతిథి హాజరుకాబోయే కార్యక్రమాన్ని మేము ప్రకటించడం అవివేకమవుతుంది. అంతా సవ్యంగా జరిగితే పీఎంఓ త్వరలో ప్రకటిస్తుంది. జనవరి 26న సాధారణ ప్రజల కోసం ఆలయాన్ని తెరవనున్నారు" అని ఒక ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు.

అంతకుముందు, శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఎటువంటి కారణం లేకుండా వీఐపీలకు తన విజ్ఞప్తిని జారీ చేసింది. "ముఖ్యమంత్రులు, గవర్నర్లు, రాయబారులు.. సందర్శన, భద్రతకు సంబంధించిన ప్రోటోకాల్‌ను కోరే వారందరూ జనవరి 22 న అయోధ్యకు రాకూడదు. మేము లేదా స్థానిక యంత్రాంగం వారిని స్వాగతించలేము"అని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. అయితే, ప్రారంభోత్సవం చెప్పిన రోజునే జరుగుతుందా? అన్న ప్రశ్నకు సమాధానాన్ని ఆయన దాటవేశారు.

వచ్చే ఏడాది దేశంలో షెడ్యూల్ ప్రకారం లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, కేంద్రంలో మూడో సారి అధికారంలోకి రావటానికి రామ మందిర ప్రారంభోత్సవాన్ని బీజేపీ ప్రచారాస్త్రంగా వాడుకొనే అవకాశం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆలయ ట్రస్టుకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో 2019 నవంబర్‌లో ఆలయ నిర్మాణం ప్రారంభమైన విషయం విదితమే.

మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మెల్యేగా పోటీ



నవతెలంగాణ - హయత్ నగర్

మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు అయిన జెనిగ విష్ణు వర్ధన్..ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్పీ నుండి బరిలో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రం కోసం కొట్లాడిన వాళ్లను పక్కన పెట్టి, తెలంగాణ ఉద్యమకారులను కొట్టిన వ్యక్తులకు మంత్రి పదవులు ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఉద్యమకారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో తెలంగాణ ఉద్యమకారులకు, ఒక సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. ఎంతోమంది ఉద్యమకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక తెలంగాణ రావాలంటే..డబ్బు, మద్యానికి మరి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి దిశగా పాటుపడాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

చరిత్ర అధ్యాపకుడు మల్లేశంకు డాక్టరేట్



నవతెలంగాణ - హయత్‌నగర్

హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగానికి చెందిన మల్లేశం అనే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డిగ్రీని అందజేశారు. చరిత్ర విభాగం నుండి బి.ఎన్.శాస్త్రి : ఏ బయోగ్రాఫికల్ స్టడీ (1932 - 2002) అనే అంశంపై ప్రొఫెసర్ జి. అంజయ్య పర్యవేక్షణలో పీహెచ్‌డీని పూర్తి చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జోత్స్నప్రభ, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరెడ్డి, కో-ఆర్డినేటర్ డా.ఇంతియాజ్ ఫారూఖీ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్ర మణ్యం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మల్లేశంను అభినందించారు.

టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి



- చైర్మెన్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి : సీపీఐ

నవతెలంగాణ- హయత్ నగర్

టీఎస్ పీఎస్సీని రద్దు చేసి, చైర్మన్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింగ్ రావు, ఆందోజు రవీంద్ర చారీ, జనసమితి పల్లె వినయ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సడక్ బంద్ కార్యక్రమాన్ని విజయవాడ నేషనల్ హైవే హయత్ నగర్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థి, యువకుల ఆత్మహత్యలకు కారణమైన టీఎస్‌పీఎస్సీ చైర్మన్, బోర్డు మెంబర్స్ పై క్రిమినల్ కేసులు, బోర్డు సభ్యులను సస్పెండ్ చేయాలని, బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని విద్యార్థి యువకులు తీవ్ర నిరాశతో ఉన్నారని, ఉద్యోగ కల్పన జాబ్ క్యాలెండర్ చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద రూ.3లక్షలు ఇవ్వాలన్నారు. టీఎస్‌పీఎస్‌పీ బోర్డు సంక్రమంగా పరీక్షలు నిర్వహించక పోవడం వలనే ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కుటుంబానికి రూ.50. లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. బోర్డును రద్దు చేసి అర్హులైన సభ్యులతోటి బోర్డు పునరుద్ధరించి..వేంటనే పరీక్షలు నిర్వహించాలన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, దిగోజు వేణుగోపాల్, కేతరాజు నర్సింహా, విద్యార్థి యువజన నాయకులు పోలోజు లక్ష్మణ్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సక్రు నాయక్, నారాయణ రెడ్డి, లింగయ్య, మహిళా నాయకులు నవనీత, దేవమ్మ సుభద్ర, సరిత అరుణ, సుజాత, పారిజాత, వామ పక్ష నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రకృతిని గొప్పగా కొలిచే పండుగే బతుకమ్మ



హయత్ నగర్‌లోని లిటిల్ ఏంజెల్ కాన్వెంట్ హై స్కూల్లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, స్కూల్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి.



కుంట్లూర్‌లోని సన్ రేస్ హై స్కూల్లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, స్కూల్ చైర్మెన్ గిరిధర్



హనుమాన్ దేవాలయం పక్కన ఉన్న మైదానంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మలక్‌పేట్ నియోజకవర్గ అంతర్జాతీయ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంగోత్ అనితా నాయక్..

నవతెలంగాణ- సంతోష్ నగర్



ఆర్కేపురంలోని కళాశాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో శ్రీ రామ్ డిగ్రీ కళాశాల చైర్మన్ దాచేపల్లి రమేష్, ప్రిన్సిపల్ శ్యామల, సిబ్బంది రవీంద్రన్, వెంకటేశం, నరేష్, రామేశ్వర్ రెడ్డి, వెంకన్న, రాజు, నాగమణి, రమేశ్, నాగ లత, లలిత, రమసుధ, శ్వేత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో ఉన్న మధురానగర్ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యల్లో పాల్గొని సందడి చేశారు.



మలక్ పేట్ నియోజకవర్గ అక్బర్ బాగ్ డివిజన్ ఆనంద్ నగర్ బస్తీ దవాఖాన పరిధిలోని రామాలయం లో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు రాధా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఎలైట్ పారామెడికల్ కాలేజీలోని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కళాశాల చైర్మన్ జాంగీర్, ప్రిన్సిపాల్ జి. రాఘవేంద్ర, లెక్చలర్స్ శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ మాధురి అనితారెడ్డి, శ్వేతా రెడ్డి, కోరరాజు విశ్వశాంతి తదితరులు..

నవతెలంగాణ- సిటీబ్యూరో

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు



నవతెలంగాణ - బడంగ్‌పేట్

కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో కాలనీల ప్రజలు శనివారం మంత్రి నివాసంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 24వ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీల గ్రీన్ జోన్‌ను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కృషితో రెసిడెన్షియల్ జోన్‌గా మార్పు చేయడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 24, 30వ డివిజన్ల పరిధిలో గతంలో హెచ్ఎండీఏ అధికారులు సర్వే చేసే సమయంలో ఓపెన్ జోన్ గా చూపటం వలన ఆయా కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసిందన్నారు. వెంటనే ఈ విషయాన్ని సీఎం కేసీఆర్, ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లి..వారి సహకారంతో గ్రీన్ జోన్ ను రెసిడెన్షియల్ జోన్ గా మార్పు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 10వ డివిజన్ పరిధిలో ఉన్న రాగన్నగూడ గ్రామం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సిద్దు ముదిరాజ్ ఆధ్వర్యంలో 14వ డివిజన్ మైనార్టీ సోదరులు ఏ.శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ ఆనంద్ రెడ్డి, మహేందర్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, శివ, రజినీ కాంత్, రవి, మహేష్, కృష్ణ, అశోక్, భాస్కర్, రంగారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు రియాజ్, నాయకులు బాబా ఖాదర్, నూర్, అల్లావుద్దీన్, ఇమ్రాన్, షహిదా తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు పట్టుబడ్డ రూ. లక్ష నగదు

నవతెలంగాణ - హయత్‌నగర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ రూ. 50వేలకు మించి డబ్బును తమ వెంట తీసుకెళ్లాల్సివస్తే తగిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి సూచించారు. శనివారం వాహనాల తనిఖీల్లో భాగంగా ఎల్బీనగర్ పరిధిలో ఉన్న చింతల కుంటలో శ్రీనివాస్ అనే వ్యక్తి నుండి ఒక లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు.

'ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ పుసపతి శివచంద్ర అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఈదీబజార్ డివిజన్ సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేషానగర్ అమీనా మజీద్ వద్ద శనివారం అంతర్జాతీయ మానవ హక్కుల, సామాజిక న్యాయ సంస్థ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ ఆదేశం మేరకు కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో హృదయ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారని అన్నారు. మనం తీసుకున్న ఆహారం, దిన చర్యలు మన గుండెపై ఎక్కువ ప్రభావం చూపిస్తున్నాయని..అందుకోసం ఈసీజీ, టు డి, ఈకో జీఆర్బిఎస్ టెస్టుల్ని ఇక్కడ ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంగిర్ ఖాన్, ఆరిఫ్ ఖాన్, షకీల్ దయాని, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడే బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - వనస్థలిపురం

బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనాన్ని చింతలకుంట, పల్లవి గార్డెన్స్‌లో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు వైదేహి నగర్ నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ వర్తమాన రాజకీయాల్లో బ్రాహ్మణుల పాత్రపై ఈ సమ్మేళనంలో చర్చ జరుగుతుందన్నారు. బ్రాహ్మణ యువత, బ్రాహ్మణులు, మహిళలు వారి కుటుంబ సభ్యులతో ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని సమ్మేళన చీఫ్ కన్వీనర్లు తులసి శ్రీనివాస్, ఎస్ టి చారి విజ్ఞప్తి చేశారు. స్థానిక బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ నెల 29న నిర్వహిస్తున్న వివాహ పరిచయ వేదిక దరఖాస్తులు ఈ సమ్మేళనంలో లభ్యమవుతాయని తెలిపారు. సభానంతరం భోజన ఏర్పాట్లు చేసినట్లు సమ్మేళన నిర్వాహక కన్వీనర్, వైదెహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు చెప్పారు.

అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది



ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ- నాగోల్

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ అస్మత్ పేట్ బస్టాండ్‌లో బోయినపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ అమావాస్య భోజనాలు అనేవి ప్రతి నెల దాదాపు 600 మందికి భోజనాలు పెట్టడం ఆనవాయితీగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సకిలం బాలేశం గుప్తా, అధ్యక్షుడు కైలాష్ రామచంద్రన్ గుప్తా, సెక్రెటరీ నిజాంపురం రాము గుప్తా, పురం దుర్వాసులు గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ యూత్ ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా, ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా మహాలయ పితృ అమావాస్యను పురస్కరించుకొని గౌలిపురా బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శనివారం పరమశివునికి విశేష పూజలు, రుద్రాభిషేకం చేశారు. తర్వాత ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీరాం కోటయ్య గుప్త, సలహాదారులు చీల రాములు గుప్త, సరాబు విశ్వేశ్వరయ్య గుప్త, అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త, ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల భిక్షపతి గుప్త, బెజగం చంద్రమోహన్ గుప్త, శ్రీనివాస్ ముక్క శేఖర్, శిరంగి సంతోష్ గౌరిశెట్టి విశ్వనాథమ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ గ్రామం నీళ్ల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం మల్లేష్ గౌడ్, దండు సుధాకర్ యాదవ్, అశోక్ నాయుడు, లయన్ రాజు, సునీల్, రాఘవేందర్ రావు, జగన్, హరిబాబు పాల్గొన్నారు.

సంతోష్ నగర్ :

చంపాపేట్ డివిజన్‌లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోల్కొండ బాలరాజ్, మహమ్మద్ జహంగీర్‌లు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ధ్యానాంజనేయస్వామి ఆలయ పాలక చైర్మన్ నల్ల రఘు మారెడ్డి సమక్షంలో గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, ధ్యానాంజనేయస్వామి మాజీ ధర్మకర్త చెలమల్ల యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు 'బతుకమ్మ' శుభాకాంక్షలు : శ్రీదేవియాదవ్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ఆడపడుచులకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ప్రజల బతుకుల్లో వెలుగులు నింపుతూ, సుఖసంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థిస్తారని చెప్పారు. సీఎం కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర పండుగగా చేయడంతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గొప్పగా గౌరవిస్తున్నారని తెలిపారు.

డ్రయినేజీ నిర్మించారు..రోడ్డు మరిచారు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాజుల సొమ్ము రాళ్ల పాలు..ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా తయారైంది మల్కాజిగిరి సర్కిల్ పరిధి లో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరు. దీనికి నిదర్శనమే రేణుకానగర్ కాలనీ. ఇది వినాయక నగర్, నేరేడ్‌మెట్ డివిజన్ల మధ్య ఉంది. గతంలో డ్రయినేజీ పొంగిపోర్లుతుంటే పైప్ లైన్ వేశారు. కానీ సీసీ రోడ్డు వేయడం మరిచారు. దీంతో గుంతలు పడిన రోడ్డుపై ప్రజలు నడవాలంటే ఇబ్బందిగా పడుతున్నారు. సమస్యలను జీహెచ్ఎంసీ అధికారులకు, కార్పొరేటర్లకు చెప్పినా ఫలితం లేదని వాపోయారు. ఓట్ల కోసం మా కాలనీకి వస్తే మీ సంగతి చెబుతామని కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి..
బహుమతులను గెలుచుకోండి

- చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత



నవతెలంగాణ-బోడుప్పల్

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి నగదు1 బహుమతులను గెలుచుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత ప్రయాణికులకు సూచించారు. చెంగిచెర్ల డిపోలో ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 23 వరకు, 28 నుంచి 30 వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన 5గురు మహిళలు, 5గురు పురుషులకు రూ.9900 నగదు బహుమతులను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 15 నుంచి 29 వరకు తిరుగు ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం పూర్తికాగానే టికెట్ వెనకాల ఆధార్‌పై ఉన్న పూర్తి పేరు, ఫోన్ నెంబర్ రాసి ఆర్టీసీ బస్టాండ్‌లలోని లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలన్నారు. ముందస్తు రిజర్వేషన్‌కు www.tsrtc.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

వాసవీ మిత్రమండలి అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-కాప్రా

వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ రోడ్డులో శనివారం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రాంతి కోపరేటీవ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ చైర్మెన్ పబ్బా బాలయ్య గుప్తా హాజరై అన్నదానం చేశారు. అనంతరం కుషాయిగూడకు చెందిన మాలే వరమ్మకు ఈ నెల పెన్షన్ రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గుప్తా, కోశాధికారి తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ చెన్న చక్రపాణి గుప్తా, సంతోష్ గుప్తా, నవీన్ గుప్తా, భగవాన్‌గుప్తా, వేణు గుప్తా, జగదీష్ గుప్తా, నాగేశ్వర్‌రావుగుప్తా, అరుణ్‌కుమార్ గుప్తా, సుదర్శన్ గుప్తా, ఆంజనేయులు గుప్తా, నగేష్ గుప్తా, రమేష్ గుప్తా, ఈశ్వర్‌రావు గుప్తా, తదితరలున్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సభ్యులకు
ఆర్థిక తోడ్పాటు అందిస్తాం : అన్నోజు కృష్ణాచారి



- 100 మంది సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ

నవతెలంగాణ-బోడుప్పల్

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సభ్యులను ఆర్థిక తోడ్పాటు అందిస్తామని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అన్నోజు కృష్ణాచారి తెలిపారు. శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా కార్యాలయంలో వందమంది సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులతో పాటు కార్మిక సంఘం కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వం తీసుకుంటే సంఘం తరపున కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. గుర్తింపు కార్డు పొందిన వ్యక్తి ప్రమాదవశాత్తు, ఆకస్మికంగా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 10వేలు ఇస్తామన్నారు. అంగవైకల్యం అయితే రూ.5వేలు అందజేస్తామన్నారు. కుటుంబంలో అమ్మాయి పెండ్లికి ఆర్థిక సాయంగా రూ.10వేలు ఇస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సభ్యులందరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోశాధికారి పుల్లయ్య చారి, శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు యాదయ్య చారి, యాదగిరి చారి, లక్ష్మణ్, మధనచారి, యాదగిరి చారి, అశోక్, కృష్ణ చారి, నర్సింహా చారి, మధనచారి, మహేష్, బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మ చారి, మధన చారి, కృపాకర్, అనిల్, శ్రీనివాస్ చారి, మల్లాచారి, వీరాచారి, వెంకటాచారి, లోకేష్‌చారి పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అరెస్టు బాధాకరం



నవతెలంగాణ-ఘట్కేసర్-సిటీబ్యూరో

రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అరెస్టు బాధాకరమని ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గ్రూప్-2 అభ్యర్థి ప్రవళిక ఉరేసుకుని మరణించడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేండ్లుగా హైదారాబాద్ అశోక్ నగర్ ఉంటూ ఉద్యోగం కోసం ప్రిపరేషన్ అవుతున్న ప్రవళిక "ఎగ్జామ్ వాయిదా" వేయడంతో "సూసైడ్" చేసుకున్నదని వాపోయారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఆ మాట మార్చాడని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటు న్నారని మండిపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత కేసీఆర్ కుటుంబానిదేనని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌ను ప్రజలు, నిరుద్యోగులు బొంద పెట్టాలన్నారు. నిరుద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడొద్దని కోరారు.

వివిధ కేసుల్లో ప్రమేయం ఉన్న
14మంది బైండోవర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎన్నికల కోడ్ అమలు, దసరా పండుగను దృష్టిలో పెటుటకొని జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో ప్రమేయం ఉన్న 14 మందిని శనివారం కాప్రా తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ సీతారాం తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జవహర్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో ప్రమేయం ఉన్న 150 మందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. అంబేద్కర్ నగర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అబ్బగోని రాజుకుమార్ (39) అరెస్ట్ చేసి 3లీటర్ల మద్యం, రూ.4700 పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ గెలుపు ఖాయం



- కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి
- ప్రజల ఆదరణ మాకే ఉంది
- సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి

నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమని, మూడోసారి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం బొమ్మకు బాలయ్య గార్డెన్‌లో సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ బోడుప్పల్ జోన్ అధ్యక్షుడు హరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన 20 వార్షిక ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్మికులకు గత ప్రభుత్వాలు చేసింది శూన్యం అని, వలస వచ్చిన కార్మికులకు కూడా ఉపాధి కల్పించేది సీఎం కేసీఆర్ అని, కార్మిక పక్షపాతి అని అన్నారు. కరోనా సమయంలో ఎక్కువగా నష్టపోయింది కార్మికులే అన్నారు. కేసీఆర్ వారికి అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున కార్మిక సంఘం నాయకులు, సెంట్రింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఖాయం

- ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చి ఇంటికీ పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం బోడుప్పల్‌లోని సూర్యహిల్స్, బొమ్మక్ శాంతమ్మ, నవోదయ కాలనీ, శ్రీవెస్ట్ బాలాజీహిల్స్, మెక్ డోనాల్డ్స్ కాలనీ, న్యూ హేమనగర్ కాలనీ, హేమనగర్, ఈదయ్య నగర్‌లో పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు, యువత, వయోవృద్ధుల కోసం చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన నాటికి మిగులు నిధులతో ఉన్న తెలంగాణ ప్రాంతం తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలయ్యిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే తప్పా నిజమైన లబ్ధిదారులకు ఏ ఒక్కరికీ చేరలేదన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు డ్రయినేజీ, రోడ్ల నిర్మాణాలను పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. అయ్యప్ప స్వామి టెంపుల్ రోడ్డులో నిత్యం మురుగు పారడమే బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మేడ్చల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుంచే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజక వర్గం బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, కార్పొరేటర్ కళ్యాణ్, అజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్‌గౌడ్, విశ్వం గుప్తా, నాయకులు నర్సింగ్, రమేష్, వీరారెడ్డి, వీరాచారి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్ గుప్తా, అశోక్ యాదవ్, హరినాథ్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, రాజుయాదవ్, ఉపేందర్, విజయ్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్ యాదవ్, ఉప్పుగల ప్రశాంత్, బీరప్ప, వినయ్, అరుణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లికది ప్రభుత్వ హత్యే..



- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- నిరుద్యోగులపై పోలీసుల లాఠీచార్జి హేయమైన చర్య

నవతెలంగాణ-మేడ్చల్

నిరుద్యోగ విద్యార్థిని ప్రవల్లికది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి ప్రభుత్వ హత్యేని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. శనివారం రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపం చెంది హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో ఓ ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థిని ప్రవళ్లిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అని వాపోయారు. రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఇది 8వ నిరుద్యోగ ఆత్మహత్యని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు వెచ్చించి హాస్టల్స్‌లో ఉంటూ వేలాది మంది నిరుద్యోగులు చదువుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిరుద్యోగుల ఇబ్బందులు పట్టించుకోవడంలేదన్నారు. అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత నిరుద్యోగ విద్యార్థుల కోసం ఇవ్వడం లేదని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య ఇంటికెళ్లిన కేటీఆర్ నిరుద్యోగ విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదాని ప్రశ్నించారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి తగిన న్యాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటుందని చెప్పారు.

మేడ్చల్‌లో నగదు పట్టివేత



నవతెలంగాణ-మేడ్చల్

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం భారీగా నగదు పట్టుబడింది. మేడ్చల్ పట్టణంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దగ్గర రూ.35 లక్షలు, మరో వ్యాపారవేత్త వద్ద రూ.13లక్షలు, బంగారం షాప్ నుంచి రూ.5లక్షల 68వేలతో పాటు 18 తులాల బంగారం పట్టుకున్నారు. మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో మరో వ్యక్తి నుంచి రూ.62.900లను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం స్క్రీనింగ్ కమిటీ ముందు డబ్బును ప్రవేశపెట్టడం జరుగుతుందని సీఐ నర్సింహా రెడ్డి తెలిపారు. డబ్బులు తరలించిన వ్యక్తులు సరైన ధ్రువపత్రాలను చూపిస్తే నగదును ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పరిశీలన అనంతరం తిరిగి అప్పగిస్తామని ఎస్ఐ నవీన్‌రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్ గౌడ్, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రెషిడెన్షియల్‌లో కొనసాగుతున్న క్రీడలు



నవతెలంగాణ-ఘట్కేసర్

మండల పరిధి అంకుషాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ జగద్గిరిగుట్టలో పాఠశాలలో 9వజోనల్ స్థాయి క్రీడాపోటీలు శనివారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. ఉదయం షాట్‌పుట్ అండర్ 14 విభాగంలో కీర్తన (మహేశ్వరం) మొదటిస్థానం, కీర్తన (నల్లకంచె) ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. అండర్ 17 విభాగంలో మమత (నల్లకంచె) మొదటి స్థానం, సుష్మిత (జగద్గిరిగుట్ట) ద్వితీయస్థానంలో నిలిచారు. అండర్ 19 విభాగంలో ఎస్. మహేశ్వరి (నార్సింగ్) మొదటిస్థానం, శ్యామలత (మహేశ్వరం) ద్వితీయ స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ 800 మీటర్ల పోటీల్లో అండర్ 17 విభాగంలో వర్షిత (కమ్మదానం) మొదటిస్థానం, భానుశ్రీ (జగద్గిరిగుట్ట) ద్వితీయ స్థానం, అక్షిత (జగద్గిరిగుట్ట) తృతీయ స్థానంలో నిలిచారు. అండర్ 19 విభాగంలో హంస (జగద్గిరిగుట్ట) మొదటిస్థానం, అశ్విని (కమ్మదానం) ద్వితీయ స్థానం, నందిని (జగదీర్గుట్ట) తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ నాగకళ్యాణి మాట్లాడుతూ.. కీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటి ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో యాదాద్రి-భువనగిరి కో-ఆర్డినేటర్ రజిని, పీడీలు పాల్గొన్నారు.

టిప్పి టాయ్స్ ప్లే స్కూల్లో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్

బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని టిప్పి టాయ్స్ ప్లే స్కూల్లో చిన్నారి విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన బతుకమ్మ ఎంతగానో అలరించాయి. దీంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఈశ్వరి, లక్ష్మీ ప్రీతి, గంగోత్రి, సరిత, విజయ పాల్గొన్నారు.

అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో
ఘనంగా బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంతో ఏఎస్ రావునగర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ పాఠశాల లో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను సర్వాంగా సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాల్లో ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన దాండియాలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలకు బతుకమ్మ పేర్చే విధానం తెలుపుతూ, బతుక మ్మ పండగ విశిష్టతను తెలిపారు. అనంతరం బతుకమ్మ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రితిక మాట్లాడుతూ.. భావితరాలకు బతుకమ్మ పండగ నేపథ్యం, దాని విశిష్టతను తెలియచేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు కు ఉపాధ్యాయ బృందం దసరా శుభాకాంక్షలు తెలిపారు.

నాగారం సెరినిటీ పాఠశాలలో
బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కీసర

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ పూలను పూజించే విశిష్ట మైన పండుగ. ప్రకృతి ని ఆరాధించే ప్రత్యేక మైన పర్వదినం. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ అని నాగారం సెరినిటీ0 పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. శనివారం నాగారం సెరినిటీ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. ఎంగిలి పూల బతుకమ్మ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుని బతుకమ్మను గంగమ్మ చెంతకు సాగనంపారు. విద్యార్థులు చేసిన బతుకమ్మ అకట్టున్నది.

ప్రదీప్ రెడ్డిని శాలువాతో సత్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జి.ప్రదీప్ రెడ్డి జన్మదిన శుభసందర్భంగా, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్‌తో కలిసి ప్రదీప్ రెడ్డిని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, వాసుదేవరావు, ఆదర్శ్, రాజన్న, శివకృష్ణ, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్సై శ్రీకాంత్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్నికల కోడ్ దృష్ట్యా, ప్రజలు ఎవ్వరూ రూ. 50 వేల నగదు తీసుకెళ్తే దానికి సంబంధించిన రుసుము ,బిల్లులు తప్పని సరి తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అందులో భాగంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కూకట్‌పల్లి ఆల్విన్ కాలని డివిజన్‌లోని ఎల్లమ్మ బండ, తులసి వనం, నవోదయ కాలని వద్ద ఎల్లమ్మ బండ రోడ్డులో జగద్గిరిగుట్ట ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు.

అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేతోనే మా ప్రయాణం

- మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజు



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్కాజిగిరి చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజు, సభ్యులు మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోనే మా ప్రయాణమును కొనసాగిస్తామని మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజు అన్నారు. శనివారం మల్కాజిగిరి, అల్వాల్‌కు సంబంధించిన చికెన్ షాప్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రాజు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే మైనంపల్లి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారందరికీ మైనంపల్లి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జి.రాజు మాట్లాడుతూ మైనంపల్లి మల్కాజిగిరి నియోజకవర్గం శాసనసభ్యుడుగా మల్కాజిగిరిలో అభివృద్ధికి బాటలు వేశారని, వ్యక్తిగతంగా చాలామందికి సహాయం చేశాడని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధే, రాబోయే ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు మైనంపల్లిని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మైనంపల్లి సేవలు ప్రజలకు అవసరమని భావించి మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులందరం కలిసి ఒక తాటిపైకి వచ్చి మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న మైనంపల్లి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి మల్కాజిగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే మీ సమస్యను నా సమస్యగా భావించి మీకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విజయ్, రాజేష్, అజయ్ గౌడ్, విఎన్ఆర్ నాగేష్, గోపాల్, యాదవ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నరసింహారెడ్డి, శ్యామ్, చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానికేతరులకు టికెట్ ప్రకటిస్తే చిత్తుగా ఓడిస్తాం

- మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్



స్థానికేతర్లకు టికెట్ ఇస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కేవలం స్థానికులకు మాత్రమే టికెట్లు కేటాయించాలని, స్థానికేతరులకు టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. ఒకవేళ అలా కాకుండా స్థానికేతర్లకు టికెట్ కేటాయిస్తే మాత్రం వందల సంఖ్యలో నామినేషన్లు పడతాయ న్నారు. ఆర్మూర్‌లో జరిగిన సంఘటన మళ్లీ కూకట్‌పల్లిలో పునరావృతం చేస్తామన్నారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులకు గతంలో ఇవ్వడం వల్ల ఇక్కడ బలంగా ఉన్న క్యాడర్ అంతరించిపోయే స్థితికి వచ్చిందని, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా సుహాసినిని నిలబెట్టడం వల్లే స్థానికేతరులు కాకుండా టికెట్ ఇవ్వడం, మళ్లీ ఇప్పుడు అదే తప్పు చేయవద్దని అధిష్టానాన్ని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ లో ఉన్న కోవర్టులకు మాత్రం టికెట్ ఇవ్వద్దని, అలాకాకుండా స్థానికేతరులకు టికెట్ ఇస్తే డివిజన్ కు 20 మందికి తక్కువ కాకుండా అన్ని డివిజన్ల నుండి నామినేషన్లు వేసి కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎన్నికల్లో తీవ్రంగా ప్రభావితం చేస్తామని యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. అధిష్టానం ఇప్పటికైనా పక్క నియోజకవర్గాలైన శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, సనత్ నగర్ వంటి నియోజకవర్గాల వైపు అభ్యర్థుల కొరకు మంతనాలు జరుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం ప్రకారం తెలుస్తుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అలాంటి వారికి సపోర్ట్ చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

తెలంగాణ మహిళల ఆత్మగౌరవం బతుకమ్మ



- జిల్లా ట్రస్మ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవం బతుకమ్మ పండుగ అని మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మెన్ శివరాత్రి యాదగిరి అన్నారు. శనివారం పాఠశాల క్యాంపస్ గ్రౌండ్ లో విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేస్తూ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో మహిళలు ఓపికతో, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పండగ విశిష్టతను తెలియపరుస్తూ సాంప్రదాయేతర దుస్తులు ధరించి ఆటపాటలతో సంబరాలు చేసుకుంటారని మహిళలకు, యువతులకు, చిన్నారి ఆడపిల్లలకు ఇష్టమైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. దేశ ,రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శివరాత్రి మంగ, డైరెక్టర్లు డాక్టర్. శివరాత్రి శృతివిద్య, శివరాత్రి చైతన్య, శివరాత్రి సాయి, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందని బాపూజీ హై స్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. బతుకమ్మ పండగ వేడుకలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో గల పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టత తెలియజేసేలా పాఠశాలలో అనేక కార్యక్రమా లు నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా విద్యార్థులు పండుగల గొప్పతనాన్ని తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్ఎల్ఆర్ఐటీఎం కళాశాలలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్,ఫార్మసీ కళాశాలలో క్లబ్ 64 ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాప కులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే ప్రకృతి పండుగగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో, బతుకమ్మ ఆట పాటలతో,కోలాటాలతో, నృత్యాలతో, డీజే స్టెప్పులతో అలరించారు. ఈ సందర్భంగా కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అనుశ్రేయ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ఆడపడుచులు సంబరంగా జరుపుకొనే పండుగ బతుకమ్మ పండుగ అని ఇలాంటి ఈ వేడుకను ఘనంగా నిర్వహించడం అనందనీయమన్నారు. ఈ వేడుకల్లో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి డైరెక్టర్ డా. కె. వెంకటేశ్వర రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. అర్షబ్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఎన్నికలపై అవగాహన అవసరం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాన-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరికీ ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తిస్థాయిలో అవగాహన అవసరమని, ఈ విషయంలో అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని విధులు నిర్వహించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, డీసీపీ జానకీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఈఆర్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఫారం 6, 7, 8లకు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు సంబంధించి వివరాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలోని బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో తమకు కేటాయించి విధులు బాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల లొకేషన్లకు సంబంధించిన వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలపై అధికారులకు అవసరమైన ఆదేశాలు, సూచనలు చేశారు. జిల్లాలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని ఎన్నికలకు సంబంధించి సామాగ్రి తరలింపు, రవాణా, రూట్ మ్యాప్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పోలింగ్ రోజు, ఇవిఎంల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అధికారులు, ఇవిఎం, తనిఖీ బృందాల కొరకు వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిర్యాదుల విభాగం క్రియాశీలకంగా పని చేయాలన్నారు.



అక్రమాలపై ఫిర్యాదులకు సీ విజిల్ యాప్ వినియోగించాలి..

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో అక్రమాలు, డబ్బు తరలింపు, ఎన్నికలకు విరుద్ధంగా జరిగే ఘటనలపై ఫిర్యాదు చేయడానికి సీ విజిల్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీ విజిల్ యాప్ పై మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ రూపొందించిన సీ విజిల్ యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్‌లో ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు పాల్పడే విధంగా మద్యం, డబ్బులు పంపిణీ తదితర ఫొటోలు ఇతరాలు ఉంటే అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించినట్లు వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 15 నిమిషాలలో ఫిర్యాదులో తెలియజేసిన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో విచారణ చేసి 30 నిమిషాల్లో సంబంధిత నివేదికను జిల్లా అధికారి పంపాలని తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారి యాభై నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ విషయంలో ఫిర్యాదుకు సంబంధించి చర్యలు తీసుకోలేని యెడల ఆ ఫిర్యాదు మూసివేయబడుతుందని, ఒకవేళ రిటర్నింగ్ అధికారి పరిధిలో కాకపోతే తదుపరి చర్య నిమిత్తము జిల్లా ఎన్నికల అధికారికి పంపబడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీ విజిల్ 24 గంటలు పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయాలన్నీ జిల్లాలోని ప్రజలు, ఓటర్లు సీ విజిల్ యాప్ను వినియోగించుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సహకరించాలని గౌతమ్ ఆకాంక్షించారు.

రాజకీయ పార్టీలకు సువిధ యాప్ ద్వారా ఎన్నికల అనుమతులు

శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా సభలు, సమావేశాలు, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలు, లౌడ్ స్పీకర్లు, ఇంటింటి ప్రచారం, డిస్ ప్లే బ్యానర్లు, బ్యారీకేడ్లు, పార్టీలకు చెందిన ఫ్లాగ్‌లకు సంబంధించి అనుమతులు పొందడానికి వీలుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్? గౌతమ్? తెలిపారు. జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ నవంబరు 3వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని... ఈ నామినేషన్ల ప్రక్రియలో గుర్తింపు పొంది రిజిస్ట్రేషన్ చేసుకొన్న పార్టీల నుంచి శాసనసభ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులకు సులభమైన పద్ధ తిలో "సువిధ యాప్" ద్వారా అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మీటింగ్, ర్యాలీలు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, ఇంటింటి ప్రచారం, డిస్ ప్లే బ్యానర్స్, బారికేడ్లు, ఫ్లాగ్స్ అనుమతులకు సులభతరంగా ఒకే చోట 48 గంటల్లో అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఈ యాప్‌లో అనుమతి పొందిన 72 గంటల పాటు వాలిడిటీ ఉంటుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారని, ఆర్‌వో కార్యాలయాల వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న అధికారిని నియమించామని, వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేస్తారని వివరించారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



- మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు, శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్, భగత్ సింగ్ మార్గ్‌లో గల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఎంతో హుషారుగా సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగ ల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పండుగల గొప్పతనాన్ని తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిర్రు శోభారాణి, డైరెక్టర్లు సాయిప్రియ, సాయి శ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం

ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాన-సిటీబ్యూరో

గ్రూప్ 2, డీఎస్సీ అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు , నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గ్రూప్ 2 , డీఎస్సీ అభ్యర్థి ప్రవళిక టీఎస్‌పీఎస్‌సీ నిర్లక్ష్యము కారణంగానే ఆత్మహత్య చేసుకుందన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పైరావీలకు కేరాఫ్‌గా మారిందన్నారు. టీఎస్‌పీఎస్‌సీ సకాలంలో పరీక్షలు నిర్వహించక పోవడంతో ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. టీఎస్‌పీఎస్‌సీ పూర్తిగా రద్దు చేయాలన్నారు. ప్రవళిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రవళిక కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుదోగ్యులు ఉదోగ్యం రాలేదు అని నిరాశ చెంది ఆత్మహత్య చేసుకోకూడదు అన్నారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని కోరారు. విద్యార్థులు, నిరుదొగ్యులకు ప్రజా పార్టీ అండగా ఉంటుందన్నారు. విద్యార్థుల తరుపున ప్రజా పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. మహిళలకు బతుకమ్మ పండుగ అంటే ఎంతో ఇష్టం ఉంటుందన్నారు. 9 రోజుల పాటు జరుపుకునే ఈ పూలపండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. అనాధిగా ఈ ఉత్సవా లను మహిళలు జరపు కోవడం ఆనవాయతీగా వస్తోందన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నియోజకవర్గంలో మని మహిళలందరికి బతుకమ్మ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సెయింట్ అంథోనీ విద్యాసంస్థలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి, సూచిత్ర బ్రాంచీలలోని సెయింట్ అంథోనీ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు శనివారం పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి పూలతో చేసిన బతుకమ్మలతో ఆటపాటలతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది. బతుకమ్మ పండుగ విశిష్టత ను విద్యార్థులు నృత్య రూపము ద్వారా చూపరులను ఆకట్టుకున్నారు. నవరాత్రుల, బతుకమ్మ, దసరా పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు మాట్లాడుతూ పూలను పూజించే సంస్కృతి మనదని, ఆ సంస్కృతిని ముందు తరాలకు తెలియజేసిన బాధ్యత మనపై ఉందన్నారు. పండుగలు ప్రకృతిలో భాగంగా ఉంటూ మన దేశ సంస్కృతి, సంప్రదాయంలు ముందు తరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ నరిశెట్టి సరిత, ప్రిన్సిపాల్ క్రిస్టీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకునే దసరా ఉత్సవాల దాండియా నైట్స్



- గచ్చిబౌలిలోని ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్క్‌లో 10 రోజుల హంగామా

నవతెలంగాన-సిటీబ్యూరో

దసరా ఉత్సవాలు ఆకట్టుకునేలా 10రోజుల దాండియా నైట్స్ ఉత్సవాలను హైదరాబాద్ మోడల్స్, ఏ1 కాస్టింగ్ హౌస్ కలిసి ఈ నెల 15 నుండి 24వ తేదీ వరకు గచ్చిబౌలి లోని ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్క్‌లో "సెలబ్రిటీ దాండియా నైట్స్" 7వ సీజన్ ను నిర్వహించనున్నారు. ఈ పది రోజుల వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను ఫ్లిప్ సైడ్ అడ్వెంచర్ పార్క్‌లో నిర్వహించారు. దసరా పండుగ విశిష్టతపై పది రోజుల వేడుకలు, డిజే సంగీతంతో రంగురంగుల దాండియా నృత్యాలు, విభిన్న రుచుల ఆహారం, ప్రముఖుల సందర్శనలు కలిగి ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటి సెజల్ మాండవియా, హైదరాబాద్ మోడల్స్ వ్యవస్థాపకుడు వంశీ పల్లె, నటి నవీన రెడ్డి, ఏ1 కాస్టింగ్ హౌస్ వ్యవస్థాపకుడు మధు, డీజే బ్లాక్, డీజే డైంటీ తదితరులు పాల్గొన్నారు. సెలబ్రిటీ దాండియా నైట్స్ 7వ సీజన్‌ను నిర్వహించడం పట్ల వంశీ పల్లె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి వినోదంతో ప్రేక్షకులకు దసరా నవరాత్రి అనుభూతిని అందించడానికి టీమ్ సన్నద్ధమవుతోంది అన్నారు. ఈవెంట్‌లో లైవ్ మ్యూజిక్ వంటి అనేక ఆకర్షణలు ఉంటాయి. ప్రత్యక్ష ప్రసార డిజే, ధోల్, ప్రామాణికమైన ఆహార కౌంటర్లు, ప్రత్యక్ష గాయకులు, ప్రముఖుల సందర్శనలు, దాండియా సెటప్, స్పోర్ట్స్ అరేనా వంటివి ఆహుతులను అలరించనున్నాయి. పిల్లలు, పెద్దలు, జంటలతో పాటు ఆసక్తి ఉన్నవారికి ముందస్తు పాస్‌లను అందిస్తున్నామని వంశీ పల్లె తెలిపారు. మరింత సమాచారం కోసం 9291551917 నంబర్లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

బతుకమ్మ పండుగ సంస్కృతికి ప్రతీక

- ప్రిన్సిపాల్ డి.అరుణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం 129 డివిజన్ పరిధిలోని సూరారం విశ్వకర్మ కాలనీ "స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ "లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డి.అరుణ, డైరెక్టర్ డి.రాందాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం మనందరిపైన ఉన్నదని తెలిపారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. విద్యార్థినులు మహిళ ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, ఉషారుగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | అక్టోబర్ 15, 2023 | www.navatelangana.com



బతుకమ్మ సంబరాల్లో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ సోదరుడు, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ కుమార్తె ఎంగిలి పూల బతుకమ్మతో కుమారి కొలుకుల కీర్తి.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కంటైనర్ లారీ ఢీకొని ఇద్దరు మృతి





నవతెలంగాణ- మేడ్చల్

కంటైనర్ లారీ సృష్టించిన బీభత్సంలో రోడ్డు దాటు తున్న ఒక యువతి మృతి చెందగా మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శని వారం చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం మేడ్చల్ జాతీయ రహదారి 44పై అంబేద్కర్ విగ్రహం సమీపంలో సాయంత్రం 7.40గంటల ప్రాం తంలో యశోద (28) అనే యువతి రోడ్డు దాటుతుండగా కంటైనర్ లారీ ఢీకొనడంతో యువతి అక్కడి కక్కడే మృతి చెందింది. కంటైనర్ లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోవడంతో ఆ వాహనం ముం దుకు దూసుకెళ్లి మరో వ్యక్తి సుభాష్ చంద్ర(40)ను బలంగా ఢీకొట్టడంతో అతను కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం ఇద్దరిని ఢీకొని అంతటితో ఆగకుండా సమీపంలో ఉన్న మార్బుల్ షాప్ లోకి దూసుకెళ్లింది.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రతిజ్ఞ

- ఓయూ ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్



నవతెలంగాణ-ఓయూ

గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞను ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా, వ్యతిరేక విధానాలను అవలంబించిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థి, నిరుద్యోగ మిత్రులారా గ్రామాలకు తరలి ప్రజలను చైతన్య పరచి బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా పని పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు గ్యార నరేష్, ఓయూ కార్యదర్శి నెల్లి సత్య హైదరాబాద్ అధ్యక్షులు చైతన్య యాదవ్, ఓయూ అధ్యక్షులు ఇరిగి లెనిన్, నాయకులు కళ్యాణ్, రాజు, రాధాకృష్ణ, గోపాల్, రాఘవేందర్, సుమన్, ఉదయ్, సంతోష్, కార్తీక్, ప్రదీప్, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రవళిక హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ
- బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్





నవతెలంగాణ-ఓయూ

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ అనుసరిస్తున్న తీరుపట్ల తెలంగాణ విద్యార్థి జేఏసీ, ఓయూ జేఏసీ చైర్మెన్ గాదె వెంకట్, అధ్యక్షుడు పూసల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానంటూ ప్రకటిస్తూ మరొకవైపు కోర్టుల ద్వారా కాలయాపన చేస్తూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు కుటుంబాలను విడిచి అప్పులు చేసి ప్రయివేటు హాస్టల్లో ఉంటూ కోచింగులు తీసుకున్న ఉద్యోగాలు రాని దుస్థితి ఎదురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో గ్రూప్-2 కు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగి ప్రవళిక మానస్థాపానికి చెంది ఆత్మహత్యకు పాల్పడడం ముమ్మాటికి ప్రభుత్వం హత్య నేనని అన్నారు. వెంటనే ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ని రద్దు చేసి, ప్రవళిక ఆత్మహత్యకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రవళిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విద్యార్థి జేఏసీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ వైస్‌చైర్మెన్ సాగబోయిన పాపారావు, అధికార ప్రతినిధి గద్ద క్రాంతి కిషోర్, నాయకులు కుమార్, శివ పాల్గొన్నారు.

ప్రవళిక ఆత్మహత్య కు నిరసనగా ఓయూలో నిరసన

ఎన్ఎస్‌యుఐ ఓయూ కమిటీ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ప్రవళిక ఆత్మహత్యకు నిరసనగా లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు విద్యార్థులు నిరుద్యోగులు ర్యాలీగా వచ్చి ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థిని, విద్యార్థులు మౌన దీక్ష చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించనందుకే ఈనాడు ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. ప్రవళిక ఆత్మహత్య కారకులు ప్రత్యక్షంగా ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ ఓయూ అధ్యక్షుడు మేడ.శ్రీను,స్టేట్ సెక్రెటరి,వెంకట్ నాయక్ తేజవత్, వెలిగొండ నరసింహ తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ అధ్యక్షుడు, చంద్రశేఖర్ టీఎస్పీ జాక్ చైర్మన్ వికాస్,ఎన్ ఎస్ యూఐ ప్రెసిడెంట్ లత విశ్వజన్, టీఎస్పీ జాక్ రాష్ట్ర సెక్రటరీ, స్వాతి విద్యార్థి నాయకురాలు, సుమన్ గౌడ్, పరంధాములు చందు వినయ్ భీమ్సేన్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభమయ్యిందని, ఆడబిడ్డలంతా మరింత ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలను జరుపుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంప్రదాయాలను ఆచారాలను పద్ధతులను సంస్కృతులను చాటి చెప్పే ప్రాచీన పండుగ బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ- బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు, చిన్న పెద్ద అనే భేదం లేకుండా అందరూ కలిసి ఆనందంతో చేసుకునే రాష్ట్ర అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. తొమ్మిది రోజులు తొమ్మిది తీరులుగా బతు కమ్మ పండుగను జరుపుకుంటామని ఆమె పేర్కొన్నారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై ఆఖరి రోజు అన్ని రకాల ఫలహారాలు చేసి నైవేద్యం పెడుతూ స ద్దుల బతుకమ్మను నిర్వహించుకుని అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-బంజారాహిల్స్

బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యి ప్రమాదంలో చిక్కుకున్న బస్సును డ్రైవర్ చాకచక్యంతో అప్రమత్తమై ప్రమాదం నుంచి ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఘటన బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో కేబీఆర్ పార్కు వద్ద చోటుచేసుకుంది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ11 జెడ్ 6245, నెంబర్ ఆర్టీసీ బస్సు కోటి నుండి పటాన్‌చెర్వు సుమారుగా 45 మంది ప్రయాణి కుతో ప్రయాణిస్తుంది. సడన్‌గా బస్సు బ్రేక్‌లు ఫెయిల్ అయ్యి ఈ ప్రమాదం చోటు చేకుందని ప్రయాణికులు, డ్రైవరు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొన ప్రమాదానికి గల కారణాలను డ్రైవర్‌ను, ప్రయాణికులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

అమీర్‌పేట డివిజన్‌లో హైదరాబాద్ జిల్లా రిపోర్టర్ల వర్క్‌షాప్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హైదరాబాద్ జిల్లా నవతెలంగాణ రిపోర్టర్ల వర్క్‌షాప్‌ను అమీర్‌పేట డివిజన్‌లో ధరంకరం రోడ్డులో గల వివేకానంద కమ్యూనిటీ హాల్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ శేషు కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ వాస్తవ సమస్యలను నవతెలంగాణ దినపత్రిక వెలుగులోకి తీసుకొస్తుందని, ఏ పార్టీకి అమ్ము డుపోయేది కాదని, నిజాలను ఈ పత్రిక నిర్భయంగా రాస్తుందని నవ తెలంగాణ సీజీఎం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా జీఎం లింగారెడ్డిని అదేవిధంగా రిపోర్టర్లను ఆయన అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ శేష్ కుమార్‌ని సీజీఎం ప్రభాకర్ శాలువ కప్పి సత్కరించారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్లో దసరా, దీపావళి వీక్లీ బంపర్



నవతెలంగాణ-బేగంపేట్

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రస్తుతం అన్ని పండగ సీజన్లను దృష్టిలో పెట్టుకొని-అన్ని తరాల కుటుంబ సభ్యుల కోసం-'ఆల్ న్యూ ఫెస్టివ్ కలెక్షన్ ఫర్ ఎంటైర్ ఫ్యామిలీ' పేరుతో సరికొత్త విక్రయాలకు శుభారంభం చేసిందని సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. దీనిలో పట్టుచీరల సరికొత్త పండగ కలెక్షన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా, దీపావళి సందర్భంగా అక్టోబర్ 7 నుంచి నవంబరు 11 వరకు లక్కీ డ్రా, బంపర్ డ్రాలను నిర్వహిస్తోందని, మున్నెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో - అక్టోబర్ 28న దసరా బంపర్ డ్రాలో 20 కార్లు, నవంబరు 11న దీపావళి బంపర్ డ్రాలో 15 కార్లు అందుకునే అదృష్ట విజేతలను ప్రకటిస్తారని తెలిపారు. తెలంగాణలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్ కొనుగోలు చేసిన వారికి మాత్రమే వర్తించే ఈ స్కీములో 2500 మంది విజేతలకు రూ.5 కోట్ల విలువ చేసే అద్భుతమైన బహుమతులను సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఇస్తోందని. వీటిలో, లక్కీడ్రాలో - 35 ఆల్టో కార్లు, 100 గ్రా.ల బరువున్న 600 వెండి గ్లాసులు, 600 టిసిల్ 32" టీవీలు, 600 వెట్ గ్రైండర్లు, 665 ఫైర్బోల్ట్ స్మార్ట్ వాచీలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతీ శనివారం రాత్రి 9 గంటలకు కస్టమర్ల సమక్షంలో వారి చేతనే వీక్లీ డ్రా తీసి, విజేతల పేర్లు ప్రకటించడం ఇందులోని విశేష ఆకర్షణగా నిలుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో గల సౌత్ ఇండియా షాపింగ్ మాల్లో మాత్రమే కొనుగోలు చేసేవారు ప్రతి రూ.500ల కొనుగోలుపై ఒక లక్కీడ్రా కూపన్ పొందుతారని, ఈ అవకాశాన్ని కస్టమర్లు సద్వినియోగం చేసుకుని అదృష్ట విజేతలుగా నిలవాలని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. తమ షోరూంలో శారీస్ వేర్, మెన్స్వేర్, లేడీస్ వెస్టర్న్ వేర్, కిడ్స్ వేర్, చూడీదార్స్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్లు, బ్రాండెడ్ లేడీస్ వేర్ లేటెస్ట్ ట్రెండికు అనుగుణమైన దసరా-దీపావళి సందర్భంగా ప్రతిరోజూ అద్భుతమైన కలెక్షన్లు అతితక్కువ ధరలకే లభిస్తాయని తెలియజేశారు.

పాల్ రావాలి పాలన మారాలి : పాల్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో పాల్ రావాలి పాలన మారాలి అని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కెఏపాల్ అన్నారు. ఈ మేరకు ఓయూలో ప్రవళ్లిక ఆత్మహత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కడ ఆంధ్రప్రదేశ్ బాగుపడాలని, ఇక్కడ తెలంగాణ బాగుపడాలని పెద్దలు అందరూ వచ్చి మద్దతు ఇచ్చారన్నారు. కేసీఆర్ తెలంగాణకు మద్దతు ఇవ్వాలని కోరారని, నన్ను అందరూ సికింద్రాబాద్ నుంచి పోటీ చేయమని అడుగుతున్నారని ప్రజా శాంతి వ్యవస్థాపకుడు కెఏ పాల్ తెలిపారు. అలా కాకుండా దొంగలు, గజ దొంగలు, కుటుంబ పాలన కావాలి అంటే మీ ఇష్టం అని అన్నారు. విద్యార్థులు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోకుండా పోరాడి గెలవాలి అన్నారు.

మంత్రి తలసాని ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుందని, బీజేపీ నుండి ఇటీవల పెద్ద సంఖ్యలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. కాగా శనివారం అమీర్‌పేట డివిజన్‌కు చెందిన పలువురు మాజీ కార్పొరేటర్ శశికుమారి ఆధ్వర్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారని, డివిజన్ మాజీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రాజ్ పురోహిత్ నాయకత్వంలో సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సనత్ నగర్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వివిధ బాషలు, వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని కూడా తమ బిడ్డలుగానే కేఆర్ చూసుకుం టున్నారన్నారు. వారి అభి వృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటూ అవసరమైన సహకారం అందిస్తూ వస్తుందని చెప్పారు. ఎన్నికల సమయంలో మాయ మాటలతో చుట్టపు చూపుగా వచ్చే పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభి వృద్ధి కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందన్నారు. వివిధ పార్టీల నుండి పార్టీలో చేరుతుం డటమే అందుకు నిదర్శనం అని మంత్రి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైన్ సింగ్, దేవేందర్ సింగ్, సర్దార్ బేగ్ సింగ్, సామిక్ పాల్, అశోక్ మంచాల, అశ్విన్ రాజ్ పురోహిత్, దర్శన్ రాజ్ పురోహిత్, భాను శ్రీకాంత్, అశోక్ రాజ్ పురోహిత్, విజయ్ సింగ్ రాజ్ పురోహిత్, శంకర్ లాల్‌కచ్వా,శ్రవణ్ రాజ్ పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవళికది ప్రభుత్వ హత్యే : దయాకర్



నవతెలంగాణ-ఓయు

ప్రవళిక మృతికి కెసిఆర్ ప్రభు త్వమే బాధ్యత వహించాలి అంటూ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిరుద్యోగ ఫ్రెంట్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శనివారం రాత్రి ఓయూలో దయాకర్ ఆధ్వర్యంలో ప్రవళిక మృతికి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌతమ్,ఢిల్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అలీ, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ రియాజ్, కాంగ్రెస్ నాయకులు బాలలక్ష్మి మాట్లాడుతూ ప్రవళిక ఆత్మహత్య పోలీసులు ఇతర కారణాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే అన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీను,విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.


నిర్బంధాలతో ఉద్యమాన్ని అపలేవు : ప్రొ.కోదండరాం



నవతెలంగాణ-ఓయు

సడక్ బంద్ కార్యక్రమానికి నిర్బంధం దురదృష్టకరం అని టీజేఏసీ అధినేత కోదండరామ్ అన్నారు. టీఎస్ పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, నూతన బోర్డు నియమించిన తరువాతే ఉద్యోగ నోటిఫికేషన్‌లు వేసి పారదర్శకంగా ఉద్యోగాల నియామకాల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, టీజేఎస్, బీఎస్పీ, సీపీఐ ఎంఎల్, ఎన్‌డీ సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా, సీపీఐ, సీపీఎం, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సడక్ బంద్ కార్యక్రమానికి చేపట్టాలనుకున్నారు. శనివారం తార్నాకలోని పోలీసులు భారీగా కోదండరామ్ నివాసం చుట్టూ మోహరించారు. ఉదయం 6 గంటల నుం డే విద్యార్థి సంఘాల నేతలు, నిరుద్యోగులు అఖిల పక్షం నాయకులు కోదండరామ్ నివాసానికి చేరుకుని సడక్ బంద్ కార్యక్రమానికి పూనుకున్న సమయంలో పోలీసులు అప్రమత్తం అయి అఖిల పక్షం నాయకులు కోదండరామ్ నివాసంలో నిర్బంధించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ అంసమర్థ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే తెలంగాణలో నిరుద్యోగులకు ఈ పరిస్థితి దాపురించిందని, తెలంగాణ ఒక్క ఉద్యోగ పరీక్షలను సక్రమంగా నిర్వహిం చలేని టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని నిరుద్యో గులు, అఖిల పక్షం, విద్యార్థి సంఘాలు అడిగితే బోర్డును ఎందుకు రద్దు చేస్తా లేదో, దీని వెనుక ఉన్న అసలు దోషులు ఎవరో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సడక్ బంద్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన అఖిల పక్ష, విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాల నాయ కులను, నిరుద్యోగులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనకు 44 రోజులే సమయం ఉందని రాబోవు ఎన్నికల్లో ఆయన పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నేతలు గోవర్ధన్, అరుణ, చలపతి రావు,సర్దార్ వినోద్ కుమార్, సలీం పాషా, నర్సయ్య, శ్రీధర్, ఆశప్ప, మోహన్ రెడ్డి, తుల్ల రెడ్డి, అరున్ కుమార్, ఆంజనేయులు, రవి కంత్, శ్రీనివాస్, బసంత్, నరహరి, అంజిగౌడ్,రమణ నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ బ్రదర్స్‌లో దసరా దీపావళి ధమాకా



నవతెలంగాణ-బేగంపేట్

దసరా, దీపావళీ పర్వదినాలను పురస్కరించుకుని అక్టోబరు 7నుంచి నవంబరు19 వరకు ఆర్ఎస్ బ్రదర్స్ సంస్థ ఆధ్వర్యంలో దసరా దీపావళి ధమాకాను నిర్వ హిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. ఇం దులో భాగంగా తమ అభిమాన కొనుగోలుదార్లకు వారం వారం బంపర్ డ్రాల ద్వారా 150 టవీఎస్ జ్యూపిటర్ బైకులను బహుమతులుగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 15,22,29 , నవంబరు 5,12,19 తేదీలలో వచ్చే ఆదివారాల నాడు రాత్రి 9గంటలకు కస్ట మర్ల సమక్షంలో, కస్టమర్ల చేతనే డ్రా తీయించడం ఇం దులోని ప్రత్యేకతని వారు తెలిపారు. రూ.500ల విలువ చేసే ప్రతీ కొనుగోలుపై లక్కీడ్రా కూపన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దసరా పండుగ కోసం సరికొత్త పండుగ కలెక్షన్లలో పట్టు చీరలు, మెన్స్వేర్, కిడ్స్‌వేర్ అతితక్కువ ధరలకే అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆర్.ఎస్ బ్రదర్స్ తమ అభిమాన కొనుగోలు దా రులను ఆహ్వానిస్తోందని సంస్థ నిర్వాహకులు తెలియజేశారు.

డివిజన్‌లో బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియో జకవర్గంలో షేక్‌పేట డివిజన్ బూత్ కమిటీ సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయని, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. బీఆర్ఎస కంచుకోటగా మారడానికి కార్యకర్తలు బాగా కష్టపడ్డారని, నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, శాశ్వత నీటి సమస్య కోసం నీటి పైపు లైన్లు, సీసీరోడ్ల నిర్మాణం, పేద దళితుల కోసం దళితబంధు, బీసీ వర్గ ప్రజల కోసం 1,00,000/- ఆర్థిక సాయం మైనారిటీ పథకానికి పూర్తి రాయితీ వంటి పథకాలను ప్రజల కోసం తీసుకొచ్చారన్నారు. కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్,గౌరీ శంకర్, ఎల్లేష్, పార్వతి, సరస్వతి, లత, రమేష్, శ్రీనివాస్, రాము, మహేష్, సరిత, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని ప్రేమించే సంస్కృతి తెలంగాణకే సొంతం



మాజీ కార్పొరేటర్..తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ పంచశీల పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసా పేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీరొక్క పూలను వరుసలో పేర్చి పూజించి, ప్రకృతిని ప్రేమించే సంస్కృతి తెలంగాణకు మాత్రమే సొంతం అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దాదాపు ప్రతి పాఠశాలలో చిన్నారులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పంచశీల స్కూల్స్ అధినేత డి.శ్రీనివాస్, అరుణ్, వీరాచారి, వినోద్, రమేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఖాయం



తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీని అందిస్తుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివా స్ యాదవ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 50 ఎండ్ల చరిత్రలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో వందల కోట్ల నిధులు విడుదల చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిం ద న్నారు. సీసీ రోడ్లు, వీధిదీపాలు, కమ్యూ నిటీహల్స్, మంచినీటి సౌకర్యం. సివరైజ్ సమస్య ఇలా ప్రతి సమస్యను పరిష్కరించామని, తాను ఎంత అభివృద్ధి చేశానో ప్రజ లందరికి తెలుసునని, ఆ అభివృద్ధి చేసినందుకు ప్రజలు తనకు భారీ మెజార్టీని అందిస్తాతారన్నారు. బేగంపేట డివి జన్‌లోని అద్భుతమైన మోడల్ మార్కెట్, మల్టీపర్పస్ ఫం క్షన్‌హాల్, నాలాల ఆధునికరణ, బన్సీలాల్‌పేట, రాం గోపా లేపేట, అమీర్‌పేట, పనజనగర్ డివిజన్లలో ఎక్కడ చూ సిన అభివృద్ధే కనబడుతాని చెప్పుకొచ్చారు. ఇక ఫీం చన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, దళితబంధు, బీసీ బంధు లాంటి పథకాలు దేశంలో ఎక్కడ కూడ లేవన్నారు. ఇక తనకు ఎన్నికలలో పోటీ చేయడం కొత్తమే కాదన్నారు. 16వ తేదీన జలవిహార్‌లో జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని, 18వ తేదీన సికింద్రాబాద్ పద్మశాలి భవన్‌ల్లో బుట్టేవల్ కమిటీ సమావేశం, ఇలా వరుసగా కార్యక్ర మాలు ఉంటాయన్నారు. ఎన్నికల ప్రచారంలో తాము చేసిన అభివృద్ధిని మాత్రమే ప్రజడు వివరిస్తామని తెలియజేశారు. నవంబర్ 8వ తేదీన ఎమ్మెల్యే అభ్యర్థిగా సమినేషన్ వేస్తున్నట్లు ప్రకటిం చారు. బన్సీలాల్ పేట డివిజన్‌లోని జబ్బర్ కాంప్లెక్స్ వద్ద నుండి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ సీటిలైన్ మీదుగా బాటి, ప్యాట్స్ సెంటర్, హరి హరకళాభవన్ మీదుగా సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయానికి చేరుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీతోనే తన విజయం ఖరారు అవుతున్నదని తెలిపారు.

యస్.యస్.డి గ్రామర్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

చెడుపై సాధించిన విజయానికి ప్రతికగా ఈ బతుకమ్మను నిర్వహిస్తారని విద్యార్థులకు అవగాహన పరిచే విధంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల చేత నాటకాలు, నృత్య ప్రదర్శనలతో తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పూలను పేర్చి ప్రకృతితో మనకున్న ప్రాముఖ్య తను తెలియజేస్తూ సద్దుల బతుక మ్మను, శరన్న వరాత్రులు, అమ్మవారి అవతా రాలను విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ సురభి రవీంద్రరావు, సురభి దుర్గావాణి, చెన్నమనేని సమతి, సుంధి లేజన్సీని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నాయకులతో సమావేశం నిర్వహించిన గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి పార్ట్ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కూకట్‌పల్లి డివిజన్ పార్ట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఫోటో స్టూడియోలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఫోటో స్టూడియోలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం జగద్గిరిగుట్ట సమీపంలోని శ్రీనివాస్ నగర్, చివరి బస్ స్టాప్‌లో గల నవ్య ఫోటో స్టూడియోను రఘునందన్ నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో స్టూడియో యజమాని రఘునందన్ పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కావడంతో ఫోటో స్టూడియోలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో ఫోటో స్టూడియోలోని కంప్యూటర్లు(2), కెమెరాలు (2), ప్రింటర్లు(2), ఫ్లాష్ లైట్లు(2) జిరాక్స్ మిషన్,హార్డ్ డిస్కులు(2), భారీగా ఫర్నిచర్ కాలిపోయిందని బాధితుడు తెలిపాడు. ఈ ఘటనలో ఐదారు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూరోగైనకాలజీ రంగంలో సరికొత్త టెక్నాలజీ



అత్యాధునిక చికిత్సలతో సమస్యలు దూరం
మహిళలు సమస్యలను దాచుకోకూడదు
అంతర్జాతీయ వైద్యనిపుణుల సూచనలు
కిమ్స్ ఆస్పత్రిలో మూడు రోజుల సదస్సు

నవతెలంగాణ-సిటిబ్యూరో

మహిళల్లో చాలా మందికి మూత్రం ఆపుకోలేకపోవడం, కడుపు కింది భాగంలో నొప్పి, కొన్ని అంతర్గత అవయవాలు కిందికి జారిపోవడం లాంటి సమస్యలు ఉంటాయని.. వాటిని చెప్పుకోవడానికి వైద్యుల వద్దకు వెళ్లలేక, మొహమాటపడి ఆగిపోవడంతో మరింత తీవ్రం అవుతాయని పలువురు వైద్యులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి, యూపీఏల సంయుక్త సహకారంతో నగరంలోని కిమ్స్ ఆస్పత్రి ప్రాంగణం, ఉస్మానియా మెడికల్ కాలేజీలలో యూరోగైనకాలజీ రంగంలో వస్తున్న అత్యాధునిక చికిత్సా పద్ధతులపై మూడు రోజుల సదస్సు జరిగింది. శుక్ర, శని, ఆదివారాల్లో జరిగిన ఈ సదస్సులో పలు దేశాలకు చెందిన యూరోగైనకాలజీ నిపుణులు కూడా పాల్గొని ఈ రంగంలో వస్తున్న మార్పులు, చికిత్సా పద్ధతులలో వస్తున్న కొత్త టెక్నాలజీలను పరిచయం చేశారు. సాధారణంగా సమస్యలు ఉన్నప్పుడు మహిళలు యూరాలజిస్టుల వద్దకు వెళ్లడానికి వెనకడుగు వేస్తారని, యూరాలజిస్టులలో అత్యధిక శాతం పురుషులు ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని వైద్యులు చెప్పారు. అందుకే ఇప్పుడు యూరో గైనకాలజీ అనే ప్రత్యేక విభాగం వచ్చిందని, దీనిద్వారా ఇలాంటి సమస్యలను మొదట్లోనే గుర్తించి వస్తే.. మందులతో కూడా నయం చేయొచ్చని.. పరిస్థితి మరీ తీవ్రంగా ఉంటే శస్త్రచికిత్సలు కూడా అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. భారతీయ మహిళల్లో దాదాపు 40 శాతం మందికి ఈ తరహా సమస్యలు ఉన్నా, ఇప్పటికీ వైద్యులకు చూపించుకునేవారు తక్కువగానే ఉంటున్నారని చెప్పారు. గతంతో పోలిస్తే కొంత అవగాహన పెరిగిందని.. మొదట్లో యూరోగైనకాలజీ విభాగానికి రోజుకు కేవలం ఇద్దరు ముగ్గురే వస్తే, ఇప్పుడు దాదాపు 20 మంది వరకు వస్తున్నారని వివరించారు. సమస్యను మొదట్లో నిర్లక్ష్యం చేస్తే పెద్ద వయసు వచ్చిన తర్వాత మూత్రం అసలు ఆపుకోలేక దుస్తుల్లోనే పోసేస్తారని.. అలాంటప్పుడు బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడతారని తెలిపారు. సాధారణంగా దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మూత్ర విసర్జన లేదా కొద్దిగానైనా మల విసర్జన అవుతున్నట్లు అనిపిస్తే వెంటనే యూరో గైనకాలజిస్టులకు చూపించుకోవాలని అన్నారు. ఉస్మానియా వైద్యకళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మృతదేహాల మీద శస్త్రచికిత్సా పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. దేశంలోని పలు ప్రాంతాలతో పాటు కొన్ని విదేశాల నుంచి కూడా గైనకాలజిస్టులు, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొని, ఈ రంగంలో చికిత్సా పద్ధతులపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ, గైనకాలజిస్టులకు చిన్నపిల్లల సమస్యలు ఎలా ఎదుర్కోవాలో ఎవరూ చెప్పక్కర్లేదన్నారు.కిమ్స్ ఆస్పత్రి ఈ దేశానికి, రాష్ట్రానికి అందిస్తున్న సేవలు అద్భుతం అని, డాక్టర్ భాస్కరరావును అభినందించకుండా ఉండలేకపోతున్నాను అన్నారు. అక్టోబరు నెల రొమ్ము కేన్సర్ అవగాహన మాసం అని, ఈ సమయంలో కిమ్స్ ఆస్పత్రి ఈ అంశంపై గ్రామీణ ప్రాంతాల్లోనూ అవగాహన పెంపొందించేందుకు అద్భుతంగా పని చేస్తోందన్నారు.యూరోగైనకాలజీ సరికొత్త స్పెషాలిటీ అని, పెద్దవయసు మహిళల్లో ఈ సమస్యలు ఎక్కువ అన్నారు. కిమ్స్ ఆస్పత్రి యూరోగైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ అనురాధ కోడూరికి ధన్యవాదాలు తెలిపారు. ఆమె ఈ రంగంలో సాధించిన నైపుణ్యం అమూల్యం అని, ప్రతి ఆస్పత్రిలో ఇలా ఈ రంగంలో విజ్ఞానం ఉన్న వైద్యులు ఉండటం చాలా అవసరం అన్నారు. ప్రభుత్వాస్పత్రిలోనూ ఈ స్పెషాలిటీ ఉండాలని నేను డాక్టర్ అనురాధతో చర్చిస్తుంటే, తనకు అక్కడ కూడా సేవ చేయడం ఇష్టమేనని ఆమె అన్నారని తెలిపారు. ఇలాంటి స్ఫూర్తి ఈ హాల్లో మొత్తం కనపడుతోందన్నారు. గైనకాలజీ రంగంలో అపార అనుభవం ఉన్న డాక్టర్ నీనా దేశాయ్‌ని చూస్తే స్ఫూర్తిదాయకంగా అనిపిస్తారని తెలిపారు. పీజీ విద్యార్థులందరూ యూరోగైనకాలజీ రంగంలో మంచి నైపుణ్యం పొందాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో అవగాహన స్థాయి మారుతుందని, అందువల్ల గ్రామీణ ప్రజలకు ఈ సమస్యల గురించి అవగాహన పెంచాలన్నారు. డాక్టర్ భాస్కరరావు ఒక మొబైల్ యూనిట్‌ను కూడా అందిస్తున్నారు అని, గ్రామీణులకు ఈ తరహా సమస్యల గురించి చెప్పాలి అన్నారు. సరికొత్త టెక్నిక్‌లు నేర్చుకుని, ప్రజల జీవన నాణ్యత పెంచడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.భాస్కరరావు, సదస్సు ఛైర్‌పర్సన్లు డాక్టర్ బాలాంబ, డాక్టర్ నీనా దేశాయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ అనురాధ కోడూరి, అంతర్జాతీయ యూరో గైనకాలజీ నిపుణులు ప్రొఫెసర్ పీటర్ ఎన్. రోసెన్‌బ్లాట్, డాక్టర్ హెఖీ ఎలిజబెత్ రిచర్, డాక్టర్ మార్లీన్ కార్టన్, డాక్టర్ మైఖేల్ డి.మొయిన్, డాక్టర్ రోజర్ పి.గోల్డ్ బెర్గ్, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నిపుణులు డాక్టర్ జె.బి. శర్మ, డాక్టర్ సంజయ్ పాండే, డాక్టర్ సుయాష్ నావల్, డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ శ్రీకళా ప్రసాద్, డాక్టర్ అమితా జైన్, డాక్టర్ తమిళ్ సెల్వి, డాక్టర్ మీరా రాఘవన్, డాక్టర్ రాజేష్ తనేజా, డాక్టర్ మంగేష్ నర్వాడ్కర్ తదితరులు తమ విలువైన సూచనలు అందించారు. ఈ మొత్తం కార్యక్రమానికి అనుసంధాన కర్తలుగా డాక్టర్ నిర్మలా పాపల్కర్, డాక్టర్ బిందుప్రియ, డాక్టర్ అనురాధ పాండా, డాక్టర్ అపరాజితా డిసౌజా వ్యవహరించారు.

టీఎంఏ-నియో ఆధ్వర్యంలో 250 మంది మెడికోల "మెడ్ వోయేజ్"



నవతెలంగాణ-సిటిబ్యూరో

ఉబ్జెకిస్థాన్‌లో వైద్యవిద్యకు బయల్దేరిన 250 మంది భారతీయ విద్యార్థులు
తాష్కెంట్ మెడికల్ అకాడమీలో సబ్సిడీ ఫీజులతో ఎంబీబీఎస్
నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సహకారంతో కార్యక్రమం

విదేశాల్లో వైద్యవిద్య అనగానే ఖర్చు బాగా ఎక్కువని అనుకుంటారు. కానీ, ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీ (టీఎంఏ) లో కేవలం రూ.20 లక్షల ఫీజుతో వైద్యవిద్య పూర్తిచేసే అవకాశాన్ని భారతీయ విద్యార్థులకు నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ కల్పించింది. సబ్సిడీతో రూ.20 లక్షలకే మొత్తం వైద్యవిద్యను పూర్తి చేయొచ్చు. అది కూడా 12 వాయిదాల్లో, అంటే సెమిస్టర్‌కు సుమారు రూ.1.60 లక్షలు మాత్రమే కట్టి చదువుకోవచ్చు. ఇలా చదివేందుకు బయల్దేరుతున్న 250 మంది విద్యార్థులకు మెడ్ వోయేజ్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. రాజ్‌భవన్ రోడ్డులోని పార్క్ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, కేంద్ర మాజీమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం చైర్మన్, మాజీ ఆర్టీఐ కమిషనర్, ఆంధ్రప్రభ చీఫ్ ఎడిటర్ పి.విజయబాబు, ప్రముఖ పల్మనాలజిస్టు, డా.విశ్వేశ్వరన్, ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ భారతీయ అధికార ప్రతినిధి డాక్టర్ దివ్యా రాజ్‌రెడ్డి, ఉజబేకిస్తాన్ రాయబారకార్యాలయం ప్రతినిధి మొహమ్మద్, టీఎంఏ రెక్టర్ డా. శుక్రత్, అసిస్టెంట్ రెక్టర్ డా. సలీవ్, ఇంటర్నేషనల్ హెడ్ డా.మురాద్, నియో రాజ్, శ్రీరోహిత్ పాల్గొని విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ప్రతిభావంతులైన కొందరు విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఐపాడ్లు, వైద్యవిద్య పాఠ్య పుస్తకాలు, ఉజ్బెకిస్థాన్‌కు ఉచితంగా విమాన టికెట్లు అందించారు. సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులు విదేశాల్లోనూ మంచి విద్యావకాశాలు పొంది.. తిరిగొచ్చిన తర్వాత మాతృభూమికి సేవలందించాలని సూచించారు. విజయబాబు మాట్లాడుతూ, ఏదేశమేగినా.. ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నట్లు.. ఎక్కడకి వెళ్లినా మన సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులు మరిచిపోకూడదని తెలిపారు. డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులన్నట్లు.. నేటి మెడికోలే రేపటి సూపర్ స్పెషలిస్టులని, విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకుని.. తనకంటే పెద్ద స్పెషలిస్టులు కావాలని, రోగుల సేవలో తరించాలని ఆకాంక్షించారు. నియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ దివ్యా రాజ్ రెడ్డి మాట్లాడుతూ, "నేను ఉజ్బెక్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ భారత ప్రతినిధిగా నియామకం పొందిన తర్వాత ఉజ్బెకిస్థాన్ యూనివర్సిటీలు తమ అధికారిక ప్రతినిధి కార్యాలయాలను ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ ఇనాయతోవ్ సహకారంతో ఇక్కడ తెరిచేలా ఒప్పించినందుకు చాలా గర్వపడుతున్నాను. తాష్కెంట్ మెడికల్ అకాడమీ తమ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో తెరిచింది. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) పెట్టిన నిబంధనలకు మన విద్యార్థులు కట్టుబడి ఉండాలి. ఉజ్బెకిస్థాన్, భారతదేశాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండున్నర గంటలే. దీనికి ఇండిగో విమాన టికెట్లు రూ.10వేల నుంచి రూ.20 వేలలోపు ఉన్నాయి. పేషెంట్-డాక్టర్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు పెంచాం. టీఎంఏలో ఎంబీబీఎస్‌తో సమాన కోర్సులను ప్రవేశపెట్టాం. నియో సంస్థ సహకారంతో టీఎంఏ.. ఇక్కడి పలు ఆస్పత్రులతో, కాలేజీలతో ఎంఓయూలు చేసుకుందని వివరించారు. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ భారతదేశంలో ఫార్మారంగంతో కలిసి జాయింట్ వెంచర్ల ఏర్పాటుకు చాలా ఆసక్తిగా ఉన్నారు. భాగస్వామ్యానికి భారతీయ ఫార్మా సంస్థలను ఆహ్వానిస్తున్నారు" అని వివరించారు. అలాగే డిసెంబర్‌లో ఇండో-ఉజ్బెక్ హెల్త్ ఫోరంను హైదరాబాద్ లో నిర్వహించాలని చూస్తున్నట్లు చెప్పారు.

మహారాజ శ్రీ నాల్గవ అదనపు కోర్టు కర్నూల్
I.A.No.321/2021
in
ఓస్ నంబర్; 41/2011
దూదేకుల మస్తాన్ బి అండ్ అదర్స్ .....అర్జీదారులు
V/S
డి.ఎండి.కబుల భాష అండ్ 11 అదర్స్ ....ప్రతివాదులు

నోటీసు

తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ టౌన్ మైలార్ గద్ద సీతాఫలంమండి నివాసం ఉన్న మొదటి ప్రతివాది,నాలుగో ప్రతివాది అయిన (డిఎండి కబులభాష,డిఎండిబాబు)అను వారిపైన అర్జీదారులు రెస్టోర్ చేయమని పైన తెలిపిన కోర్టు నందు అర్జీ దాఖలు చేసి ఉన్నారు.మీకు కోర్టు ద్వారా నోటీసులు ఎన్ని సార్లు పంపించిన కూడా నోటీసు తీసుకోనందున గౌరవకోర్టు వారు పేపర్ కు ఆర్డర్ ఇచ్చి ఉన్నారు.కాబట్టి మీకు ఏమైనా అభ్యంతరములు ఉండినచో తేదీ;09.11.2023 ఉదయం 10.30 గంటలకు హాజరై మీరు గాని మీ తరపున న్యాయ వాది కానీ పై కోర్టు నందు తెలుపగలరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
శ్రీ అళ్లగడ్డ చంద్రశేఖర రావు
శ్రీ కడియాల రామపుల్లయ్య
అర్జీదారులు యొక్క న్యాయవాదులు, కర్నూల్
సెల్;7981540503,9390025038

IN THE COURT OF HON'BLE PRL. JUDGE FAMILY COURT CITY CIVIL COURTS : : SECUNDERABAD
G.W.O.P. No. 30 OF 2023

Between:
Smt. Nalini Priyadarsini ...Petitioner
And
All Concerned ...Respondent
To.
All Concerned ...Respondent

Whereas the above named petitioner has filed a Case against you for under the Guardian & Wards Act and The Family Court Act, for seeking Guardian ship of Ankaraju Srinivas Rao as such this Hon'ble court was pleased to post the case on 17.11.2023 at 10.30 AM for your appearance.
Therefore you are hereby requested to appear before the Hon'ble Prl. Judge Family Court at Secunderabad at 10:30AM on 17.11.2023 either in person or through your counsel duly instructed, Otherwise the matter will be heard and decided set exparte in your absence.

(BY ORDER OF THE COURT)
M/s.L.N.Bhadriraju & Associate Advocates - 9246508884, R/o. 6-4-426, Krishna Nagar colony, SecPbad - 500080.

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S. No. 5041 of 2023

Between:
1. Smt. Marie Desai,W/o. Late. James Nirmal Kumar,Aged about: 68 years, Occ; Advocate,
2. Gitanjali Mabel Rangappa,D/o. Late. James Nirmal Kumar,Aged about: 41 years, Occ; Pvt Service,
3. Pushpanjali Consilia Rangappa, D/o. Late. James Nirmal Kumar, Aged about: 39 years, Occ; Nil, Presently all are R/o. H. No. 3-3-92, Chappal Bazar, Namaplly Mandal, Hyderabad-500 027. ...... Plaintiffs
AND
1. The Tahsildar, Nampally Mandal, Hyderabad District, Hyderabad.
2. All Concerned ... Defendants
To,
Whom so ever all concerned

Please take notice that the Plaintiffs herein has filed the above suit for declaration of Plaintiffs as legal heirs of the Late James Nirmal Kumar, who died on 12.09.2019 for legal status purpose only. The above Said case is posted to 10.11.2023 at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN, Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025. 9848238766

CHANGE OF NAME

I, SANTOSH KUMAR KURA, (Old Name), Resident of D.No. 11-140/20, Villa No.20, Oorjitha Grand Viera, Phase-3, Gundlapochampalle, Medchalmalkajgiri, Telangana-500014. My Name has been changed to **SANTHOSH KUMAR KURA (New Name).** Here after my name is known as **SANTHOSH KUMAR KURA.**

PUBLIC NOTICE

The general public hereby informed that of **KOMERE SHANTAIAH S/O.K.BHEEMAIAH** aged about 49 years, Occ: Private employee R/o. House.No.2-89/ 14/1/9, Jai Santosh Nagar, Near Sai Baba Nagar, Suraram Colony, Quthbullapur, Medchal-Malkajgiri Dist., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **KOMERE SHANTAIAH S/O.K. BHEEM AIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY-A

First Legal Opinion in respect of all that the Plot No.366/Part (North Side Portion), admeasuring 108.00 Sq.Yds., (Out of 216.0 Sq.Yds.,) forming Part of in Sy.No. 336 & 339 situated at Athvelly Village, Medchal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by:-
NORTH: 40' Wide Road, **SOUTH:** Plot No. 366/Part, **EAST:** 20' Wide Road **WEST**: Plot No.381

R. VENKATESHWAR RAO B.A., L.L.B., Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD., 5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad - 72.
Cell.:9391093566 18519985749

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE:CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 947 OF 2023
IN
I.A.NO. 1081 OF 2022
IN
C.M.A.NO. 41 OF 2022

BETWEEN:
Allu Sathaiah (Died Per Lrs) And Others ...Petitioners/Appellants
And
Mangali A. Balamma And Others ... Respondents/Respondents
To
1. Shailaja S/o Late Sanjeeva Rao Aged 52 Years, Occ: House Wife
2. Vanaja S/o Late Sanjeeva Rao Aged 50 Years, Occ: Hiuse Wife Both Are R/o H.No. 9-4-115/A, Tolichowki, Hyderabad.
.... Respondents/Respondents No.13 And 14

The Petitioners/Appellants has filed the above I.A for Order 22 Rule 4 R/w Sec 151 of C.P.C Legal heirs of A. Sanjeeva Rao for the C.M.A against you and the said matter is posted to 30.10.2023 for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 AM. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S. NAGESH REDDY ADVOCATE
Flat No. 101 & 102 #6-3-663/7/6, Jaffar Ali Bagh, Somajiguda, Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE:CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 946 OF 2023
IN
C.M.A.NO. 41 OF 2022

BETWEEN:
Allu Sathaiah (Died Per Lrs) And Others ...Petitioners/Appellants
And
Mangali A. Balamma And Others ... Respondents/Respondents
To
1. Shailaja S/o Late Sanjeeva Rao Aged 52 Years, Occ: House Wife
2. Vanaja S/o Late Sanjeeva Rao Aged 50 Years, Occ: Hiuse Wife Both Are R/o H.No. 9-4-115/A, Tolichowki, Hyderabad.
.... Respondents/Respondents No.13 And 14

The Petitioners/Appellants has filed the above I.A for Order 22 Rule 4 R/w Sec 151 of C.P.C Legal heirs of A. Sanjeeva Rao for the C.M.A against you and the said matter is posted to 30.10.2023 for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 AM. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S. NAGESH REDDY ADVOCATE
Flat No. 101 & 102 #6-3-663/7/6, Jaffar Ali Bagh, Somajiguda, Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S. No. 5042 of 2023

Between:
1. Smt Sundarigiri VarrLakkshmi, W/o. S. Mahesshwar Rao, D/o. Late Sri C. Rajanarsimha,Aged about: 59 years, Occ; Household, R/o. Plot No-64, H. No. 8-2-693/2/64,Road No-12, Kaman, Kahirtabad, Banjarahills,Khairtabad Mandal, Hyderabad-500 034.
2. Smt Thokati Rukmini,W/o. Sri Thokati Srinivas Prasad,D/o. Late Sri C. Rajanarsimha,Aged about: 52 years, Occ; Household,R/o. H. No. 13-1-90/10/2,Seetha Ram Bagh, Jagsnnadha Nagar, Hyderabad-500 006. ...... Plaintiffs
AND
1. The Tahsildar, Khairatabad Mandal, Hyderabad District, Hyderabad.
2. All Concerned ... Defendants
To,
Whom so ever all concerned

Please take notice that the Plaintiffs herein has filed the above suit for declaration of Plaintiffs as legal heirs of the Late C. Rajanarasimha Rao, who died on 07.03.2008 and deceased Muthamma who died on 03.06.2008 for legal status purpose only. The above said case is posted to 15.12.2023 at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN, Advocate
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025. 9848238766

PUBLIC NOTICE

The General public is hereby informed that my client **Sri GANGADHARI SREENU S/o Sri G Chennaiah**, R/o 7-47, Shaligrairaram (M) Madarain Kalen Vallala, Nalgonda, has entered into an Agreement of Sale with **Sri G.PRASAD REDDY, S/o Sri G.Narasimha Reddy,** R/o 2 15, Arutla (V), Manchals (34). K.R.Dist., to purchase a piece of Land (EASTERN PARTI Adm. 125 Sq Yds or 104.51 Sq Mirs, in Sy.No.1429 situated at Khalsa Ibrahimpatnam V Ibralumpatnam (M), RR. District which is bounded by North 15' wide Rood. South Open place of A.Sekhar, East Road, & West Middle Portion of Open Plot Part belongs to Vendors only and paid substantial amount to him towards earnest money and also as a part Sale Consideration.

My Client Vendor/Sri G.Prasad Reddy representing that he lost his Original link Regd.Sale Deed vide Doc.No. 16385 of 2006 DL01.12.2006, which is Regd. in the office of Sub-Registrar Ibrahimpatnam, R.R.District while shifung his house and in spite of his best efforts not traced and he promised the purchaser herein that he never created any charge over the sale Schedule of Property which is from all encumbrances/litigations.

Therefore, if anybody having any Claims, objections, right, title and interest in what so ever kind in respect of the Sale transaction shall contact the undersigned with relevant documents within 10 days from the date of this notice, failing which my client shall proceed to conclude the Sale transaction Thereafter no claims shall be entertained in what so ever kind. And their rights shall be deemed to be waived.

K.N.RAO, H.S.A.RAO, Advocates
13-17-16, Sri Krishna Nagar Colony, Road No.2, Dilsuknagar, Hyd-60
Mobile No.9849021741.

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE CUM VII MM CYBERABAD,HAYATHNAGAR, R.R DISTRICT :: AT: HAYATHNAGAR
O.S. No. 768 OF 2023

Between:
K.Samuel Ratnam & others ... Plaintiff
AND
Tahsildar, Hayathnagar & others ...Defendants
To
All concerned (D-2)

NOTICE

Whereas the above named Plaintiffs are have filed above original suit for declaration plaintiff is to be declared as legal heir of deceased Smt.P.R. Viola Cormaty & absolute owner of the suit schedule property i.e., in Plot No.115, admeasuring 200 sq yards in Sy No.454 situated at Pasumalla Village & G.P.Hayathnagar Mandal, R.R District, T.S, through Reg.sale deed doc.no.8853/1982 dt. 22.12.1982. If any person having any objection, claim, or interest, may appear in the court, in person or by a pleader. fully instructed on 20.10.2023 at 10.30 A.M., failing which the said suit will be heard and determined exparte.

// By Order of the Court //
C. Shanthappa Advocate
1-8-1, Plot No. 34 Adj. Block 53, LIG Bagh Lingampally,Hyderabad
Mobile: 9948436962

NOTICE OF SUMMONS IN THE COURT OF THE HON'BLE II ADDL. JCJ R.R. DIST., AT: RAJENDRA NAGAR
I.A NO.308 of 2020
IN
OS.NO.146 OF 2020

BETWEEN
1. Sardar Singh s/o. Late Seetal singh aged about 73 years, Occ : Business
2. Smt. Kalavathi Bai W/o. Sardar Singh,aged about 63 years, Occ: House wife,
3. Smt. Meera Bai w/o. Sardar singh, aged about 59 years, Occ : House Wife,
4. Inder Singh S/o. Babulal, aged about 65 years, Occ: Business
All R/o. 1-310, Alijapur, Golconda, Hyderabad
AND
Vensur India Builder & developers & Ors
TO
1. G. Venkatanarayana S/o. Venkaiah,aged about 55 years, Occ: Business(Respondent No.1)
2. K.V. Surendranath Reddy, S/o. K.V.Reddy, aged about 56 years, Occ :Business (Respondent No.2)
Both resident of Plot No. 854-F, Phase –II, Jubliee Hills, Hyderabad

Please take notice that the above-mentioned case is filed against you by my client Mr. Sardar Singh. The court of the HON'BLE II ADDL. JCJ R.R. DIST., AT: RAJENDRA NAGAR has ordered substituted service of notice to you through publication of notice in Nava Telangana newspaper. Therefore, the same is hereby published. Hence take notice.

That you are required to attend the said Hon'ble court on 19-10-2023 in the above case without fail to protect your interest.

(BY ORDER OF THE COURT)
Sd/-
B. SHASHI KANTH ADVOCATE
Counsel for plaintiff
Flat no. 308,3 rd floor, My home Lakshmi nivas, Ameerpet, HYD – 500016
9642612345

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
O.S.No. 780 OF 2023

Between:
Penta Padmamma and another ... Plaintiffs
AND
1) The Tahsildar Malkajgiri Mandal, Neredmet, Medchal-Malkajgiri District.
2) All Concerned ....Defendants
To
All Concerned,

Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of Late Erramala Lingamma who died on 11.07.1997,Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on 08.11.2023 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Y.V. RAMANA MURTHY, Advocate,
29-391/227, Beside Swagath Function Hall, Neredmet X Roads, Malkajgiri Road, R.K. Puram Post, Secunderabad-500056
Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT :: AT:L.B.NAGAR
OS. No. 1373 OF 2022

Between:
Smt. Gurram Shyamala ... Plaintiff
AND
Smt. K. Anuradha ... Defendant
To
Smt. K. Anuradha, W/o. K. Ravi Kumar, aged about 58 years, Occ: Household, R/o.H.No.95, Sardar Patel Colony, Uppuguda, Hyderabad, Telangana.

Please take notice that the Plaintiff has filed the above said case against the Defendant for Perpetual Injunction. In this case, the Hon'ble Court has directed the Plaintiff to issue notice for substitute of service on the above said Defendant by way of paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, you are hereby directed to appear before the Hon'ble Prl. Junior Civil Judge Court, Ranga Reddy District at L.B. Nagar on 06 - 11 - 2023 at 10.30 A.M., either personally or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE PROPERTY

All that piece and parcel of open land bearing Plot No.140, in Survey.No.138, admeasuring 334 Sq. Yards, equivalent to 279.25 Sq. Mtrs. situated at New Colony (other than Gramakantam) Gurramguda, H/o. Nadergul Village, Balapur Mandal, Ranga Reddy District under Badangpet Nagarapanchayat, Registration at Sub-District Champapet and bounded by:
North : Road, South : Plot No.135, East : Plot No.139, West : Plot No.141.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
R. DEVENDER REDDY Advocate
Office: H.No. 3-11-7/204, Masjid Lane, L. B. Nagar, Hyderabad - 500074. Mobile No.7989086566.
COUNSEL FOR PLAINTIFF

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mrs. SHOBA BAI, W/O RAJESH SINGH**, R/o H-No: 8-1-249/1, BANJARI DARWAZA, SHAIKPET, HYDERABAD,TELANGANA STATE, has approached M/s Shriram Finance Ltd , Attapur Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **Mrs.SHOBA BAI, W/O RAJESH SINGH,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.**S<u>CHEDULE OF THE PROPERTY</u>** All that the HOUSE Property bearing Municipal No.8-1-249/1/1, admeasuring 116 Square Yards or equivalent to 96.97 Square Meters, Situated at banjari Darwaza, Shaikpet, Hyderabad, telangana state., And bounded byas under:Boundaries of property:
NORTH : Neighbour's House;
SOUTH : Neighbour's House;
EAST : Neighbour's House;
WEST : Road;

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701Skyline & Sterling Residency, Dt:- 11-10-2023 Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanasthalipurarn Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. V.Prashanth Goud, S/o, Late R, Venkat Rao**, approached our client for finance and accepted to deposit his title deeds in respct of his properly i.e. **All that the house hearing No.4-12-751, (P11 No. 1030401421), on Plot No.81, itdraeasuring 222 Sq.yards or 185.62 Sunetrs, having Ground Floor plinth area of 1050 Sq.ftsovith K.C.C. Roof, in Survey No.28311 (Eastern Part), Situated at Dwarakarnai Nagar colony, Bagailt Ilayathnagar Village, Hayathnagar Revenue Mandni, Ranga Reddy District, under L.B.Nagar Circle and Bounded as follows**:-
NORTH : Not No.80
SOUTH : Plot No 82
EAST : Plot No.76
WEST : 30' Wide Road
towards security for the loan availed by him. If any person or persons having any claitn, right, title or interest in the above said propertymay approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will priced with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

IN THE COURT OF THE HONOURABLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V A.M.M. MEDCHAL MALKAJIGIRI DISTRICT.
AT: L. B. NAGAR
O.S.NO. 317 OF 2023

Between:
1. Balagoni Uma W/o late Bikshapathi Aged about 42 years occ: House wife,
2. B. Srikanth S/o Late Balagoni Bikshapathi, Aged 27 years Occ: Business
3. Balagoni Srilaxmi D/o late Balagoni Bikshapathi, Aged 31 years Occ. House wife
Above all R/o 2-12-73, Bhirappa Gadda, Uppal, Medchal Malkajigiri dist.
4. Koduru Shirisha W/o Manish Lohith D/o B. Bikshapathi late Aged 24 years Occ. House wife R/o 1-9-203/4, Nandhini Resi. Flat No. 401, Ramnagar, Musheerabad, Hyderabad. 020. ....Plaintiff's
And
1. Thaisildhar Ghatkesar,
2. All concerned ....Defendant's
To
All concern -D2 ....Defendant

The general public where as the petitioners filed an application for suit for declaration to declare the plaintiff as absolute legal heirs of Deceased **Balagoni Bikshapathi** against the respondents and the same is posted to 31/10/2023 by the honourable court for consideration as such if any persons as got any claims, interest or objections may appeal before the honourbale court in person or by a pleader on **31/10/2023 at 10-30 am** failing which the application would be decided on merits by this honourbale court.

//BY ORDER OF THE HONOURABLE COURT//
M/s P.CHANDRASHEKAR Advocates
Flat No. 108, 1st floor, Yadadri Residency, P.S Road, Ghatkesar, Medchal dist.

కాంగ్రెస్ పార్టీలో చేరిన కృష్ణానగర్ యువకులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

టీ.హెబాప్ ఛైర్మెన్, కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నాయకుడు కే ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం 50 మంది కృష్ణ నగర్ యువకులు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, ఎవరికి టికెట్ ఇచ్చి నా కలిసి పని చేస్తామని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన యువకులు మాట్లాడుతూ గతంలో పీజేఆర్ నాయకత్వంలో పనిచేశామని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో సరైన నాయకుడు లేక దూరంగా ఉన్నామన్నారు. ఇప్పుడు మరలా ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో చురుకుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సిద్ధు, రోహిత్, రఘు, వెంకటేష్ ,నవీన్, కృష్ణ ,గోవింద, తిరుపతితోపాటు 50 మంది పార్టీలో చేరారు. అందరికీ కాంగ్రెస్ కండువా వేసి ఉపేందర్ రెడ్డి ఆహ్వానించారు.

ప్రజలు మాయమాటలు నమ్మే పరిస్థితులలో లేరు

- కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో బీజేపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన కెంచె చంద్రశేఖర్ పై పార్టీ విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి ఆయనను తిరిగి బీజేపీలోకి శనివారం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇతర పార్టీలు ఎన్ని మాటలు చెప్పినా వారి మాయ మాటలు. తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థి తులలో ప్రజలు లేరని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కష్ణ యాదవ్, బీజేపీ సెంట్ర ల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, బీజేపీ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధి అజయ్ కుమా ర్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ .ఎం. శ్యామ్ రాజ్, బీజేపీ బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, బీజేపీ సీనియర్ రంగంపల్లి రాజు, కృష్ణ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించాలి
- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, ఎన్నికల నిబం ధనల మేరకు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నిక ల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరు ల అభివృద్ధి సంస్థలో ఎన్నికల విధులు నిర్వహించే ఆర్.ఓ లు, స్పెషల్ అధికారులు, నియోజక వర్గ స్థాయి ట్రైనింగ్ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ఎన్నికల విధు ల్లో పాల్గొనే వారు ఎన్నికల నిబంధనలు పాటిం చాలన్నారు. ప్రతి అంశానికి ఎన్నికల కమిషన్ స్టాండర్డ్ ఆఫ్ ప్రొసెడర్స్ (ఎస్‌టీపీ) రూపొం దించినట్లు తెలిపారు. కింది స్థాయి అధికారి చెప్పిన మాటలు గానీ సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించా లన్నారు. ఎన్నికల్లో ముఖ్యంగా నామినేషన్లు, పోలింగ్, కౌంటింగ్ ముఖ్యమన్నారు. ఈ అంశంలో ఏ ఒక్కరూ చిన్న తప్పుచేసినా జిల్లాకు చెడ్డ పేరు వర్తిస్తుందన్నారు. ఇందులో తప్పుచేసిన వారిని ఎవ్వరినీ క్షమించరని తెలిపారు. తనకు దగ్గర అనుకూలమైన అధికారి అని చూడరని అన్నారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సందర్భంగా పీ.ఓ తప్పనిసరిగా నిబం ధనలు పాటించాలన్నారు. ట్రైనింగ్ కార్యక్రమాలు విధులను సక్రమంగా నిర్వర్తించేందుకు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదిప్, కంటోన్మెంట్ సీ.ఇ.ఓ. మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్లు శంకంˆయ్య, శ్రీవత్స, ఖైరతబాద్ జోనల్ కమిషర్. వెంకటే ష్ దొత్రే, జీహెచ్ఎంసీ ఆయా విభాగాల అధికా రులు డాక్టర్ పద్మజ, చంద్రకాంత్ రెడీ, భాషా , ట్రైనింగ్ నోడల్ అధికారి వెంకట్ రెడ్డీ, సౌజన్య, డీ.ఆర్ఓ వెంకట చారీ, సికిం ద్రాబాద్ ఆర్‌డీఓ రవి, డిప్యూటీ కలెక్టర్‌లు ఆర్‌ఓలతోపాటు తదితరులు పాల్గొన్నారు..

సుందరయ్య పార్కులో బతుకమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో శనివారం బతుకమ్మ వేడుకలతో సందడి నెలకొంది. నారాయణ గూడకు చెందిన జాహ్నవి అండ్ ఆర్క్ గ్రూప్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థినీలు ఆటా, పాటలతో బతుకమ్మ సంబు రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పేర్చిన బతుమ్మలను తీసుకొచ్చిన విద్యార్థినీలు ఒక చోట ఉంచి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి, ఆనందోత్సవాలతో గడిపారు. అనంతరం జాహ్నవి విద్యా సంస్థల ఛైర్మెన్ ఏ. పరమేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలలో బతుకమ్మ పండుగ ప్రత్యేకమైందన్నారు. పూల ను పూజిస్తూ జాతరను మరిపించేలా పండుగ చేయడం వల్ల ప్రపంచంలోనే ప్రకతి పండగగా పేరుగాంచినట్లు తెలిపారు. తెలంగాణ మహిళలకు ఆయన బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. జాహ్నవి అండ్ ఆర్క్ విద్యా సంస్థల వైస్ ఛైర్మెన్ ఏ. లక్ష్మీ, అకాడమిక్ డైరెక్టర్ ఎం. నర్సింగ్ రావు, ప్రిన్సిపాల్స్ భావన, కళ్యాణి, రాజేశ్వరీ, సరిత, శిల్ప, ఉదయ్, సుందరయ్య పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాషాయ పార్టీని నిర్మూలించాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీజేపీ విద్వేష, విభజన రాజకీయాలతో దేశంలో ప్రస్తుత పరిస్థితి తీవ్రమైందని, ఆందోళనకరంగా మారిం దని, రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షణకై కాషాయ పార్టీని నిర్మూలించాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యద ర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ హైదరాబాద్ జిల్లా విస్తతస్థాయి కార్యవర్గ సమావేశం సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రమోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ.టి.నరసింహ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ తమ ఎజెండాను ముందుకు తీసుకురావాలని బీజేపీని బలవంతం చేస్తుందని, ఇందులో భాగంగానే దేశంలో దళితులు, మైనారిటీలు, మహిళలు, ఇతరులపై దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలతో జతకట్టి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రయివేటీకరణ బాటలు వేస్తూ పౌరులకు ఉద్యోగ, సామజిక రక్షణ లేకుండా చేస్తున్నదని ఆయన దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన చేపట్టకుండా ఓబీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు దక్కకుండా చేస్తుందని, వెంటనే ఓబీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అన్ని లౌకిక ప్రజాస్వామ్య పార్టీలు 'ఇండియా' కూటమి పేరుతో ఒక్కటయ్యాయని, 'ఇండియా' కూటమి గెలుపునకు గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ కంటే పెద్ద మోసగాడు ప్రపంచంలోనే లేడని, తన స్వార్థ రాజకీయాల కోసం బీజేపీ, ఎంఐఎంలతో చీకటి ఒప్పందం చేసుకుని మళ్లీ తెలంగాణ ప్రజలను మోసగించేందుకు ముందుకు వస్తున్నాడన్నారు సరైన కనీస సౌకార్యాలు అందించక పేదలను, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను, రైతు, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా మోసం చేస్తు న్నారని, ఆఖరుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అమ్ముకుని మోసం చేసిన సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించేందుకు గట్టిగా కషి చేయా లని పార్టీ శ్రేణులను కోరారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు పడాల నళిని, కంపల్లి శ్రీనివాస్, నెర్లకంటి శ్రీకాంత్, ఎండి.ఒమర్ ఖాన్, సమితి సభ్యులు శక్రి భాయి, వెంకట్ స్వామి, సిహెచ్.శ్రీనివాస్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

16న స్టైల్ పితార ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మహిళలు వారు ఇండ్లలో స్వయంగా తయారు చేసే వస్తువులతో స్టైల్ పితార ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్నట్లు క్రియేటిక్ ఆర్ట్స్ ప్రతినిధులు రమారాఠి, వైశాలి ఇనాని, వీనీతా బల్వా, మీనల్ సార్డాలు తెలిపారు. శనివారం కోఠిలోని హస్మత్ గంజ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఎగ్జిబిషన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16, 17వ తేదిలలో రెండు రోజుల పాటు రామ్ కోఠి లోని కచ్చిభవన్‌లో క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో స్టైల్ పితార ఎగ్జిబిషన్‌ను నిర్వహి స్తున్నట్టు వారు తెలిపారు. గహిణులు ఇంట్లో స్వయం కషితో తయారు చేసిన గహోపకరణ, పరికరాలు, దుస్తువులు, ఇంటీరియర్ వ స్తువులు, జ్యువెలరీ, ఫుట్‌వేర్ తదితర వస్తువులతో 100 స్టాళ్లతో ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మహిళలు తమ ఉత్పత్తులతో స్టాళ్ళు ఏర్పాటు చేసుకోనున్నట్టు వివరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని ఏకల్ విద్యాలయ చారిటీకి తమవంతు సహాయాన్ని అందించేందుకు గాను నిర్ణయించడం జరిగిందని అన్నారు. దీంతో ఈ సహాయంతో విద్యార్థుల విద్య కోసం దోహద పడుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను భాగవతి మహేష్ బల్వా, జయశ్రీ బాహెతీలు ముఖ్య అతిథులుగా హాజరై ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారని వారు వివరించారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని అన్నారు. గత 16 సంవత్సరాలుగా మహిళా సాధికారతలో భాగంగా మహిళలు, గహిణులు స్వయంగా ఎదగాలనే ఈ ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఎస్‌బీహెచ్ పార్క్ 3 సుందరీకరణకు చర్యలు తీసుకుంటాం

- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

చెత్త చెదరంతో నిరుపయోగంగా ఉన్న ఎస్‌బీహెచ్ పార్క్ 3 సుందరీకరణకు త్వరలో చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలి పారు. గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి పరిధిలోని ఎస్బీ హెచ్ కాలనీ వాసులు పార్క్ అభివృద్ధికి కషి చేయాలని కార్పొరేటర్‌కు విజ్ఞప్తి చేయగా హార్టికల్చర్ సిబ్బంది గౌతమ్, కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ ఎస్‌బీహెచ్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చెత్త చెదారం తో పూర్తిగా నిరుపయోగంగా ఉన్న పార్కును త్వరలో సుందరీకరించి అభివద్ధి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. పార్క్‌లోకి ప్రవే శించే దారి మట్టీ కుప్పలు, చెత్త చెదారంతో నిండి హీనం గా తయారైందని, వెంటనే వాటిని తొలగించి పార్కును అభివృద్ధి చేసి కాలనీ వాసుల ఉపయోగానికి అందు బాటులోకి తేవాలన్నారు. అందుకు కావలసిన పనులను ప్రారంభించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు వినయ్ కుమార్, పి.నర్సింగ్ రావు, శివకుమార్, ఆనంద్ రావు, రఘు యాదవ్, ఎస్బిహెచ్ కాలనీ వాసులు మనోహర్,రవీందర్, సూర్యనారాయణ, విశ్వనాథ్, కాంతి, ధనుంజయ, శాస్త్రి పాల్గొన్నారు.

తెలంగాణ వైద్యుల ఫోరం సభ్యులను గెలిపించండి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ)కి జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వైద్యుల ఫోరం సభ్యులను గెలిపించాలని రాష్ట్ర వైద్యుల ఫోరం నాయకులు కోరారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం నాయకులు డాక్టర్ పల్లా ప్రవీణ్, డాక్టర్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ చీమ శ్రీనివాస్, డాక్టర్ లింగం గౌడ్ మాట్లాడుతూ తమ ప్యానల్ తరుపున డాక్టర్ లింగం గౌడ్, డాక్టర్ చీమ శ్రీనివాస్, డాక్టర్ ఐలయ్య యాదవ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఆవుల మురళీధర్, డాక్టర్ పి.వి.సత్యనారాయణ, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ మువ్వా రామా రావు, డాక్టర్ వసంత్ పోటీ చేస్తున్నారన్నారు. వీరిని గెలి పిస్తే తాము ఆరోగ్య తెలంగాణకు కోసం కషి చేయడంతో పాటు టీఎస్ఎంసీ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. నకిలీ వైద్యుల వ్యవస్థ లేకుండా అరికట్టడంతో పాటు, పేదలకు మెరుగైన వైద్యం అందేలా ఆరోగ్య వ్యవస్థలో మార్పు తెస్తామని తెలిపారు. మెడికల్ రిజిస్ట్రేషన్లు సులభతరం అయ్యేలా చేస్తామని వెల్లడించారు. తమ ప్యానల్‌లోని సభ్యు లంతా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారేనని చెప్పారు. కనుక రాష్ట్రంలోని 49 వేల వైద్యులు అమూల్యమైన ఓ టును తమ ప్యానల్ సభ్యులకు వేసి గెలిపించాలని కోరారు.



మహంకాళి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముషీరాబాద్ మహంకాళి దేవాలయం అతి ప్రాచీనమైందన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారని అన్నారు. దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. 15న బాలా త్రిపుర సుందరీ దేవి గా 16న శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో 17న కాత్యాయనీ దేవిగా, 18న శ్రీ గాయత్రీ మాతగా, 19న గజలక్ష్మి, 20న సరస్వతీ దేవిగా, 21వ తేదీ దుర్గాదేవిగా 22వ తేదీన రాజరాజేశ్వరి దేవిగా, 22న మహిషాసుర మర్దిని మహంకాళి దేవిగా అమ్మవారి భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఎయిర్టెల్ రాజు, గంటల రాజు, పూస గోరఖ్నాథ్, కమలాకర్ రెడ్డి, సహజా నంద్, రామకష్ణ, ఆలయ అర్చకులు చంద్రమౌళి, తదితర నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- పి.డి.ఎస్. యు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు మంద నవీన్, పాడపంగి నాగరాజు



నవతెలంగాణ-ముషీరాబాద్

నిరుద్యోగుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని పి.డి.ఎస్. యు.గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు మంద నవీన్, పొడపంగి నాగరాజులు అన్నారు. పి.డి. ఎస్. యు. సెంట్రల్ జోన్ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రవల్లిక ఆత్మహత్యను ప్రభుత్వ హత్యగా గుర్తిస్తూ రామ్ నగర్ చౌర స్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు మంద నవీన్,పొడపంగి నాగరాజులు హాజరై మాట్లాడుతూ 1300 మంది ఆత్మ బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగ నోటిఫికేషన్ జాప్యం, కొన్నింటికి నోటిఫికేషన్స్ ఇచ్చిన వాటి పరీక్ష పత్రాలను లీకులు చేయడం మూలంగా నిరుద్యోగ యువతీ యువకులు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకో వాల్సిన సందర్భం ఏర్పడడం అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. గత పది సంవత్సరాల నుంచి జరుగుతున్న నిరుద్యోగుల ఆత్మహత్యలకు పరోక్షంగా ప్రభుత్వమే కారణమన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును పూర్తిగా రద్దు చేసి కొత్త బోర్డును నియమిస్తూ ఆత్మహత్య చేసుకున్న ప్రవళికకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియే ప్రకటిస్తూ వారి కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించి మూడు ఎకరాలు భూమిని, డబుల్ బెడ్ రూమ్ వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల త్వరలో వస్తున్న ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే లక్ష్యంగా 119 నియోజకవర్గాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు వి. రవీందర్ కార్యదర్శి శ్యామ్,నాయకులు యశ్వంత్ రాజేష్, స్వాతి, శ్రీజ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆగాలంటే కేసీఆర్‌ను గద్దె దించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆగాలంటే సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలని, విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన కేసీఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిమణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో తీవ్ర జాప్యం చేయడం, వేసే నోటిఫి కషన్లలో తప్పులు, లీకేజీలు జరగడం, నిరుద్యోగులకు ఉద్యోగాలు సక్రమంగా భర్తీ చేయకపోవడం, ని, గ్రూప్ పరీక్షలు, డీఎస్సీ పరీక్షలు వాయిదా పడటంతో, కష్టమంతా వధా అవుతుందని తీవ్ర మనస్పర్ధలకు గురై ఇటీవల విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నదని, దానికి సీఎం కేసీఆర్ బాధ్యులన్నారు. కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించకపోవడం చూస్తుంటే నిరుద్యోగుల పట్ల ఆయనకు ఎంత వివక్షగా ఉన్నాడో అర్థమవుతుందని, సీఎం కూతురు, కుమారుడు పదవులు లేకుండా నెలలు ఉండ లేకుంటే వారికి పదవులు ఇచ్చిన కేసీఆర్.. ఉద్యోగాలు ఖాళీలు ఉంటే వాటిని సరైన సమయంలో ఎందుకు భర్తీ చేయడం లేదనిప్రశ్నించారు.రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం ముమ్మాటికీ కారణం కేఆరేనని అన్నారు. ఆత్మహత్యలకు కారణమైన సీఎం కేసీఆర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని, ఆత్మస్థైర్యంగా ఉండాలని, ఉద్యోగాలు రాకుండా చేస్తున్న కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలను ఊడకొడదామని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొంద పెడదామని అన్నారు. అప్పుడే మన ఉద్యోగాలు మనకు వస్తాయని విద్యార్థి, నిరు ద్యోగులకు లాఠీ చార్జీలు కొత్తేమి కాదని, నేడు నిరు ద్యోగులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి ఎలా తెచ్చుకున్నామో అదే ఉద్యమ స్ఫూర్తితో నేడు ఇదే తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభు త్వాన్ని గద్దె దించడానికి నిరుద్యోగులు సిద్ధం కావాలని వారు నిరుద్యోగులకు సూచించారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించిన వారికే ఓట్లు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించిన రాజకీయ పార్టీలకే తమ ఓట్లు అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు నిరుద్యోగులు, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వారి మ్యానిఫెస్టోలలో పొందుపరచాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు డిమాండ్ చేశారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యువజన భవిష్యత్ ఎన్నికల ముసాయిదాను ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అతికీలక మైన విద్యార్థి, యువజనులు మనదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉన్నామన్నారు. 76 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో అసంఖ్యాకమైన ఎన్నికలను చూశామని, పటిష్టవంతమైన ఎన్నికల వ్యవస్థ మనకు ఉందన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ యావత్ ఆసియాలోనే గొప్ప గౌరవ ప్రతిష్టలతో ఆదర్శవంతం అనగలు గుతోందన్నారు. అయితే, భారతదేశ రాజకీ యాలు క్రమంగా అవకాశవాద, అవినీతి క్రీడగా మారిపోతున్నాయని, భారతˆదేశ సైద్ధాంతికత స్థానంలో కులం, మతం వచ్చి చేరడం చాలా బాధాకర మన్నారు.నాలుగో వంతు జనాభా దారిద్ర్య రేఖకు దిగువనే జీవిస్తున్నారని, కనీస రక్షిత తాగునీరు లభించడం లేదని, పారిశుధ్యం మరింత అధ్వానం, కనీస ఆరోగ్య సదుపాయాలు లేవన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐవైఎఫ్ క్రియాశీలకంగా పని చేసిందన్నారు. అదే స్ఫూర్తితో అవినీతి రహిత రాజకీయ వ్యవస్థ కోసం, అన్ని రకాల దోపిడీలకు వ్యతిరేకంగా యువజన సమాఖ్య పోరు కొనసాగి స్తున్నాయన్నారు. ఉపాధి హక్కు చట్టంగా పిలువబడే నూతన సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని, పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందు కోసం వారికి కొన్ని సీట్లు రిజర్వు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. అసెంబ్లీ, లోక్‌సభ వంటి ప్రజాస్వామ్య వ్యవస్థలకు పోటీ చేయ దానికి ఒక్కో వ్యక్తికి మూడు పర్యాయాల వరకే అనుమతించాలని, ఎవరైనా 15 ఏండ్ల కన్నా ఎక్కువ కాలం చట్ట సభలకు వెళ్ళకుండా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు తీసుకురావాలని, ప్రయివేటు రంగ కంపెనీలు, కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలకు రిజర్వేషన్‌లు కల్పిం చాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో త్వరలో జరగ బోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యువత, విద్యార్థులు, మహిళలు, దళితులు, ఆదీవాసీలు, మైనా రిటీలకు పూర్తి స్థాయి అవకాశాలు కల్పించేలా రాజకీయ ముసాయిదాల్లో పై డిమాండ్లను పొందుపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నెర్లకంటి శ్రీకాంత్, ఎం.శ్రీమన్, కనుకుంట్ల శంకర్, యుగంధర్, నానబాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్, మాజీద్, ఉపేందర్, శ్రీనాథ్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.49,97,500 నగదు పట్టివేత'

- ఇద్దరు అరెస్ట్
- చాకచక్యంగా పట్టుకున్న నారాయణగూడ పోలీసులు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎన్నికల కోడ్ కు సంబంధించి వాహన తనిఖీల్లో భాగంగా హిమాయత్ నగర్ లోని ఇండియన్ బ్యాంకు వద్ద లెక్కలో లేని రూ.49,97,500 నగదు పట్టుబడింది. ఈ సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నారాయణగూడ సీఐ యూ.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారంప శుక్రవారం అర్ధరాత్రి సమయంలో హిమాయత్ నగర్ లోని ఇండియన్ బ్యాంకు వద్ద ఒక హెూండా యాక్టివా (బైక్)పై ఇద్దరు వ్యక్తులు మహమ్మద్ అతిక్ అహ్మద్, కాజిల్ మాలిక్ అనుమానస్పదంగా కనిపించడంతో టాస్క్ ఫోర్స్ నార్త్ జోన్ ఎస్ఐ పి.జ్ఞానదీప్ అందించిన విశ్వసనీయ సమాచారం మేరకు నారాయణగూడ ఎస్ఐ జి.నరేష్ కుమార్, ఇద్దరు కానిస్టేబుళ్లు కలిసి బైకును ఆపడానికి ప్రయత్నించారు. అయితే వారు వినకుండా బైక్ పై అతి వేగంతో తప్పించుకోవడానికి ప్రయత్నించారు. దీంతో ఆ సమీపంలో ఉన్న పోలీసులకు సమాచారం అందిం చడంతో హిమాయత్ నగర్ 'వై' జంక్షన్ వైపు రాంగ్ రూట్ లో వెళ్తున్న ఆ ఇద్దరి వ్యక్తులను పోలీసులు ఆపడానికి ప్రయత్నించగా వారు పోలీసులను ఢీకొట్టడంతో కింద పడిపోయారు. దీంతో పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి.పోలీసులు ఆ ఇద్దరి వ్యక్తులను చాకచక్యంగా పట్టుకుని బైక్ ను తనిఖీ చేసి లెక్కలో లేని రూ.49,97,500 నగదును పట్టుకుని సీజ్ చేశారు.ఈ మేరకు ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేసి, బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.వారిపై పూర్తి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

విద్యార్థినీ ప్రవల్లికకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

- డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్
- ఇందిరా పార్క్ వద్ద క్యాండిల్ ర్యాలీ



నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థి ప్రవల్లికకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నేత అనిల్ కుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్యకు నిరసనగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్య ంలో ఇందిరా పార్క్ వద్ద కాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా పార్క్ పరిసర ప్రాంతాల్లో భారీగా మోహరించిన పోలీసులు ర్యాలీకి ఎటువంటి అనుమతి లేదని కాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాలలో ఎక్కించే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులకు నాయకులకు మధ్య తీవ్ర తోపులాట జరగడంతో ఇందిరాపార్క్ పరిసర ప్రాంతాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అనిల్ కుమార్ యాదవ్ ను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆయన మాట్లాడుతూ. విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని అన్నారు. తనకు న్యాయం జరగాలని శాంతియుతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తుంటే అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం పోలీసులు చేస్తున్నా రని అనుమానం వ్యక్తం చేశారు.పోలీసుల తీరును వ్యతిరేకిస్తున్నామని, దర్యాప్తు పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు.విద్యార్థినీ ప్రవల్లికకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదు అని తెలిపారు.

నవతెలంగాణ హైదరాబాద్
మానవి
www.navatelangana.com
ఆదివారం 15 అక్టోబర్ 2023

అర్థవంతమైన కంటెంట్ రూపొందించాలి

షరీన్ మంత్రి కేడియా... స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా తన సృజనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించింది. శ్రద్ధగల దృష్టి, చమత్కారమైన, వినోదాత్మక కంటెంట్‌ను ఎంచుకోవడంలో నేర్పుతో చలనచిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టింది. ప్రముఖ ఇరానియన్ చిత్రనిర్మాత మాజిద్ మజీదీ దర్శకత్వం వహించిన ఆమె తొలి చిత్రం బియాండ్ ది క్లౌడ్స్ అయినా, ఇటీవలి బాలీవుడ్ చిత్రాలైన లాస్ట్, సత్యప్రేమ్ కీ కథ ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆమె మరాఠీ చిత్రం ఆనంది గోపాల్ రెండు జాతీయ అవార్డులను అందుకుంది. ప్రస్తుతం ఫూలన్ దేవి (ఇండియాస్ బాండిట్ క్వీన్) ఆత్మకథ ఆధారంగా తీస్తున్న వెబ్ సిరీస్‌లో పని చేస్తున్న ఆమె తన సినీ ప్రయాణం గురించి ఏం చెబుతుందో తెలుసుకుందాం...





సినీ రంగంలోకి రావడానికి మిమ్మల్ని ప్రేరేపించిన అంశాలేమిటి?

నేను ఫొటోగ్రఫీతో కెరీర్ ప్రారంభించాను. క్రమంగా మ్యూజిక్ వీడియోలు, వాణిజ్య ప్రకటనలకు దర్శకత్వం వహించడం, నిర్మించడం మొదలుపెట్టాను. అలా సినీ రంగంలోకి ప్రవేశించాను. అయితే ఇదేదీ నాకంత సంతృప్తికరంగా లేదు. నేను ఎప్పుడూ ఉత్తేజకరమైన, అర్థవంతమైన కథలను చెప్పాలనుకుంటాను. ప్రతి మాధ్యమం ద్వారా ప్రేక్షకుల హృదయాలలో చోటు సంపాదించాలని కోరుకుంటాను.

21 ఏండ్లకే కెరీర్ ప్రారంభించారు. మీకంటే చిన్నవారికి మీరెచ్చే సలహా ఏదైనా ఉందా?

21 ఏండ్లకే నేను విస్తృత దృష్టితో వ్యాపారంలోకి ప్రవేశించాను. నేనెప్పుడు నా మార్క్ వేయడానికి సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తాను. ఈ రంగంలోకి వస్తున్న వారికి కూడా అదే చెప్తాను. మన కలలను నిజం చేసుకోవడానికి సహనం, పట్టుదల అవసరమం. అయితే వీటిని కొనసాగిస్తూనే ఉండాలి. సరైన ప్రయత్నంతో మన పనిని ప్రారంభించాలి. మనపై మనకు నమ్మకం ఉండాలి.

ఫొటోగ్రాఫర్, నిర్మాత, వ్యవస్థాపకురాలు, సంగీత వీడియోలు ఇలా ఎన్నింట్లోనే మీకు ప్రవేశం ఉంది. వీటన్నింటినీ మీరెలా ఆస్వాదిస్తున్నారా?

ఈ రోజు నేను ఈ స్థితిలో ఉండటానికి కారణం చలనచిత్రం. విజయవంతమైన ఫీచర్ ఆధారిత కంటెంట్‌ని ఉత్పత్తి చేయడం, అనేక ఫార్మాట్‌లలో పనిచేయగలగడం నిజంగా నాకు దొరికిన మంచి అవకాశం. నేను చాలా మంది నుండి చాలా నేర్చుకున్నాను. నిర్మాతలుగా మేము మల్టీ టాస్కర్స్ అంటే కళలు, సిబ్బంది, ఆర్థిక ప్రక్రియపై బహుముఖ అవగాహన కలిగి ఉండాలి. నేను నా ప్రయాణంలో ఎప్పుడూ నేర్చుకుంటూనే ఉంటాను.

విజయవంతమైన వ్యాపారవేత్తగా మీ పనిలో సృజనాత్మకతను ఎలా కొనసాగిస్తారు?

మన చుట్టూ ఏమి జరుగుతోందనే దానిపై పూర్తి అవగాహన ఉండాలి. కథకు సమయం ఎంత ముఖ్యమో అందులోని అంశాలు కూడా అంతే ముఖ్యం. ప్రేక్షకుల సెంటిమెంట్‌ను అర్థం చేసుకోవడం, ఆ సెంటిమెంట్‌కు దోహదపడే సామాజిక-ఆర్థిక, రాజకీయ కారకాలపై దృష్టి పెడతాను.

మీరు అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్‌లకు పని చేశారు. అక్కడ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నారు?

సినిమా సెట్‌లో ఉండటం నిజంగా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది. ఒక లక్ష్యం, ఒక ఫలితం, ఒక గొప్ప కథ కోసం చాలా మంది వ్యక్తులు ఒకచోట చేరి అవిశ్రాంతంగా పని చేయడం చూస్తే ఆశ్చర్యంగా ఉంటుంది. ఓ కుటుంబం మధ్య ఉన్నట్లు అనిపిస్తుంది. చలన చిత్రం ముగిసిన తర్వాత అందరూ ఎవరి దారిని వాళ్ళు వెళ్ళిపోతారు. కానీ ఎంతో ప్రభావవంతమైన సంబంధాలు చాలా కాలం వరకు కొనసాగుతాయి. వాస్తవానికి ఇతర సృజనాత్మక ప్రక్రియల మాదిరిగానే, అనేక పరిశీలనాత్మక మనసులతో కలిసి పని చేయడం సవాలే. అయితే ఒకే కారణానికి కట్టుబడి ఉన్నంత కాలం సవాళ్లకు ఒక పరిష్కారం ఉంటుంది.

మీకు ఇష్టమైన కొన్ని ప్రాజెక్ట్‌లు?

ప్రతి ప్రాజెక్ట్ నాకు ఏదో ఒకటి నేర్పుతుందని, దాని సొంత అందమైన అనుభవాలను కలిగి ఉంటుందని నేను భావిస్తున్నాను. బియాండ్ ది క్లౌడ్స్ అనేది అంతర్జాతీయ ఫిల్మ్ మేకింగ్ లెజెండ్ మజీదీతో మా మొదటిసారి ఫీచర్ ఆధారిత సహకారం అందించడం చాలా ప్రత్యేకమైనది. అతని నుండి కొత్త ఫిల్మ్ మేకింగ్ వ్యాకరణాన్ని నేర్చుకుంటున్నట్లు అనిపించింది. మా తాజా హిట్ సత్యప్రేమ్‌కి కథ కూడా చిరస్మరణీయం. మొత్తం టీమ్ చేసిన పని ప్రేక్షకుల నుండి చాలా ప్రేమను పొందడం మాకు నిజంగా గొప్ప అనుభూతిని కలిగించింది.

మీ భవిష్యత్తు ప్రణాళికలు?

థియేట్రికల్, ఓటీటీ కోసం రివర్టింగ్ ఫిల్మ్‌లను రూపొందించాలి. ఇది జీవితాలను వినోదం, సుసంపన్నం చేస్తుంది.

కథల విషయంలో మీరు తీసుకునే జాగ్రత్తలు?

చిన్నదైనా, పెద్దదైనా మార్పు తీసుకురాగల సామర్థ్యం ఉన్న కథల కోసం పని చేయడం చాలా ముఖ్యం అని నేను భావిస్తున్నాను. మార్పు వ్యక్తిగతంగా అనిపించవచ్చు, కానీ మేకర్స్‌గా, మనం కథలు రాసేటప్పుడు దానిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నించాలి. సత్యప్రేమ్ కి కథ విషయంలో సమ్మతి, లైంగికదాడి వంటి విషయాలను సమకాలీనంగా, మానవీయంగా పరిష్కరించారు. ప్రపంచం ఇప్పుడు చాలా మారిపోయింది. ఇప్పటికీ పరిణామ స్థితిలో ఉంది. మనం దీన్ని కొనసాగించకపోతే వ్యాపారంలో మాత్రమే కాకుండా మన వీక్షకులచే కూడా వెనుకబడిపోతాం.



మొక్కలు బాగా పెరగాలంటే...

మొక్కల పెరుగుదలకు రకరకాల సేంద్రియ ఎరువులు, ఇంట్లో వాడే కూరగాయలు వేస్టేజి.. ఉల్లిపొట్టు.. ఇలా చాలా రకాలను ఉపయోగిస్తుంటాం. అయితే పాలను కూడా మొక్కలకు ఉపయోగించవచ్చు. అదెలాగంటే..



కొన్నిసార్లు మనం కొనుక్కొచ్చిన ప్యాకెట్ పాలు పాడయిపోతాయి. పాలు పాడైపోయాయి కదా ఇంకెందుకని పారబోస్తారు చాలా మంది. అలా పారబోయకుండా మొక్కలకు పిచికారీ చేస్తే అవి బ్రహ్మాండంగా వుంటాయట. పాలలో అధికంగా ఉండే కాల్షియం కంటెంట్ మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది. మొక్కలను కుళ్ళిపోకుండా చేస్తుంది. పాలలో అవసరమైన ప్రోటీన్లు, విటమిన్ బి కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మొక్కల మొత్తం ఆరోగ్యానికి మంచివి.

ఉపయోగమెలా...?

ఒక భాగం పాలకు ఒక భాగం నీటిని కలపండి. ఆ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్ లోకి తీసుకోవాలి. మొక్కల ఆకులపై మిశ్రమాన్ని పిచికారీ చేయాలి. పాలు అన్నీ గ్రహించబడ్డాయో లేదా తెలుసుకునేందుకు ఓ అర్థ గంట తర్వాత చూడండి. ఆకులపైన లేదంటే కాండంపైన ఎక్కడైనా పాలు మిగిలి వున్నట్లు కనిపిస్తుంటే ఓ వస్త్రాన్ని తీసుకుని తుడిచేయండి. అవి మొక్కలపై అలాగే వుంటే ఫంగల్ చేరే అవకాశం ఉంది.

జాగ్రత్తలు...

మరీ ఎక్కువ అధిక పాలను ఉపయోగించకూడదు. అలా వాడితే పాలలోని బ్యాక్టీరియా పెరుగుదల మొక్కకు హాని చేస్తుంది.

రక్తపోటు ఉందా..?

ఈ రోజుల్లో బీపీ, షుగర్ సర్వసాధారణమైపోయాయి. వయసుతో నిమిత్తం లేకుండా వస్తూనే ఉన్నాయి. అయితే బీపీని కొన్ని చిన్న చిన్న పద్ధతులు అవలంభిస్తూ సులభంగా కంట్రోల్ చేసుకోవచ్చు. అవేంటంటే...

- ఆందోళన చెందకూడదు. విపరీతమైన కోపం పనికిరాదు. శాంతంగా వుండాలి.
- నెమ్మదిగా, దీర్ఘంగా శ్వాస తీసుకోవటం వల్ల మహిళల్లో రక్తపోటు 14 పాయింట్లు తగ్గుతున్నట్లు బయటపడింది. ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో రక్తనాళాలు వదులుగా అవుతాయి, రక్తపోటు అదుపులో ఉంటుంది.
- పచ్చని ప్రకృతి దృశ్యాలను చూసినప్పుడు మెదడులో హాయిని కలిగించే అల్ఫా తరంగాలు పుట్టుకొస్తాయి. ఇవి కేంద్ర నాడీవ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతాయి. రక్త పోటును పెంచే కార్టిజోల్ హార్మోన్ ఉత్పత్తినీ తగ్గిస్తాయి. కాబట్టి గోడ మీద ప్రకృతి దృశ్యాల చిత్రాలను అలంకరించుకోవటం మంచిది.
- కుర్చీలో ముందుకు వంగి కూచున్నప్పుడు రక్తపోటు పదహారు శాతం వరకు పెరుగుతుంది. మన మెడలో ప్రశాంతతకు సంబంధించిన సందేశాలను మెదడుకు చేరవేసే నాడులుంటాయి. ముందుకు వంగటం వల్ల మెడలోని వెన్నుపాము, డిస్కుల మీదా ఒత్తిడి పడుతుంది. దీంతో ఆ భాగంలోని సున్నితమైన నాడులు నొక్కుకుపోయి వాటి పనితీరు మందగిస్తుంది. అందువల్ల వీలైనంతవరకు నిటారుగా కూచుంటే మంచిది.



నేడు కాంగ్రెస్ తొలి జాబితా..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. తల్లిదండ్రులకు ఆమె రాసిన లేఖ హృదయం వున్న ఎవరినైనా కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం పార్టీ ఫిరాయింపులు, బీఫారాలు, టికెట్లు, వసూళ్లు, ప్రచారంపై దృష్టి సారించారని విమర్శించారు. విద్యార్థుల హత్యలు, ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనన్నారు. తెలంగాణ విద్యార్థులు, యువకులకు ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తిచేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ప్రజాసర్కార్ కొలువుదీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆరు గ్యారెంటీలపై తొలి సంతకాలు చేయనున్నట్టు చెప్పారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్న అమ్మాయిపై విచారణ పేరుతో అభాండాలు వేయడం సీఎం కేసీఆర్ నీచమైన తీరుకు నిదర్శనమన్నారు. ఆమె మరణంపై 24 గంటల్లో విచారణ పూర్తి చేసిన అధికారులు, ప్రశ్నా పత్రాల లీక్‌పై విచారణ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్, ఆయన కుటుంబం రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంచర్లు వేసే వారు ఒక మోడల్ హౌస్ కట్టి ప్లాట్లు అమ్మినట్టు, త్రిడీ షోలు తయారుచేసి వాటిని చూపించి అడ్వాన్స్‌లు తీసుకున్నట్టు రాష్ట్ర సర్కార్ తయారైందని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం, ఇతర వ్యవహారాల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.

రాహుల్‌తో తుమ్మల భేటీ

పార్టీ అధిష్టానం ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడి నుంచి సామాన్య కార్యకర్తలా బరిలో దిగుతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు శనివారం ఢిల్లీ వచ్చిన ఆయన...పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడి పని చేయాలని రాహుల్ సూచించారని చెప్పారు. పార్టీ గెలుపు కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అధిష్టానానికి మాట ఇచ్చినట్టు తుమ్మల వెల్లడించారు.

సంక్షోభంలోకి సేద్యం

- వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తున్న బీజేపీ
- అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించిందని, సంక్షోభంలోకి నెట్టేస్తోందని అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల సరిహద్దు యానగుంది దగ్గర విలేకరుల సమావేశంలో ఆయన శనివారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా వ్యవసాయ రంగం కుదేలవుతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే నల్ల చట్టాలను తెచ్చారని, రైతాంగం పెద్దఎత్తున పోరాటం చేయడం వల్ల వెనక్కి తగ్గారని చెప్పారు. ప్రధానమంత్రి దిగొచ్చి రైతులకు క్షమాపణ చెప్పి నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆ ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను ఆయన నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీలను ఎత్తేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్లను ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పడానికి పూనుకుందన్నారు. పెరిగిన సాగు ఖర్చుల వల్ల రైతులు పెట్టుబడులు పెట్టలేక.. పంట దిగుబడులు లేక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగం మేల్కొని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, ముస్తాపేట్ సర్పంచి లాలప్ప, నాయకులు ప్రకాశ్, గోవిందు, దొబ్బలి మల్లేష్, గోపాల్, బాలరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి మంగళం..

(మొదటిపేజీ తరువాయి)

అది తెలంగాణలో రూ.179 మాత్రమే.

జాబ్ కార్డుల్లో కోత

రాష్ట్రమంతటా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 57.5 లక్షల జాబుకార్డులుండగా 2023-24కు వచ్చేసరికి అదికాస్తా 52.92 లక్షలకు పడిపోయింది. అందులో క్రియాశీలక జాబ్‌కార్డులు 35.28 లక్షలు మాత్రమే. క్రియాశీల కార్మికులు 2022 అక్టోబర్ నాటికి 67.3 లక్షల మంది ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 60.77 లక్షలకు తగ్గింది. అంటే క్రియాశీలక కార్మికుల సంఖ్య 9.7 శాతం, జాబ్ కార్డుల సంఖ్య 8 శాతం మేర తగ్గాయి. జాతీయ స్థాయిలో ఇది 12.3 శాతముంది.

జాతీయస్థాయిలో పెరుగుదల..రాష్ట్రంలో తగ్గుదల

తెలంగాణలో ఎంజీఎన్‌ఆర్‌ఐఈజీఏ కార్మికులకు ఈ ఏడాది 8.14 కోట్ల పనిదినాలే కల్పించబడ్డాయి. మునుపటి సంవత్సరం 9.92 కోట్ల పనిదినాలు నమోదయ్యాయి. పనిదినాల కల్పనలో గతేడాదితో పోల్చి చూస్తే 17.9 శాతం క్షీణత ఉంది. అదే 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే పనిదినాల్లో కోత 29.3 శాతం మేర ఉంది. అంటే రెండేండ్ల వ్యవధిలో మూడింట ఒకొంతు మేర పనిదినాల సంఖ్య కుదించబడింది. అదే జాతీయ స్థాయిలోనూ ఇదే క్రమం కొనసాగుతున్నా గతేడాదితో పోల్చి చూస్తే మాత్రం పనిదినాల కల్పన మెరుగైంది. 2021-23 పోల్చి చూస్తే ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్య 13.5 శాతం పెరిగింది. అదే తెలంగాణలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కేవలం మూడు జిల్లాల్లో మినహా (జగిత్యాల, నల్లగొండ, సంగారెడ్డి) మిగతా 29 జిల్లాల్లో క్షీణత ఉంది. ములుగు జిల్లాలో అత్యధికంగా 51.2 శాతం, మేడ్చల్ జిల్లాలో 51.1 శాతం, కామారెడ్డి జిల్లాలో 47.5 శాతం మేర పనిదినాల్లో కోత పడింది.

కార్మికుల తొలగింపు

2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా జాబ్‌కార్డుల నుంచి కార్మికులు గణనీయ సంఖ్యలో తొలగించబడ్డారు. దేశ వ్యాప్తంగా 2022-23లో 5.2 కోట్ల మంది ఉపాధి కార్మికులను జాబ్‌కార్డుల నుంచి తొలగించినట్టు లోక్‌సభకు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నివేదిక అందజేసింది. తెలంగాణలో 17.3 లక్షల మంది కార్మికులు తొలగింపునకు గురయ్యారు. ఈ తొలగింపులు పారదర్శకంగా జరగలేదనే విమర్శ బలంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్) ఉపాధి హామీ చట్టంలో కొత్తగా 1,34,487 మంది కార్మికులు చేరారు. అయితే, గత ఆరు నెలల్లో 1,20,281 మంది కార్మికులు తొలగించబడ్డారు. దీంతో కొత్తగా చేరిన కార్మికుల సంఖ్య 14,206 మాత్రమే. దీంతో గతేడాది తొలగించిన కార్మికుల్లో నిజమైన కార్మికులందరి భవితవ్యం చిక్కుల్లో పడింది.

వివిధ సామాజిక తరగతుల భాగస్వామ్యం ఇలా

సకాలంలో వేతనాలు అందకపోవడం, కేంద్రం రోజుకో కొత్తరకం ఆంక్షలు తెస్తుండటంతో ఆయా సామాజిక తరగతుల వారు ఉపాధి :హామీ పనులకు క్రమంగా దూరమవుతున్నారనే విషయం లిబ్‌టెక్ రిపోర్టు ఆధారంగా స్పష్టంగా అర్థమవుతున్నది. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎస్సీ సామాజిక తరగతికి చెందిన వారు 16.5 శాతం, ఎస్టీలు 16.6 శాతం మేర పని దినాలను కోల్పోయారు. ఇతర సామాజిక తరగతుల్లో పనిదినాల సంఖ్య తగ్గుదల 18.9 శాతం తగ్గుదల ఉంది. మొత్తంగా తెలంగాణలో 17.9 శాతం మేర పనిదినాలు తగ్గాయి.

బడ్జెట్‌లోనూ కోత

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏటేటా నిధులను తగ్గిస్తూ పోతున్నది. కేంద్రం ఈసారి బడ్జెట్‌లో కేవలం రూ.60 వేల కోట్లను మాత్రమే కేటాయించింది. దీనివల్ల తెలంగాణకు అందే నిధుల్లో భారీగా కోతపడుతున్నది. వాస్తవానికి దేశవ్యాప్తంగా ఉపాధి :హామీ చట్టం ద్వారా ఎక్కువ పనులు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా ఉంది. కేంద్రం తీరు వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారు. డిమాండ్ రీత్యా తెలంగాణకు 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క కోరుతుండగా కేంద్రం మాత్రం నిధులను తగ్గిస్తూ పోతున్నది. 2020-21లో తెలంగాణకు రూ.4,163 కోట్లను కేంద్రం కేటాయించింది. 2022-23కు వచ్చే సరికి దాదాపు సగానికి కుదించింది. సుమారుగా 2,600 కోట్లు మాత్రమే విదిల్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24)లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఉపాధి కూలీల కోసం రూ.1459 కోట్లను మాత్రమే విడుదల చేసింది.

ఆత్మహత్యలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. 2020లో 12,526 మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు చనిపోయారు. ఏటా విద్యార్థులు, ఉద్యోగార్థుల మరణాల సంఖ్య పెరుగుతున్నది. రాజస్థాన్‌లోని కోటాలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 23 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గతేడాది 15 మంది చనిపోయారు. మోడీ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడమే నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కొర్రీల కేసీఆర్....

నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం సాగింది. విద్యార్థులు, నిరుద్యోగులు పెద్దఎత్తున దానిలో భాగస్వాములయ్యారు. 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైంది. గడచిన తొమ్మిదేండ్లలో నియామకాల ప్రక్రియ మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నది నిష్టుర సత్యం. తమ హయాంలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు ప్రకటించారు. 80,039 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో గతేడాది ప్రకటించారు. అందులో దాదాపు 40 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. 16,604 పోస్టుల భర్తీకి పోలీసు నియామక బోర్డు, 9.210 పోస్టుల భర్తీకి గురుకుల బోర్డు ఆధ్వర్యంలో రాతపరీక్షలను నిర్వహించారు. పోలీసు కొలువులకు అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తయ్యింది. కానీ హైకోర్టు ఆదేశాలతో ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఉద్యోగాల భర్తీలో విఫలమై అభాసుపాలవుతున్నది. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా గ్రూప్-1 ప్రిలిమ్స్ మొదటి సారి రద్దయ్యింది. ఆ తర్వాత నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో బయోమెట్రిక్ చేపట్టకపోవడం, ఓఎంఆర్‌లో అభ్యర్థుల వివరాలు పొందుపర్చకపోవడంతో హైకోర్టు మరోసారి రద్దు చేసింది. దీంతో అభ్యర్థులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గ్రూప్-2, డీఎస్సీ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. అసలు నోటిఫికేషన్లు ఇచ్చేటప్పుడే కొర్రీకి ఆస్కారమిచ్చేలా ఉంటున్నాయని నిరుద్యోగులు భావిస్తున్నారు. ఫలితంగా సొంతూళ్లు వదిలి పట్టణాల్లో లక్షలు కట్టి కోచింగ్‌లు తీసుకుంటూ, నోటిఫికేషన్లు రద్దు, పరీక్షల వాయిదాలతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. సమయం వృధా కావడం, తల్లిదండ్రులు పంపిన డబ్బులు అయిపోతుండడం, ఉద్యోగాలు రాకపోవడం వంటి కారణాలతో వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి తలెత్తింది. ఎన్‌సీఆర్బీ నివేదిక ప్రకారం 2014 నుంచి 2021 వరకు తెలంగాణలో 3,600 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి : డీవైఎఫ్‌ఐ

ప్రవళికది ఆత్మహత్య కాదనీ, ప్రభుత్వ హత్యేనని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్ విమర్శించారు. గతేడాది 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ప్రభుత్వం నోటిఫికేషన్లను విడుదల చేసింది తప్ప నియామకాలను చేపట్టలేదని పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పనలో టీఎస్‌పీఎస్సీ ఘోరంగా విఫలమైందని తెలిపారు. నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కేసీఆర్‌ను గద్దెదించాలి : ఏఐఎస్ఎఫ్

రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆగాలంటే కేసీఆర్‌ను గద్దెదించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆ ఆత్మహత్యలకు కారణమైన సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ : ఏఐవైఎఫ్

నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కె ధర్మేంద్ర విమర్శించారు. సీఎం కేసీఆర్ పాలనంతా ఆత్మహత్యలు, కన్నీటి పర్యంతమేనని తెలిపారు. ప్రవళిక మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని పేర్కొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి : ఏఐడీఎస్‌వో

ప్రవళిక ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐడీఎస్‌వో రాష్ట్ర కార్యదర్శి ఎ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అవినీతిమయమైన టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలనీ,

సర్వేలు..రిపోర్టులతో గుబులు..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పొన్నాల ఆ పార్టీకి రాజీనామా చేశారనే చర్చ ఇప్పుడు కొనసాగుతోంది. అలా పొన్నాల రాజీనామా చేశారో లేదో.. ఇలా మంత్రి కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లటం, మీరు మా పార్టీలోకి రండి, సముచిత స్థానం కల్పిస్తామంటూ ఆహ్వానించటమనేది ఇలాంటి వాదనలకు బలం చేకూరుస్తున్నది. హస్తం పార్టీని మానసికంగా దెబ్బ కొట్టేందుకే బీఆర్ఎస్ ఇలాంటి ఎత్తుగడలు పన్నుతోందని పలువురు సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు టిక్కెట్ దక్కలేదనే కారణంతో మొన్నటి వరకూ అలకపాన్పు ఎక్కిన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, తదితరుల ఇంటికి వెళ్లని బీఆర్ఎస్ అగ్రనేతలు, ఇప్పుడు అకస్మాత్తుగా పొన్నాల ఇంటికి వెళ్లి, ఆహ్వానించటమేంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఈ ఎపిసోడ్ మొత్తంలో కారు సారు 'స్టీరింగ్' గట్టిగానే తిప్పారనే గుసగుసలు వినబడుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో కంగారు పడుతున్న బీఆర్ఎస్... వాటిని తట్టుకునేందుకు వీలుగా కొంగొత్త తాయిలాలను తెరపైకి తీసుకురానుంది. వాటిని క్రోడీకరించిన ఎన్నికల ప్రణాళికను సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేయనున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఉదయం 11 గంటలకు ఆయన మేనిఫెస్టోను విడుదల చేసి, అభ్యర్థులతో భేటీ కానున్నారు. రైతు బంధు, ఆసరా పింఛన్ల పెంపు ఎన్నికల ప్రణాళికలో కీలకాంశాలుగా ఉండబోతున్నట్టు సమాచారం. వీటితోపాటు అన్నదాతలకు పెన్షన్, కౌలు రైతులకు ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బడుగు, బలహీనవర్గాల వారికి మరిన్ని ఆర్థిక సాయాల వంటికి మేనిఫెస్టోలో ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

అభ్యర్థులతో భేటీ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే విషయమై సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా వివరిస్తారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలతో, ఇక్కడి స్కీమ్‌లను పోల్చి చెప్పటం ద్వారా తెలంగాణకు, ఇతర రాష్ట్రాలకు మధ్యనున్న తేడాను వివరించాలంటూ ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటి వరకూ 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన నాలుగు స్థానాలకు (నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి, జనగామ) కూడా క్యాండిడేట్లను ప్రకటిస్తారు. జనగామకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, నర్సాపూర్‌కు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి పేర్లు ఇప్పటికే ఖరారయ్యాయి. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీకి రాజీనామా చేసిన దరిమిలా... అక్కడ కూడా కొత్త అభ్యర్థిని ప్రకటించి, బీ-ఫామ్‌లను అందజేయనున్నారు.

4 రోజుల్లో 11 కేసులు

(మొదటిపేజీ తరువాయి)

మారుతున్న గౌరవనీయమైన వ్యక్తి వ్యవహారం బీజేపీ అధిష్టానం దృష్టికి వచ్చిందని, దీంతో ఆయనకు టికెట్ గల్లంతయ్యే అవకాశం ఉన్నదని దాని సారాంశం.

వీడియోలో సింగ్ ఎవరి పేరునూ ప్రస్తావించనప్పటికీ అది మధ్యప్రదేశ్ పంచాయత్ శాఖ సహాయ మంత్రి మహేంద్ర సింగ్ సిసోడియాను ఉద్దేశించి చేసినదేనంటూ ఆయన మద్దతుదారులు ఆగ్రహంతో ఊగిపోయారు. వేర్వేరు పోలీస్ స్టేషన్లలో సిసోడియాపై కేసులు పెట్టారు. సిసోడియా ప్రతిష్టకు జలామ్ సింగ్ భంగం కలిగిస్తున్నారని, డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఎఫ్ఐఆర్‌ల నేపథ్యంలో సింగ్‌ను అరెస్ట్ చేశారు. ముందస్తు బెయిల్ కోసం ఆయన దరఖాస్తు చేసినప్పటికీ న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో కోర్టులో లొంగిపోయారు. ఆయన ఇప్పటికీ జైలులోనే ఉన్నారు.

కమల్‌నాథ్ క్యాబినెట్‌లో సిసోడియా మంత్రిగా పనిచేశారు. జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరిన 22 మంది ఎమ్మెల్యేల్లో ఆయన కూడా ఉన్నారు. 2020లో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గెలుపొంది మంత్రి అయ్యారు. బీజేపీలో చేరకపోతే కాంగ్రెస్ సభ్యులపై 'బుల్‌డోజర్' చర్య తీసుకుంటామంటూ బెదిరించడం ద్వారా ఈ సంవత్సరం జనవరిలో వార్తల్లోకి ఎక్కారు. మధ్యప్రదేశ్ శాసనసభకు నవంబర్ 17న ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఆయనకు ఇప్పటి వరకూ బీజేపీ అధిష్టానం టికెట్ కేటాయించలేదు.

భారత్ అష్టపది



అజేయం.. అజరామరం!! ఐసీసీ ప్రపంచకప్‌లో దాయాది పాకిస్థాన్‌పై అజేయ రికార్డు కొనసాగించింది. అహ్మదాబాద్‌లో పాకిస్థాన్‌ను బంతితో, బ్యాట్‌తో చిత్తు చేసిన టీమ్ ఇండియా ఆ జట్టుపై వరల్డ్‌కప్‌లో వరుసగా ఎనిమిదో విజయం నమోదు చేసింది. తొలుత పాకిస్థాన్ 191 పరుగులకు కుప్పకూలగా.. స్వల్ప లక్ష్యాన్ని భారత్ 30.3 ఓవర్లలోనే ఊదేసింది. ఏడు వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది.

టీమ్ ఇండియా హ్యాట్రిక్. ప్రపంచకప్ గ్రూప్ దశలో వరుసగా మూడో విజయం సాధించిన రోహిత్‌సేన పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఆసీస్, అఫ్గాన్, పాక్‌లను అలవోకగా మట్టికరిపించిన ఆతిథ్య జట్టు ముచ్చటగా మూడో విజయంతో ప్రత్యర్థులకు తీయని హెచ్చరిక పంపింది.

ఉత్కంఠ లేదు. డ్రామాకు అసలు చోటే లేదు. అహ్మదాబాద్‌లో అంతా ఏకపక్షం. ఇటీవల పాకిస్థాన్ జట్టు సైతం బలోపేతం కావటంతో ఐసీసీ ర్యాంక్‌ల్లోనూ మెరుగైన స్థితిలో నిలువటంతో మొతెరాలో మహా పోరు ఆశించారు. కానీ టీమ్ ఇండియా అద్వితీయ ప్రదర్శనతో అదరగొట్టింది. బుమ్రా, కుల్దీప్, జడేజా, సిరాజ్, హార్దిక్ పాక్ బ్యాటర్లను శాసించగా.. రోహిత్, శ్రేయస్ అర్ధ సెంచరీలతో భారత్ అలవోక విజయం అందుకుంది.



- వరల్డ్‌కప్‌లో పాక్‌పై ఎనిమిదో విజయం
- అహ్మదాబాద్‌లో ఎదురులేని టీమ్ ఇండియా
- ఛేదనలో మెరిసిన రోహిత్, అయ్యర్
- ఐసీసీ 2023 ప్రపంచకప్



నవతెలంగాణ-అహ్మదాబాద్

పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం. కెప్టెన్ రోహిత్ శర్మ (86, 63 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (53 నాటౌట్, 62 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ సెంచరీలతో కదం తొక్కటంతో 192 పరుగుల లక్ష్యాన్ని భారత్ 30.3 ఓవర్లలోనే ఊదేసింది. మరో 117 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఏకపక్ష విజయమ నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (50, 58 బంతుల్లో 7 ఫోర్లు), మహ్మద్ రిజ్వాన్ (49, 69 బంతుల్లో 7 ఫోర్లు) రాణించినా... చివరి 8 వికెట్లను 36 పరుగులకే చేజార్చుకున్న పాకిస్థాన్ భారత బౌలర్లకు దాసోహం అయ్యింది. భారత బౌలర్లలో బుమ్రా, సిరాజ్, కుల్దీప్, జడేజా, హార్దిక్‌లు రెండేసి వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. టీమ్ ఇండియా పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. గ్రూప్ దశలో భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో గురువారం బంగ్లాదేశ్‌తో పుణెలో తలపడనుంది. గ్రూప్ దశ తొలి మూడు మ్యాచుల్లోనూ ఘన విజయాలు సాధించిన భారత్.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

దంచికొట్టారు

భారత్ లక్ష్యం 192 పరుగులు. అహ్మదాబాద్ పిచ్‌పై ఇది పెద్ద టార్గెట్ కాదు, కానీ ప్రత్యర్థి పాకిస్థాన్ కావటంతో టీమ్ ఇండియా చాన్స్ తీసుకోలేదు. గత వరల్డ్‌కప్‌లో పాక్‌పై శతకబాదిన రోహిత్ శర్మ.. మొతెరాలోనూ అదే మోత మోగించాడు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (16) రోహిత్ శర్మ భారత్‌కు ధనాధన్ ఆరంభాన్ని అందించారు. నాలుగు ఫోర్లతో దండెత్తిన గిల్.. ఆరంభంలోనే అఫ్రిదికి వికెట్ కోల్పోయినా.. విరాట్ కోహ్లి (16, 18 బంతుల్లో 3 ఫోర్లు)తో కలిసి రోహిత్ జోరు కొనసాగించాడు. రోహిత్ దండయాత్రతో పవర్‌ప్లేలో భారత్ 2 వికెట్లకు 79 పరుగులు చేసింది. ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై ఏ జట్టు సైతం పవర్‌ప్లేలో ఈ స్థాయిలో విరుచుకుపడలేదు. అఫ్గాన్‌పై 63 బంతుల్లోనే సెంచరీ సాధించిన రోహిత్ అదే దూకుడు మొతెరాలో చూపించాడు. ఆరు ఫోర్లు, ఆరు సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 36 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించిన రోహిత్ శర్మ.. మ్యాచ్‌ను వేగంగా ముగించేందుకు చూశాడు. శతకానికి మరో 14 పరుగుల దూరంలో రోహిత్ వికెట్ కోల్పోయినా.. అప్పటికే భారత్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. ఇక యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ (53 నాటౌట్) అదరగొట్టాడు. రోహిత్‌కు తోడుగా చక్కగా స్ట్రయిక్‌రొటేట్ చేసిన అయ్యర్.. పాక్ పేసర్ల షార్ట్ బాల్స్ కవ్వింపులను పట్టించుకోలేదు. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో అర్ధ సెంచరీ సాధించిన అయ్యర్.. కెఎల్ రాహుల్ (19 నాటౌట్) తోడుగా స్ట్రయిట్ బౌండరీతో మ్యాచ్‌ను ముగించాడు. 30.3 ఓవర్లలోనే లాంఛనం ముగించిన టీమ్ ఇండియా.. విలువైన నెట్‌రన్‌రేట్‌ను భారీగా మెరుగుపర్చుకుంది. పాకిస్థాన్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది (2/36) రెండు వికెట్లతో మెరువగా.. హసన్ అలీ (1/34) ఓ వికెట్ తీసుకున్నాడు.

పాక్..షాక్

టాస్ నెగ్గిన టీమ్ ఇండియా అంచనాలకు భిన్నంగా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మెగా మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్థాన్‌కు ఓపెనర్లు సమయోచిత ఆరంభాన్ని అందించారు. ఇమామ్ ఉల్ హక్ (36, 38 బంతుల్లో 6 ఫోర్లు), అబ్దుల్లా షఫీక్ (20, 24 బంతుల్లో 3 ఫోర్లు) తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఆచితూచి ఆడుతున్న ఓపెనింగ్ జోడీని మహ్మద్ సిరాజ్ విడదీశాడు. ఇమామ్‌ను హార్దిక్ పాండ్య అవుట్ చేయగా.. అప్పటికే పాక్ స్కోరు 73/2. కుల్దీప్ ఓవర్లో బాబర్, జడేజా ఓవర్లో రిజ్వాన్‌లు డీఆర్‌ఎస్ జీవనదానం పొందటంతో పాక్ శిబిరం ఊపిరి పీల్చుకుంది. బాబర్, రిజ్వాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేయకపోయినా.. ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. డెత్ ఓవర్లలో దండయాత్రకు గట్టి పునాది వేసేందుకు ప్రయత్నించారు. ఏడు ఫోర్లతో బాబర్ 57 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించి ఫామ్‌లోకి రాగా.. మరో ఎండ్‌లో రిజ్వాన్ సైతం భీకర ఫామ్ కొనసాగించాడు. బాబర్, రిజ్వాన్ క్రీజులో నిలువగా 30 ఓవర్లలో పాకిస్థాన్ 155/2తో మెరుగైన స్థితిలో నిలిచింది. పాకిస్థాన్ కనీసం 280-290 పరుగులు చేసేలా కనిపించింది. కానీ టీమ్ ఇండియా బౌలర్లు సమిష్టిగా విజృంభించటంతో కథ మారిపోయింది. బాబర్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా..రిజ్వాన్, షాదాబ్ ఖాన్ (2) వికెట్లను బుమ్రా గిరాటేశాడు. సయిద్ షకీల్ (6), ఇఫ్తీకార్ అహ్మద్ (4)లను ఒకే ఓవర్లో కుల్దీప్ యాదవ్ మాయ చేసేశాడు. హసన్ అలీ (12), హరీశ్ రవూఫ్ (2)లను జడేజా సాగనంపగా.. మహ్మద్ నవాజ్ కథ పాండ్య ముగించాడు. దీంతో 36 పరుగులకే పాకిస్థాన్ చివరి 8 వికెట్లను కోల్పోయింది. 155/2 నుంచి 191/10కు పతనమైంది. భారత బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ మినహా.. బుమ్రా, సిరాజ్, హార్దిక్, కుల్దీప్, జడేజాలు రెండేసి వికెట్లు పడగొట్టారు. 42.5 ఓవర్లలోనే పది వికెట్లు కోల్పోయిన పాకిస్థాన్.. అహ్మదాబాద్‌లో టీమ్ ఇండియాకు దాసోహం అయిపోయింది.

స్కోరు వివరాలు

పాకిస్థాన్ ఇన్నింగ్స్ : అబ్దుల్లా షఫీక్ (ఎల్బీ) మహ్మద్ సిరాజ్ 20, ఇమామ్ ఉల్ హక్ (సి) రాహుల్ (బి) హార్దిక్ పాండ్య 36, బాబర్ ఆజమ్ (బి) మహ్మద్ సిరాజ్ 50, మహ్మద్ రిజ్వాన్ (బి) బుమ్రా 49, సయిద్ షకీల్ (ఎల్బీ) కుల్దీప్ యాదవ్ 6, ఇఫ్తీకార్ అహ్మద్ (బి) కుల్దీప్ యాదవ్ 4, షాదాబ్ ఖాన్ (బి) బుమ్రా 2, మహ్మద్ నవాజ్ (సి) బుమ్రా (బి) హార్దిక్ పాండ్య 4, హసన్ అలీ (సి) గిల్ (బి) జడేజా 12, షహీన్ అఫ్రిది నాటౌట్ 2, హరీశ్ రవూఫ్ (ఎల్బీ) జడేజా 2, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం : (42.5 ఓవర్లలో ఆలౌట్) 191.**

వికెట్ల పతనం : 1-41, 2-73, 3-155, 4-162, 5-166, 6-168, 7-171, 8-187, 9-187, 10-191.

బౌలింగ్ : జస్‌ప్రీత్ బుమ్రా 7-1-19-2, మహ్మద్ సిరాజ్ 8-0-50-2, హార్దిక్ పాండ్య 6-0-34-2, కుల్దీప్ యాదవ్ 10-35-2, రవీంద్ర జడేజా 9.5-0-38-2, శార్దుల్ ఠాకూర్ 2-0-12-0.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) ఇఫ్తీకార్ అహ్మద్ (బి) షహీన్ అఫ్రిది 86, శుభ్‌మన్ గిల్ (సి) షాదాబ్ ఖాన్ (బి) షహీన్ అఫ్రిది 16, విరాట్ కోహ్లి (సి) మహ్మద్ నవాజ్ (బి) హసన్ అలీ 16, శ్రేయస్ అయ్యర్ 53 నాటౌట్, కెఎల్ రాహుల్ 19 నాటౌట్, ఎక్స్‌ట్రాలు : 02, **మొత్తం : (30.3 ఓవర్లలో 3 వికెట్లకు) 192.**

వికెట్ల పతనం : 1-23, 2-79, 3-156.

బౌలింగ్ : షహీన్ అఫ్రిది 6-0-36-2, హసన్ అలీ 6-0-34-1, మహ్మద్ నవాజ్ 8.3-0-47-0, హరీశ్ రవూఫ్ 6-0-43-0, షాదాబ్ ఖాన్ 4-0-31-0.

సింధు పరాజయం

ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500



వాంగ్ (ఫిన్లాండ్) : వరుస పరాజయాల నుంచి తేరుకుని టైటిల్ పోరుకు ప్రవేశించాలనే పి.వి సింధు ఆశలు సెమీఫైనల్లో ఆవిరయ్యాయి. ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నీ నుంచి తెలుగు తేజం సింధు నిష్క్రమించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో సింధు మూడు గేముల పోరులో ఓటమి పాలైంది. 12-21, 21-11, 7-21తో చైనా షట్లర్ వాంగ్ జి యిన్‌కు ఫైనల్స్ బెర్త్ కోల్పోయింది. 63 నిమిషాల పాటు సాగిన సెమీఫైనల్లో సింధు రెండో గేమ్‌లోనే మెప్పించగా.. తొలి, చివరి గేముల్లో నిరాశపరిచింది. వియత్నాం షట్లర్‌పై 90 నిమిషాల క్వార్టర్స్‌లో గెలుపొంది ఫామ్ అందుకున్నట్టే కనిపించిన సింధు.. సెమీస్ నుంచే ఇంటిదారి పట్టింది.

నేడు ఇంగ్లాండ్, అఫ్గాన్ ఢీ

విజయంపై కన్నేసిన బట్లర్ సేన



నవతెలంగాణ-న్యూఢిల్లీ : ఐసీసీ 2023 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్ మరో సవాల్‌కు సిద్ధమైంది. స్పిన్ ఫైర్ అఫ్గనిస్థాన్‌తో నేడు ఫిరోజ్ షా కోట్ల మైదానంలో బట్లర్‌సేన తలపడనుంది. ప్రపంచకప్ గ్రూప్ దశలో అఫ్గనిస్థాన్ తొలి రెండు మ్యాచుల్లో పరాజయం చవిచూసింది. మరోవైపు ఇంగ్లాండ్ ఆరంభ మ్యాచ్‌లో ఓడినా..బంగ్లాదేశ్‌పై 137 పరుగుల తేడాతో గెలుపొంది ట్రాక్‌లోకి వచ్చింది. లక్నో పిచ్‌పై బంగ్లా స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఇంగ్లీష్ క్రికెటర్లు నేడు కోట్లలో అఫ్గాన్ స్పిన్నర్లను అదే దూకుడుతో ఆడనుంది. న్యూఢిల్లీలో వరుసగా భారీ స్కోర్లు నమోదు అవుతుండటంతో.. ఇంగ్లాండ్ క్రికెటర్లు బజ్‌బాల్ గేమ్‌ను బయటపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌కు డెవిడ్ మలాన్, జోశ్ బట్లర్, శామ్ కరణ్, రీసీ టాప్లీలు కీలకం కానుండగా.. అఫ్గనిస్థాన్‌కు రెహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, రషీద్ ఖాన్, మహ్మద్ నబిలు కీలకం కానున్నారు. ఇంగ్లాండ్, అఫ్గనిస్థాన్ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభం కానుంది.

కేన్ విలియమ్సన్‌కు గాయం

టామ్ బ్లండెల్‌కు పిలుపు



చెన్నై : తొలి ప్రపంచకప్ వేటలో న్యూజిలాండ్‌కు గట్టి ఎదురుదెబ్బ. ఆ జట్టు స్టార్ బ్యాటర్, కెప్టెన్ కేన్ విలియమ్సన్ గాయపడ్డాడు. గాయం నుంచి కోలుకుని నేరుగా ప్రపంచకప్‌లో ఆడుతున్న విలియమ్సన్.. చెన్నైలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో మళ్లీ గాయం బారిన పడ్డాడు. వ్యక్తిగత స్కోరు 78 వద్ద ఉండగా.. వికెట్ల మధ్య పరుగు తీస్తున్న సమయంలో బంగ్లా ఫీల్డర్ విసిరిన డైరెక్ట్ త్రో.. విలియమ్సన్ ఎడమ చేతి బొటనవేలికి బలంగా తగిలింది. బాధతో విలవిల్లాడిన విలియమ్సన్ రిటైర్డ్ హార్ట్‌గా నిష్క్రమించాడు. ఎక్స్ రే నివేదికల్లో బొటనవేలు ఎముక విరిగిందని తేలింది. దీంతో కేన్ విలియమ్సన్‌కు ప్రత్యామ్నాయంగా టామ్ బ్లండెల్ భారత్‌కు రానున్నాడు. విలియమ్సన్ ప్రపంచకప్ జట్టులో భాగంగానే ఉండనున్నాడు. గ్రూప్ దశ చివరి, సెమీఫైనల్స్ నుంచి విలియమ్సన్ ఆడే అవకాశం కనిపిస్తుంది.

రక్షణ శాఖ 'సెల్ఫీ' ప్రచారం !

అందులో మోడీ ఫొటో తప్పనిసరి అట

- దేశవ్యాప్తంగా 822 పాయింట్ల ఏర్పాటు
- తమను రాజకీయ రొచ్చులోకి లాగవద్దంటున్న మాజీ సైనికాధికారులు
- ఎన్నికల వేళ సబబు కాదంటూ హితవు



న్యూఢిల్లీ : సెల్ఫీలంటే అందరికీ మోజే. సెల్ఫీ దిగి దానిని సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసే వరకూ మనశ్శాంతి ఉండడం లేదు మరి. సెల్ఫీలపై ప్రజలకున్న క్రేజ్‌ను సొమ్ము చేసుకొని, తద్వారా తన మంత్రిత్వ శాఖ సాధించిన ఘనకార్యాలకు, పనిలో పనిగా ప్రభుత్వ పథకాల పేరుతో ప్రధానమంత్రికి ప్రాచుర్యం కల్పించాలని కేంద్ర రక్షణ శాఖ భావించింది. ఇందులో భాగంగా రక్షణ రంగంలో చేసిన మంచి పనులను చాటిచెప్పే సెల్ఫీ పాయింట్లను దేశంలోని కీలక నగరాలలో ఏర్పాటు చేయాలని తన అనుబంధ విభాగాలు, సంస్థలను ఆదేశించింది. అయితే ఈ సెల్ఫీ పాయింట్లలో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో విధిగా ప్రముఖంగా కన్పించాలంటూ షరతు విధించింది. దేశవ్యాప్తంగా 822 సెల్ఫీ పాయింట్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. స్వకార్యంతో పాటు స్వామికార్యాన్ని కూడా నెరవేర్చాలన్నది రక్షణ శాఖ ఆలోచనగా కనిపిస్తున్నది.

స్వావలంబన, సాధికారత వంటి అంశాలతో పాటు డీఆర్‌డీఓ, రక్షణ ఉత్పత్తుల సంస్థ కలిసి 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ' అనే అంశంపై సెల్ఫీ పాయింట్లు ఏర్పాటుచేయనున్నాయి. వీటి ఏర్పాటులో త్రివిధ దళాలు భాగస్వాములవుతాయి. ఈ మేరకు రక్షణ పద్దుల కంట్రోలర్ జనరల్ ఈ నెల 9న ఓ నోట్ జారీ చేశారు. అంతేకాదు...దీనిపై వెంటనే చర్యలు చేపట్టి ఆ నివేదికలను సమర్పించాలని రక్షణ శాఖ జాయింట్ సెక్రటరీ (సమన్వయం) ఆదేశించారు. పెన్షన్ ప్రయోజనాలు, అలవెన్సుల మంజూరు, మహిళా సాధికారత, స్వచ్ఛ భారత్ వంటి అంశాలతో పాటు వాక్సిన్ నుండి యోగా వరకూ, ఉజ్వల యోజన నుండి జల్ జీవన్ మిషన్ వరకూ ప్రభుత్వ పథకాలు, విధానాలను సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రదర్శిస్తారు.

మాజీ అధికారులు ఏమంటున్నారు?

అయితే రక్షణ శాఖ నిర్ణయంపై త్రివిధ దళాల మాజీ అధిపతులు విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం సబబు కాదని వారు తెలిపారు. అదీకాక సంప్రదాయకంగా రాజకీయాలకు రక్షణ శాఖ దూరంగా ఉంటోందని, ఇప్పుడు దానిని రాజకీయ ప్రచారంలోకి లాగవద్దని వారు కోరారు. సాయుధ దళాలు రాజకీయాలకు దూరంగా ఉండాలని, వాటిని రాజకీయ రొచ్చులో దింపవద్దని సైనిక దళాల మాజీ ప్రధానాధికారి రిటైర్డ్ జనరల్ వేద్ ప్రకాష్ మాలిక్ సూచించారు. ఇలా చేయడం సాయుధ దళాల ప్రయోజనాలకు, దేశ ప్రయోజనాలకు ఏ మాత్రం మంచిది కాదని చెప్పారు. కార్గిల్‌పై తాను రాసిన పుస్తకంలో 'మమ్మల్ని ఒంటరిగా వదలండి...మాకు రాజకీయాలతో సంబంధం లేదు' అనే పేరుతో ఓ ఛాప్టర్‌నే రాశానని గుర్తు చేశారు.

సెల్ఫీ పాయింట్ల ఉద్దేశమేమిటి..?

అసలు ఇలాంటి ఆలోచనే రాకూడదని నౌకాదళ మాజీ ప్రధానాధికారి అడ్మిరల్ అరుణ్ ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమం సాయుధ దళాలపై దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపుతుందని చెప్పారు. 'సెల్ఫీ పాయింట్ల ఉద్దేశమేమిటో నాకు స్పష్టంగా తెలియడం లేదు. అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ ప్రభావం కోసం సాయుధ దళాలను ఉపయోగించుకోవడం ఆందోళన కలిగిస్తోంది. రక్షణ శాఖ ఇలాంటి ఆలోచనే చేయకూడదు. దళాల మనోబలం, పొందికపై రాజకీయాలు చూపే దీర్ఘకాలిక ప్రభావాల గురించి సైనిక నాయకత్వం వివరిస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

ఎక్కడ ఏర్పాటు చేస్తారు?

అయితే మాజీ అధికారుల అభిప్రాయాలు, ఆందోళనలను బేఖాతరు చేస్తూ న్యూఢిల్లీ, నాసిక్, ప్రయాగరాజ్, కొల్లాం, పూనే, కొల్‌కతా, బెంగళూరు, గౌహతి, మీరట్ నగరాలలో సెల్ఫీ పాయింట్ల ఏర్పాటుకు రక్షణ పద్దుల కంట్రోలర్ జనరల్ ఆమోదముద్ర వేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో గత నెల 14న జరిగిన సమావేశంలోనే సెల్ఫీ పాయింట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని రక్షణ శాఖ విడుదల చేసిన నోట్ చెబుతోంది. ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, ప్రజల దృష్టిని ఆకర్షించగలిగే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. యుద్ధ స్మారక కేంద్రాలు, రక్షణ మ్యూజియంలు, రైళ్లు, మెట్రో-బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు, మాల్స్, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, పర్యాటక ప్రదేశాలు, చివరికి పండుగల సందర్భంగా ప్రజలు సంతోషంతో కలిసే ప్రదేశాలలో కూడా ఇకపై మనకు సెల్ఫీ పాయింట్లు కన్పిస్తాయి. ప్రజలు అక్కడ సెల్ఫీలు దిగి ఆ చిత్రాలను రక్షణ శాఖకు పంపవచ్చు.



ప్రపంచ శాంతిపై జాతీయ సదస్సు

బోయిన పల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రపంచ శాంతి ఎంతో అవసరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ప్రపంచంలో కొన్ని దేశాల మధ్య ఘర్షణలు జరుగుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఇండియా- చైనా మిత్ర మండలి జాతీయ అధ్యక్షులు భాస్కరన్ అధ్యక్షతన జరిగిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఘర్షణలవల్ల విధ్వంసం జరగడం తప్ప సాధించేది ఏమీ లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో జగ్జిత్ సింగ్, రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, పర్వతరెడ్డి, నిఖిలేశ్వర్, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి : జీఎంపీఎస్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మర్రి ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి లింగయ్య యాదవ్,వ్యవసాయం చేసుకుంటూ కష్టపడి ప్రవళికను చదివించారని గుర్తు చేశారు. గ్రూప్-2 పోటీ పరీక్షల కోసం నెలల తరబడి ఫీజులు కడుతూ, అనేక ఇబ్బందులు మధ్య హైదరాబాద్‌లో హస్టల్‌లో ఉంటూ ప్రిపేర్ అయ్యారని తెలిపారు. ఆమె ఆత్మహత్యకు సంబంధించిన సూసైడ్ నోటు లభించినప్పటికీ అందులో ప్రవళిక ఆత్మహత్యకు గల కారణాలపై స్పష్టత లేదని తెలిపారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడటం వల్ల కాదనీ, ప్రేమ వ్యవహారం కారణంగా ఆత్మహత్య చేసుకుందనే వార్తలు పోలీసుల నుంచి రావడం బాధకరమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విషయాన్ని పక్కదారి పట్టించకుండా ఆమె మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

రిటైర్డ్ క్లర్క్‌లను తిరిగి నియమించుకోవడం ఆపాలి : మందా నరసింహారావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సింగరేణిలో రిటైర్డ్ క్లర్క్‌లను తిరిగి నియమించుకోవడాన్ని ఆపేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సీఈయూ, సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు డిమాండ్ చేశారు. నెలకు రూ. 30 వేలు చెల్లిస్తూ హైదరాబాదులోని సింగరేణి భవన్, గెస్ట్ హౌస్‌ల్లో నియమించడాన్ని ఆపేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో అర్హులైన వారిని క్లర్కులుగా నియమించుకుని వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. 2012, 13 సంవత్సరాల్లో రిటైర్ అయిన వారికి సైతం ఆ రోజు నుంచి ఈ రోజు దాకా నెలకు 30వేలు చెల్లిస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం పునరాలోచన చేయాలని కోరారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.